దాదాపు ఏడు దశాబ్దాల నుంచి ఉన్న చుక్కల భూముల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించింది. ఆ రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోంది. దాదాపు 64 ఏళ్లుగా తాతలు, తండ్రులు, తరువాత తాము సాగు చేసుకుంటున్నా ఆ రైతులకు ఈ భూములపై హక్కులు లేవు. వారసులకు రాయడానికి గానీ, అవసరాలకు అమ్ముకోవడానికి గానీ అవకాశం లేదు. ఏడు దశాబ్దాలుగా వారు ఎమ్మార్వో, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొందరు కోర్టులను ఆశ్రయించారు. 1954 నుంచి ఈ సమస్య ఉంది. గతంలో ఏ ప్రభుత్వం ఈ భూములపై ఒక నిర్ణయం తీసుకోలేదు. రైతుల బాధలు స్వయంగా తెలుసుకున్న సీఎం చొరవ తీసుకుని విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం వల్ల వేల మంది రైతులు ప్రయోజనం పొందనున్నారు. సీఎం ఆదేశాల ప్రకారం రిజిస్ట్రేషన్ చట్టం-1908 లోని 22-ఏ1లో నిషేధిత ఆస్తుల జాబితా నుంచి చుక్కల భూములను తొలగిస్తూ 2017 జూలై 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ప్రకారం రైతుల ఆధీనంలో సాగులో ఉన్న చుక్కల భూములను మాత్రం ఆ తేదీ నుంచి ప్రైవేటు పట్టా భూములుగా పరిగణించాలి. వివిధ కారణాల వల్ల ఆ ఆదేశాలు అమలుకాలేదు. రైతుల బాధలు తీరలేదు. పరిస్థితులను తెలుసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై, దీనిని తీవ్రమైన సమస్యగా పరిగణించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దాంతో జనవరి 4న జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలోని రెవెన్యూ అధికారులకు మార్గదర్శక సూత్రాలు పంపారు. చుక్కల భూముల సమస్య ప్రధానంగా గుంటూరు, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, కర్నూలు, వైఎస్ఆర్ కడప జిల్లాలలో ఉంది. ఈ భూముల సమస్యలకు సంబంధించి ఈ జిల్లాల నుంచి జనవరి 25వ తేదీ వరకు 86,307 వినతి పత్రాలు అందాయి. కర్నూలు జిల్లా నుంచి అత్యధికంగా 25,801, ఆ తరువాత గుంటూరు జిల్లా నుంచి 18,260, అనంతపురం జిల్లా నుంచి 15,316 వినతి పత్రాలు అందాయి. ఈ ఫిర్యాదులన్నిటిని రెవెన్యూ సిబ్బంది పరిశీలించింది. జిల్లా కలెక్టర్లు జారీ చేసి ఆదేశాల ప్రకారం రెవెన్యూ సిబ్బంది ఈ ఏడు జిల్లాలలో 3,189 గ్రామ సభలు నిర్వహించి, రైతులు, గ్రామస్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అత్యధికంగా కర్నూలు జిల్లాలో 810 గ్రామ సభలు నిర్వహించారు. కడపలో 642, గుంటూరు జిల్లాలో 505 నిర్వహించారు. చుక్కల భూములను స్వాధీనంలో ఉంచుకుని, సాగుచేసుకుంటున్న వారు ప్రభుత్వం నిర్ణయించిన పత్రాలలో ఏదో ఒకటి చూపిస్తే ఆ భూమి వారికి సంబంధించినదిగా భావించి రిజిస్టర్‌లో వారి పేరు నమోదు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్, లింకు డాక్యుమెంట్ పత్రాలు, రిజిస్ట్రేషన్ శాఖ నుంచి రికార్డు ఆఫ్ హోల్డింగ్స్ నమోదు చేసిన పత్రాలు, ఎన్‌కంబరెన్స్ పత్రం,10(1) అకౌంట్, భూమి శిస్తు రసీదులు, రెవెన్యూ శాఖ జారీ చేసిన ఆర్‌వోఆర్ రికార్డు, న్యాయస్థానాలు, సంబంధిత అధీకృత అధికారి జారీ చేసిన ఉత్తర్వు ప్రతులు వంటి వాటిని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మార్పులు చేర్పులు చేస్తున్నారు. 2017 జూలై 14వ తేదీకి ముందు 12 ఏళ్లు ఆధీనంలో ఉన్నట్లు ఏవైనా ఆధారాలు చూపినా రిజిస్టర్‌లో వారి పేరు నమోదు చేస్తున్నారు. ఆర్వోఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్)చట్టం ప్రకారం 1బి రిజిస్టర్ 2వ కాలమ్‌లో నమోదైన పట్టాదారు పేరుని సరిచూసుకొని తదనుగుణంగా 1బి రిజిస్టర్ 8వ కాలమ్‌లో కొనుగోలు లేదా వారసత్వం లేదా వంశపారంపర్యమని నమోదు చేసిన వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించారు. 8 వ కాలమ్‌లో ఏమీ రాయకపోయినా పట్టాదారు భూమిగా పరిగణించి నిషేధిత జాబితా నుంచి తొలగించారు. 8వ కాలమ్ లో 1954కు ముందు ఇచ్చిన డి పట్టా, డికెటి పట్టా, అసైన్ మెంట్ భూములని నమోదు చేసినట్లైతే వాటిని కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించారు. 1954 తరువాత ప్రభుత్వం ఇచ్చిన భూములు నిషేధిత జాబితాలోనే కొనసాగుతాయి. నిషేధిత భూముల నుంచి చుక్కల భూములతోపాటు ఇతర భూములను తొలగించి సెక్షన్ 22-ఏ1 (ఏ) టు (డి) కొత్త జాబితాని నేరుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పంపుతారు. సెక్షన్ 22-ఏ1(ఇ) జాబితాని ప్రభుత్వానికి పంపుతారు. ప్రభుత్వం దానిని గెజిట్ లో ప్రచురిస్తుంది. అందిన వినతి పత్రాలు, ఫిర్యాదులలో 80,268 అంటే 93 శాతం పరిష్కరించారు. 30,148 వినతులకు సంబంధించిన భూములు వ్యక్తిగతంగా పట్టాలు పొందడానికి అర్హమైనవిగా నిర్ధారించారు. మిగిలిన వాటిని ప్రభుత్వ, అసైన్డ్ భూములుగా తేల్చారు. 928 ఫిర్యాదులు కోర్టు పరిధిలో ఉన్నాయి. 5,052 పరిశీలనలో ఉన్నాయి. వినతులన్నిటినీ వంద శాతం పరిష్కరించి గుంటూరు జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ జిల్లాలో ఒక్క కేసు కూడా కోర్టు పరిధిలో లేదు. పెండింగ్ లో లేదు. నెల్లూరు జిల్లాలో కూడా ఒక్క కేసు కూడా పెండింగ్ లో లేదు. అయితే ఈ జిల్లాలో 267 కేసులు కోర్టు పరిధిలో ఉన్నాయి. అనంతపురం జిల్లాలో 98.78 శాతం, చిత్తూరు జిల్లాలో 98.25 శాతం, ప్రకాశంలో 97.65 శాతం, నెల్లూరులో 97.07 శాతం, కర్నూలులో 85.78, కడపలో 81.64 శాతం కేసులు పరిష్కరించారు. మిగిలిన వాటిని కూడా పది రోజులలో పరిష్కరించే అవకాశం ఉంది.

ఇక సెక్షన్ 22-ఏ((1)(ఏ), (1)(బి), (1)(సి), (1)(డి), (1)(ఇ)) కి సంబంధించి 13 జిల్లాల్లో జనవరి 25 నాటికి మొత్తం 15,850 కేసులు ఉండగా, 14,948 అంటే 94.31 కేసులు పరిష్కరించారు. సీఎం ఆదేశాల ప్రకారం మిగిలిన కేసులను కూడా త్వరగా పరిష్కరించడానికి రెవెన్యూ సిబ్బంది చురుకుగా పని చేస్తోంది. ఇంకా 902 కేసులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి. ఈ కేసుల పరిష్కారంలో ప్రకాశం జిల్లా 98.97 కేసులు పరిష్కరించి మొదటి స్థానంలో నిలిచింది. ఆ తరువాత వరుసగా కృష్ణా (98.29) ద్వితీయ, శ్రీకాకుళం (97.77) తృతీయ స్థానాల్లో నిలిచాయి. 78.07 శాతం కేసులు పరిష్కరించి కర్నూలు జిల్లా చివరి స్థానంలో ఉంది. కోర్టు పరిధిలో లేని మిగిలిన వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తోంది. అన్ని తాజా జాబితాలను జిల్లా కలెక్టర్లు ఆయా రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపుతారు. దాంతో జిల్లా కలెక్టర్లు అనుమతించిన భూములపై సాగు చేసుకునేవారికి హక్కు లభిస్తుంది. వారు ఆ భూములను అమ్ముకోవడానికి, వారసులకు రాసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. దీర్ఘకాలంగా ఉన్న ఈ భూ సమస్యలను పరిష్కరిస్తున్నందువల్ల అనేక మంది రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





నకిలీ వీసాల కేసులో విద్యార్థులకు ఆందోళన అక్కర్లేదు

న్యూయార్క్: నకిలీ ధ్రువపత్రాలతో అమెరికాలో చదువు, ఉద్యోగం పేరుతో స్థిరపడేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలపై అమెరికా అదుపులోకి తీసుకున్న తెలుగు విద్యార్థుల్లో కొందరికి విముక్తి లభించింది. అక్కడి తెలుగు సంఘాలు అందించిన న్యాయ సహాయం మేరకు 30 మంది విద్యార్థులు బయటపడి హైదరాబాద్ చేరుకున్నారు. మిగిలిన వారిని కూడా రప్పించేందుకు అక్కడి సంఘాలు ప్రయత్నిస్తున్నాయి. అమెరికాలోని తెలుగు సంఘాల నాయకుడు నవీన్ జలగం ఈ విషయాన్ని తెలిపారు. చాలామంది అమాయక విద్యార్థులు అనవసరంగా నకిలీ వీసాల కేసులో ఇరుక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే మిగిలిన విద్యార్థులను కూడా క్షేమంగా ఇండియాకు పంపించే బాధ్యత వహిస్తామని తెలిపారు. ఈ విషయమై ఇమ్మిగ్రేషన్ అధికారులతో మాట్లాడుతున్నామని చెప్పారు. కొందరు విద్యార్థుల వివరాలు తెలియక ఇబ్బంది ఎదురవుతోందని, తల్లిదండ్రులు తన ఫేస్‌బుక్ ఐడీకి స్టూడెంట్స్ వివరాలు పంపాలని కోరారు.

దివాలా దిశగా ఆర్‌కామ్

పిటిషన్ దాఖలు చేయనున్నామని సంచలన ప్రకటన

● కుప్పకూలిన అనిల్ అంబానీ కంపెనీల షేర్లు ● రూ. 40 వేల కోట్ల మేరకు రుణాలు ● నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించనున్న సంస్థ ● ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన ● 5 నుంచి 13 శాతం పడిపోయిన అడాగ్ ఈక్విటీలు

ముంబై: అప్పుల సంక్షోభంలో చిక్కుకున్న రిలయన్స్ కమ్యూనికేషన్స్(ఆర్‌కామ్) సంచలన నిర్ణయం తీసుకుంది. దివాళా పిటిషన్ దాఖలు చేయాలని అనూహ్యంగా నిర్ణయించింది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ద్వారా ఫాస్ట్ ట్రాక్ తీర్మానం కోరనున్నామని కంపెనీ రెగ్యులేటరీ సమాచారంలో తెలియజేసింది. దీంతో సోమవారం నాటి మార్కెట్లో అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్(అడాగ్) కంపెనీ షేర్లకు భారీ షాక్ తగిలింది. ఇన్వెస్టర్ల అమ్మకాలతో అన్ని షేర్లు భారీగా నష్టపోతున్నాయి.

సుమారు రూ.40వేల కోట్ల మేర రుణ పరిష్కారాలకు సంబంధించిన అంశంలో 40 రుణదాత సంస్థల నుంచి సంపూర్ణ అనుమతి లభించకపోవడంతో ఆర్‌కామ్ తాజా నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గత 18నెలలుగా ఆస్తుల విక్రయం ద్వారా రుణ చెల్లింపులకు ప్రయత్నించినప్పటికీ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రుణ పరిష్కార అంశం ముందుకు సాగలేదని ఆర్‌కామ్ తెలిపింది. దీంతో జాతీయ కంపెనీ చట్ట ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)ను ఆశ్రయించనున్నట్లు పేర్కొంది.



దీంతో అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇతర గ్రూపు కంపెనీల షేర్లు కూడా పడిపోయాయి. ఇన్వెస్టర్లలో నెలకొన్న ఆందోళన కారణంగా నెలకొన్న అమ్మకాలతో ముఖ్యంగా ఆర్‌కామ్ షేరు 48 శాతం పతనమైంది. ఒక దశలో54.3 శాతం కుప్పకూలి, 5.30 రూపాయల వద్ద రికార్డు కనిష్టానికి చేరింది. దీంతోపాటు అడాగ్ గ్రూప్‌లోని రిలయన్స్ కేపిటల్ (12.5శాతం), రిలయన్స్ పవర్ (13శాతం), రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్, రిలయన్స్ నిప్పన్ లైఫ్, రిలయన్స్ నావల్ తదితర కౌంటర్లు భారీ నష్టాలు మూటగట్టుకున్నాయి.

ఫోర్బ్స్ ఇండియా అండర్ 30 జాబితాలో

విజయ్ దేవరకొండ, మంధాన

న్యూఢిల్లీ: 2019 సంవత్సరానికి వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన 30 ఏళ్ల లోపు వారి జాబితాను ఫోర్బ్స్ ఇండియా విడుదల చేసింది. ఫోర్బ్స్ ఇండియా థర్టీ అండర్ థర్టీ' పేరుతో ఆరవ జాబితాను సంస్థ విడుదల చేసింది. ఇందులో టాలీవుడ్ రైజింగ్ స్టార్ విజయ్ దేవరకొండ స్థానం సంపాదించుకున్నాడని తెలిపింది. ముఖ్యంగా 2017లో అర్జున్‌రెడ్డి ద్వారా సంచలనం సృష్టించారని ఫోర్బ్స్ ఇండియా పేర్కొంది.

వయస్సు 25 అయినా 52 ఏళ్లు అయినా సక్సెస్‌లను అభినందించడంతోపాటు, తక్కువ వయస్సులోనే విజయాలను అందుకున్నవారి ప్రతిభ, ధైర్యాన్ని గుర్తించడమే తమ లక్ష్యమని ఫోర్బ్స్ ఇండియా వెల్లడించింది. విజయాలు, కెరీర్‌లో దూసుకెళ్లే తత్వం, తమ వ్యాపారాన్ని నిర్వహించే సత్తా, దీర్ఘకాలం ప్రతిభను కొనసాగించే సామర్థ్యం ఆధారంగా ఈ జాబితాను రూపొందించామని తెలిపింది. మహిళా క్రికెట్ సంచలనం స్మృతి మంధాన, ప్రముఖ అథ్లెట్ హిమాదాస్ ఈ జాబితాలో చోటు దక్కించుకోగా, వీరితోపాటు యూట్యూబ్ పర్సనాలిటీ ప్రజక్త కోలీ, సింగర్ మేఘన మిశ్రా, ఆయుష్ అగర్వాల్ లాంటివారి పేర్లున్నాయి. ఇంకా ఫైనాన్స్ సంస్థను నడువుతున్న ఐఐటీయన్లు వసంత్ కాంత్, అనురాగ్ శ్రీవాస్తవ, రోహన్‌గుప్త, ఇంకా నింజా కార్ట్ ద్వారా రైతులకు నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం కల్పిస్తున్న కార్తీశ్వరన్, శరత్ లోగనాథన్, అశుతోష్ విక్రం తదితరులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు.




విజయ్ మాల్యాకు షాక్

భారత్‌కు అప్పగించేందుకు బ్రిటన్ అంగీకారం

● బ్రిటన్ వెస్ట్ మినిస్టర్స్ కోర్టు సంచలన తీర్పు ● ఇండియాకు లాక్కొచ్చేందుకు లైన్ క్లియర్ ● అపీలుకు 14 రోజుల గడువిచ్చిన న్యాయమూర్తి ● మాల్యాను లాక్కొచ్చేదిశగా మరో అడుగు ● ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ట్వీట్

లండన్: యూబీ గ్రూప్ మాజీ చైర్మన్, లిక్కర్ కింగ్, కింగ్‌ఫిషర్ గ్రూప్ అధినేత విజయ్ మాల్యాకు లండన్ కోర్టు షాకిచ్చింది. ఆయన్ను భారత్‌కు అప్పగించేందుకు అంగీకరిస్తూ సోమవారం నాడు తీర్పిచ్చింది. కాగా, మాల్యాను భారత్‌కు అప్పగించే అంశంపై డిసెంబరులో వాదోపవాదనలు జరిగాయన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా భారత దర్యాప్తు సంస్థల వాదనను లండన్ కోర్టు సమర్థించింది. ఈ నేపథ్యంలో మాల్యాను భారత్‌కు అప్పగించాలని సోమవారం బ్రిటన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బ్యాంకులకు రూ.9వేల కోట్లు అప్పు ఎగవేసిన లిక్కర్ కింగ్ విజయ్ మాల్యాను భారత్‌కు లాక్కొచ్చేందుకు లైన్ క్లియర్ అయింది. మాల్యాను భారత్‌కు అప్పగించేందుకు బ్రిటన్ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. అప్పగింత పత్రంపై యునైటెడ్ కింగ్‌డమ్ హోం సెక్రటరీ సంతకం చేశారు. కోర్టులో అప్పీల్ చేసుకునేందుకు మాల్యాకు 14 రోజులు గడువు ఇచ్చారు. కాగా, మాల్యాను అప్పగించాలన్న భారత్ వాదనను డిసెంబరులో లండన్ కోర్టు సమర్థించిన విషయం తెలిసిందే. రూ. 9 వేల కోట్ల రూపాయల మేర బ్యాంకులను మోసం చేయడంతో పాటు, మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని విజయ్ మాల్యాపై ఆరోపణలు ఉన్నాయి. రుణ బకాయిలను వసూలు



చేసుకునేందుకు ఎస్‌బీఐ నేతృత్వంలోని బ్యాంకుల కన్సార్షియం న్యాయపరమైన చర్యలు ప్రారంభించడంతో 2016లో విజయ్ మాల్యా భారత్ నుంచి పారిపోయి బ్రిటన్‌లో తలదాచుకున్నారు. ఆయన్ను భారత్ రప్పించేందుకు సీబీఐ, ఈడీ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. మాల్యాను భారత్‌కు అప్పగించే అంశంపై డిసెంబరులో వాదోపవాదనలు జరిగాయి. ఆ సందర్భంగా భారత దర్యాప్తు సంస్థల వాదనను లండన్ వెస్ట్‌మినిస్టర్ కోర్టు సమర్థించింది. ఈ నేపథ్యంలో మాల్యాను భారత్‌కు అప్పగించాలని సోమవారం బ్రిటన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బ్రిటన్ ప్రభుత్వం నిర్ణయంపై అరుణ్ జైట్లీ హర్షం వ్యక్తం చేశారు. మాల్యాను లాక్కొచ్చే దిశగా మోదీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసిందని ట్వీట్ చేశారు. కానీ విపక్షాలు మాత్రం శారదా స్కామ్ అవినీతిపరుల చుట్టూ తిరుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు.

ఏఏఐ క్యాన్సర్ వాకథాన్




న్యూఢిల్లీ: అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ పిట్స్‌బర్గ్ మెడికల్ సెంటర్‌కు చెందిన ఆంకాలజిస్టలు ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ క్యాన్సర్ డే సందర్భంగా గుంటూరులో షమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ 4కే వాకథాన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అమరావతి ప్రాంతంలోని ఆంకాలజిస్టులు, ఎన్నారై అకాడమీ డాక్టర్లు, ప్రజల పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. నగరంలోని పలు ప్రాంతాల మీదుగా సాగిన వాకథాన్ తరువాత నిపుణులు ప్రసంగిస్తూ, ఇండియాలో ప్రతియేటా 12 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, ప్రపంచంలోని ప్రతి నలుగురు క్యాన్సర్ వ్యాధిగ్రస్థుల్లో ఒకరు భారతీయులేనని వ్యాఖ్యాని,చారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, ఊబకాయం, కాలుష్యం, చెడు వ్యసనాలు ఇందుకు కారణమని అన్నారు.

కెనాన్ ఇండియా కొత్త ఉత్పత్తులు



న్యూఢిల్లీ: 360 డిగ్రీ ఇమ్‌పుట్ టూ అవుట్‌పుట్ సొల్యూషన్స్‌లో సేవలందిస్తున్న కెనాన్ ఇండియా. కలర్ వేవ్ సిరీస్‌లో పలు కొత్త ఉత్పత్తులను ప్రింట్ ప్యాక్ ఇండియా 2019లో భాగంగా ప్రదర్శించింది. నోయిడాలో జరుగుతున్న ఈ ప్రదర్శనను సంస్థ సీఈఓ కజుతాడా కొబయాషి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సరికొత్త ఆవిష్కరణలు, వినియోగదారుడి సంతృప్తే తమ అభివృద్ధికి కారణాలన,ఇ ఈ రంగంలో అడుగుపెట్టినప్పటి నుంచి కొత్త ఆవిష్కరణలను ప్రవేశపెడుతూనే ఉన్నామని అన్నారు. ఇమేజ్ ప్రెస్ సిరీస్, ఇమేజ్ ప్రెస్ సి8000 వీపీ, ఇమేజ్ ప్రెస్ సి350 తదితరాలు కస్టమర్లను ఆకట్టుకుంటాయని నమ్ముతున్నామని అన్నారు.

మార్కెట్లో తినే మిల్క్‌షేక్



బెంగళూరు: మిల్క్‌షేక్ పేరు చెబితే నోరూరించే రుచితో కావాల్సిన ఫ్లేవర్‌తో పిల్లలు సైతం ఇష్టపడే పానీయం గుర్తుకు వస్తుంది. మిల్క్‌షేక్‌ను తాగుతుఆ,. కానీ, బ్రిటానియా తన థిక్ ట్రీట్స్ బ్రాండ్‌పై విన్కిన్ కౌ పేరిట తినే మిల్క్ షేక్‌ను మార్కెట్లోకి అందుబాటులోకి తెచ్చింది. పాలు మరియు సహజ సిద్ధమైన పదార్థాలతో దీన్ని తయారు చేశామని, కృత్రిమ రంగులు లేకుండా, టెట్రాప్యాక్‌లో లాంచ్ చేస్తున్నామని బ్రిటానియా వైస్ ప్రెసిడెంట్ వెంకట్ శంకర్ వెల్లడించారు. మిల్క్‌షేక్ పాడవకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నామని, బాదాం ఫిర్ని, చాక్లెట్ ప్యాన్కేక్, మేంగో కుల్ఫీ, వెనిల్లా మరియు స్ట్రాబెర్రీ, వంటి వెరైటీలున్నాయని తెలిపారు. 180 ఎంఎల్ ప్యాక్ దరను రూ. 25గా నిర్ణయించామన్నారు.

...continued from previous page

10.2 As on the date of this Public Announcement, there are no Equity Shares which are partly paid-up, or with call-in-arrears and there are no outstanding instruments convertible into Equity Shares. However, the Company has issued stock options equivalent to 6,42,571 Equity Shares to the employees, and when the employees exercise these options, the Company would be allotting 6,42,571 Equity Shares to them, post expiry of the Buyback Period. No options have been issued to any of the Directors.

10.3 The shareholding pattern of the Company as on February 1, 2019 (pre-Buyback) and the proposed shareholding pattern of the Company post the completion of the Buyback is given below:

Shareholder	Pre Buy-back		Post Buy-back#	
	Number of Equity Shares	% of Equity Shares	Number of Equity Shares	% of Equity Shares
(A) Promoter & Promoter Group	2,49,83,036	22.10	2,49,83,036	22.67
(B) Public	880,61,655	77.90	8,52,04,513	77.33
(C1) Shares underlying DRs	0	0		
(C2) Shares held by Employee Trust	0	0		
(C3) Trading Members and Associates of Trading Members	0	0		
(C) Non-Promoter -Non-Public (C) =C1+C2+C3)	0	0		
Grand Total (A+B+C)	**11,30,44,691**	**100.00**	**11,01,87,549**	**100.00**

Assuming that the indicative Maximum Buyback Shares are bought back. However, the shareholding post completion of the Buyback may differ depending upon the actual number of Equity Shares bought back in the Buyback.

10.4 In terms of Regulation 16(ii) of the Buyback Regulations, the Buyback shall not be made by the Company from the members of its promoter and promoter group and persons in control of the Company. Further, as per Regulation 24(i)(e) of the Buyback Regulations, the members of the promoter and promoter group of the Company and their associates have not dealt in the Equity Shares or other specified securities of the Company either through the Stock Exchanges or off-market transactions (including inter-se transfer of Equity Shares among the Promoters) from the date of the Board meeting till the date of the Public Announcement and shall not deal in the Equity Shares or other specified securities of the Company either through the stock exchanges or off-market transactions (including inter-se transfer of Equity Shares among the promoters) from the date of the Public Announcement till the closing of the Buyback.

10.5 For the aggregate shareholding of the Promoters and directors of the promoter entities as on February 1, 2019, please refer to Paragraph 6 of Part A - above.

10.6 For the details of the transactions made by the persons mentioned in paragraph 10.5 above, please refer to Paragraph 6 of Part A - above.

10.7 While the members of the promoter and promoter group are not eligible to participate in the Buyback, depending on the number of Equity Shares bought back by the Company, their effective shareholding percentage in the Company will increase consequent to the buyback. Any increase in the percentage holding/voting rights of the promoters and promoter group is not an active acquisition and is incidental to the Buyback and falls within the limits prescribed under the SEBI (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011, as amended.

11. MANAGEMENT DISCUSSION AND ANALYSIS ON THE LIKELY IMPACT OF THE BUYBACK ON THE COMPANY

11.1 The Buyback is expected to achieve the objective of returning surplus cash to the shareholders, improving the Company's return on equity and increasing shareholders' value in the longer term. The Buyback is not likely to cause any material impact on the profitability / earnings of the Company except a reduction in the investment income, which the Company could have otherwise earned on the amount distributed towards Buyback.

11.2 The amount required by the Company for the Buyback (including the Transaction Costs) will be funded out of free reserves of the Company and/or such other sources as may be permitted by the Buyback Regulations and the Companies Act, and on such terms and conditions as the Board may deem fit.

11.3 The Buyback will lead to reduction in outstanding Equity Shares and as a result improvement in 'earnings per share' and enhanced return on equity, assuming that the Company would earn similar profits as in the past.

11.4 Pursuant to Regulation 16(ii) of the Buyback Regulations, the members of the promoter and promoter group or persons in control of the Company are not entitled to participate in the Buyback. The Buyback of Equity Shares will not result in a change in control or otherwise affect the existing management structure of the Company.

11.5 Consequent to the Buyback and based on the number of Equity Shares bought back from the shareholders excluding the members of the promoter and promoter group and persons in control of the Company, the shareholding pattern of the Company would undergo a change, however public shareholding shall not fall below 25% of the total fully paid up equity share capital of the Company.

11.6 As required under Section 68(2)(d) of the Companies Act, the ratio of the aggregate of secured and unsecured debts owed by the Company shall not be more than twice the paid-up equity share capital and free reserves post the Buyback.

12. STATUTORY APPROVALS

12.1 Pursuant to Sections 68, 69, 70, and all other applicable provisions of the Act and applicable rules thereunder and the provisions of the Buyback Regulations and Article 23 of the Articles of Association of the Company, the Company has obtained the Board approval as mentioned above.

12.2 The Buyback is subject to receipt of such approvals from statutory, regulatory or governmental authorities as may become applicable under applicable laws. Further, the Buyback is subject to all statutory consents and approvals as may be required by a shareholder under applicable laws and regulations. The shareholders shall be solely responsible for obtaining all statutory consents and approvals (including, without limitation the approvals from the RBI and/or the SEBI, if any) as may be required by them in order to sell their Equity Shares to the Company pursuant to the Buyback. Shareholders would be required to provide copies of all such consents and approvals obtained by them to the Company's Broker.

12.3 The Buyback from overseas corporate bodies and other applicable categories shall be subject to such approvals of the RBI, if any, under the Foreign Exchange Management Act, 1999 and the rules and regulations framed thereunder.

12.4 To the best of the knowledge of the Company, no other statutory approvals are required by it for the Buyback as on the date of this Public Announcement. Subject to the obligation of the shareholders to obtain the consents and approvals necessary for transfer of their Equity Shares to the Company as set out in Paragraphs 12.2 and 12.3 of Part B above, the Company shall obtain statutory approvals as may be required, from time to time, if any, for completion of the Company's obligations in relation to the Buyback.

13. COLLECTION AND BIDDING CENTRES AND INVESTOR SERVICE CENTRES

The Buyback will be implemented by the Company by way of open market purchases through the Stock Exchanges using their nationwide trading terminals. Therefore, the requirement of having collection centers and bidding centers and investor service centres is not applicable.

14. COMPLIANCE OFFICER

The Company has designated the following official as the Compliance Officer for the Buyback:

Name	: Dr. Sudheendhra Putty
Designation	: Company Secretary and Compliance Officer
Address	: 4th Floor, 'A' Wing, Plot No.11, Software Units Layout Infocity, Madhapur, Hyderabad - 500081
Tel	: +91 40-6764 1322
Fax	: +91 40-6662 4368
Email	: buyback.2019@cyient.com
Website	: https://www.cyient.com/

In case of any clarifications or to address investor grievance, the Shareholders may contact the Compliance Officer, from Monday to Friday between 10 a.m. to 5 p.m. on all working days except public holidays, at the above-mentioned address.

15. REGISTRAR TO THE BUYBACK

The Company has appointed the following as the registrar to the Buyback ("**Registrar**"):

KARVY FINTECH

Karvy Fintech Private Limited
Karvy Selenium Tower B, Plot Nos. 31 & 32,
Financial District Nanakramguda, Serilingampally Mandal, Hyderabad - 500032

Tel	: +91 40 3321 5130
Fax	: +91 40- 23420833
Contact Person	: Mr. M S Madhusudhan - General Manager
Email	: madhusudhan.ms@karvy.com
Website	: https://www.karvyfintech.com/
SEBI Registration Number	: INR000000221
Validity Period	: Permanent
CIN	: U72100TG2017PTC117649

In case of any query, the Shareholders may also contact the Registrar to the Buyback, from Monday to Friday between 10:00 a.m. to 5:00 p.m. on all working days except public holidays at the above-mentioned address.

16. MANAGER TO THE BUYBACK

The Company has appointed the following as Merchant Banker/ Manager to the Buyback:

JM FINANCIAL

JM Financial Limited
7th Floor, Cnergy, Appasaheb Marathe Marg, Prabhadevi,
Mumbai – 400025, Maharashtra, India

Tel	: +91 22 6630 3030
Fax	: +91 22 6630 3330
Contact Person	: Ms. Prachee Dhuri
Email	: Cyient.Buyback@jmfl.com
Website	: www.jmfl.com
SEBI Registration Number	: INM000010361
Validity Period	: Permanent Registration
CIN	: L67120MH1986PLC038784

17. DIRECTORS' RESPONSIBILITY STATEMENT

In terms of Regulation 24(i)(a) of the Buyback Regulations, the Board of Directors accepts full and final responsibility for all the information contained in this Public Announcement and confirms that such document contains true, factual and material information and does not contain any misleading information.

For and on behalf of the Board of Directors of
Cylent Limited

Sd/-	Sd/-	Sd/-
BVR Mohan Reddy	Krishna Bodanapu	Sudheendhra Putty
Executive Chairman	Managing Director	Company Secretary
DIN: 00058215	DIN: 05301037	FCS 5689

Date: February 4, 2019
Place: Hyderabad

కోల్‌కతా పోలీస్ కమిషనర్‌పై ఆరోపణలకు ఆధారాలు చూపించండి

• సీబీఐకి సుప్రీం కోర్టు సూచన • అప్పుడే మీరు కోరినట్టు ఆదేశాలు ఇస్తాం
• తమ అధికారులను బెంగాల్ పోలీసులు నిర్బంధించారని పిటిషన్

న్యూఢిల్లీ : శారదా చిట్ ఫండ్ కుంభకోణం కేసులో కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ తప్పు చేసినట్లు, సాక్ష్యాలు ధ్వంసం చేసినట్లు ఎటువంటి ఆధారాలు ఉన్నా 24 గంటల్లోగా తమ ముందు ఉంచితే మీరు కోరినట్లు ఆదేశాలు ఇస్తామని దేశ అత్యున్నత న్యాయ స్థానం సీబీఐకి స్పష్టం చేసింది. కమిషనర్‌ను విచారించేందుకు ఆదివారం కోల్‌కతా వెళ్లిన సిబీఐ అధికారులను అక్కడి పోలీసులు నిర్బంధించి ఆ తరువాత విడిచిపెట్టిన విషయం తెలిసిందే. ఈ విషయమై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దీక్షకు దిగడం, ప్రస్తుతం ఈ వివాదం నడుస్తుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమ అధికారులను పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారంటూ సుప్రీం కోర్టులో సీబీఐ పిటిషన్ వేసింది. సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. తమ కార్యాలయాన్ని కూడా అక్కడి ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ ఎదుట ప్రస్తావించారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందని న్యాయమూర్తి ప్రశ్నించగా తమ సిబ్బందిని వదిలేసినట్లు తెలిపారు. దీనిపై చీఫ్ జస్టిస్ స్పందిస్తూ సిబ్బందిని వదిలేసిన తరువాత పిటిషన్‌ను అర్జంటుగా విచారించాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు. 'ఇక కోల్‌కతా పోలీస్ కమిషనర్ విషయానికి వస్తే మీ వద్ద ఒక్క ఆధా రమైనా చూపించండి, మేము చాలా కఠినంగా స్పంది స్తాం. ఎంత కఠినంగా స్పందిస్తామంటే తామెంత తప్పు చేశామో అని వారు పశ్చాత్తాపపడే అంతగా' అని గొగోయ్ స్పష్టం చేశారు.



పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన

• హింట్ ఇచ్చిన కేంద్ర మంత్రి బీరేంద్ర సింగ్ • రాజ్యాంగానికి లోబడి రాష్ట్రాలు పని చేస్తే బాగుంటుంది • ఆర్టికల్ 356ను మైండ్‌లో పెట్టుకోవాలి • పరోక్ష హెచ్చరికలు జారీ చేసిన బీరేంద్ర సింగ్ • పశ్చిమ బెంగాల్‌లోకి సాయుధ కేంద్ర బలగాలను పంపేందుకు అనుమతించండి • ఈసీని కోరిన బీజేపీ • బెంగాల్‌లో శాంతి భద్రతలు వేగంగా పతనమవుతున్నాయి •కేంద్ర ప్రభుత్వ అధికారులపై దాడులు జరుగుతున్నాయి • రాష్ట్ర అధికారులు టీఎంసీ ఏజెంట్లుగా పని చేస్తున్నారు • పట్టువీడని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాత్రి అంతా దీక్ష • సీబీఐ దాడులను నిరసిస్తూ దీక్ష • ఢిల్లీ తీరుపై నిప్పులు చెరిగిన దీదీ • ముదురుతున్న వివాదం • ధర్నా చేస్తున్నా విధులను విస్మరించని దీదీ • మమత ధర్నాలో సీపీనా? • దేశం ఎక్కడికిపోతోంది?: బీజేపీ

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో నెలకొన్న రాజకీయ పరిణామాలు దేశవ్యాప్తంగా చర్చనీయం అయ్యాయి. సీబీఐ అధికారులను రాష్ట్ర పోలీసులు బంధించడం, ఆ తరువాత ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధర్నాకు దిగడం వేడి పుట్టిస్తోంది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీయేతర పార్టీలన్నీ కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. రాష్ట్రాలను అణగదొక్కేందుకు బీజేపీ ప్రభుత్వం యత్నిస్తోందని అవి విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉన్నట్టుగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి చౌదరీ బీరేంద్ర సింగ్ వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యాంగానికి లోబడి రాష్ట్రాలు పని చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు. లేని పక్షంలో ఆర్టికల్ 356 (రాష్ట్రపతి పాలన)ను దృష్టిలో పెట్టుకోవాలని పరోక్షంగా హెచ్చరించారు. మరో వైపు టీఎంసీ ఎంపీ సౌగథ రాయ్ పశ్చిమ బెంగాల్ అంశాన్ని లోక్ సభలో లేవనెత్తారు. వ్యవస్థలను నాశనం చేసే విధంగా మోడీ, అమిత్ షా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న ఉద్రిక్తతకు ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

బెంగాల్‌లో శాంతి భద్రతలు వేగంగా పతనమవుతున్నాయి : భారతీయ జనతా పార్టీకి, పశ్చిమ బెంగాల్‌లోని మమత ప్రభుత్వానికి మధ్య విభేదాలు మరింత ముదురుతున్నాయి. కోల్‌కతాలో సీబీఐ అధికారులను రాష్ట్ర పోలీసులు అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో, సోమవారం బీజేపీకి చెందిన హైలెవెల్ టీమ్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసింది. బెంగాల్‌లో శాంతి భద్రతలు వేగంగా పతనమవుతున్నాయని, ఈ నేపథ్యంలో సాయుధ కేంద్ర బలగాలను ఆ రాష్ట్రంలోకి పంపేందుకు అనుమతించాలని ఈసీని బీజేపీ కోరింది. ఈసీని కలిసిన వారిలో నిర్మలా సీతారామన్, ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ, ఎస్ఎస్ అహ్లూవాలియా, భూపేంద్ర యాదవ్, బీజేపీ వెస్ట్ బెంగాల్ ఇన్‌చార్జ్ కైలాస్ విజయవర్గీయ తదితరులు ఉన్నారు. ఈసీతో భేటీ అనంతరం మీడియాతో నఖ్వీ మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న తీవ్ర పరిణామాలను గమనించాలని ఈసీని కోరామని చెప్పారు. రాష్ట్ర అధికారులు ప్రభుత్వ ఏజెంట్లుగా పని చేస్తున్నారని, వారిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని కోరామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కేంద్ర సాయుధ బలగాలను రాష్ట్రంలో మోహరించేందుకు అనుమతించాలని విన్నవించామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ అధికారులపై జరుగుతున్న దాడులను, వారిని నిర్బంధిస్తున్న తీరును ఈసీ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. బీజేపీ నేతలను, వారి ర్యాలీలను మమత ప్రభుత్వం అడ్డుకుంటున్న విషయాన్ని వివరించామని చెప్పారు. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంపై టీఎంసీ ప్రభుత్వానికి నమ్మకం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో పశ్చిమ బెంగాల్‌లో ఇతర పార్టీలు తమ కార్యకలాపాలను చేపట్టకుండా టీఎంసీ, ఆ పార్టీ శ్రేణులు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు.



పట్టువీడని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ : సీబీఐ దాడులను నిరసిస్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేపట్టిన దీక్ష కొనసాగుతోంది. శారదా చిట్ ఫండ్ కుంభకోణం కేసులో విచారణకు గాను కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను అదుపులోకి తీసుకునేందుకు ఆదివారం సీబీఐ అధికారులు రాగా వారిని స్థానిక పోలీసులు అడ్డుకోవడం వంటి ఘటనలతో రోజు అంతా టెన్షన్ నెలకొన్న విషయం తెలిసిందే. ఎటువంటి వారంట్ కూడా లేకుండా సీబీఐ అధికారులు నిబంధనలు అతిక్రమించారని, కేంద్రంలోని బీజేపీ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఇది జరుగుతోందని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి మమత ఆదివారం రాత్రి దీక్ష ప్రారంభించారు. ఆమె రాత్రి అంతా మేల్కొనే ఉన్నారు. సీబీఐ రాకతో కేంద్రానికి, మమతా బెనర్జీకి మధ్య పోరు తీవ్ర స్థాయికి చేరింది.

ధర్నా చేస్తున్నా విధులను విస్మరించని దీదీ : శారదా చిట్‌ఫండ్ కుంభకోణం కేసులో పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ విషయంలో సీబీఐ ప్రవర్తించిన తీరును నిరసిస్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధర్నా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ధర్నా చేస్తున్నప్పటికీ ఆమె పాలనను మాత్రం మరువలేదు. సీఎంగా తాను రోజూ నిర్వర్తించే విధులను ధర్నా వేదికపై నుంచే చక్కబెట్టారు. అధికారులు సమర్పించిన డాక్యుమెంట్లను పరిశీలిస్తూ పాలనాపరమైన విధులను మరువకుండా మమతా బెనర్జీ వ్యవహరించారు. ఇదిలా ఉంటే.. సేవ్ ది కాన్‌స్టిట్యూషన్ అంటూ ఆమె చేస్తున్న ధర్నాకు ప్రతిపక్షాల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఆమెకు మద్దతు తెలిపారు.

దేశం ఎక్కడికిపోతోంది బీజేపీ : న్యూఢిల్లీ: కోల్‌కతా సంక్షోభం అంతకంతకూ తీవ్రమవుతోంది. సీబీఐకి, రాష్ట్ర పోలీసులకు మధ్య తలెత్తిన వివాదంపై మమతాబెనర్జీ ధర్నాకు దిగడం, రాజకీయ కక్ష సాధింపు కోసమే కేంద్రం సీబీఐని ఉసిగొల్పుతోందని కేంద్ర ప్రభుత్వంపై సమరానికి సై అనడంతో బీజేపీ ఘాటుగా స్పందించింది. ధర్నాకి కూర్చోవడం ద్వారా కేజ్రీవాల్ బాటనే మమతా బెనర్జీ ఎంచుకున్నారంటూ కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. పశ్చిమబెంగాల్‌లో చోటుచేసుకున్న చిట్‌ఫండ్ స్కామ్‌లో 20 లక్షల మంది ప్రజలు డబ్బులు పోగొట్టుకున్నారని 2014లో రాహుల్ గాంధీ చేసిన ప్రకటనను కాంగ్రెస్ ట్వీట్ చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. తాము అదే ఏడాది మే 26న ప్రమాణస్వీకారానంతరం నారద, శారదా కుంభకోణాలపై దర్యాప్తులు జరిపించామన్నారు. కుంభకోణాలపై దర్యాప్తు జరపడం నేరమా? అని రవిశంకర్ ప్రసాద్ ప్రశ్నించారు.

'ఒక పోలీస్ కమిషనర్ రాజకీయనాయకులతో కలిసి ధర్నాలో కూర్చుకున్నారు. దీని అర్థం ఏమిటి? కమిషనర్ స్థాయి ప్రభుత్వ ఉద్యోగి ధర్నాలో కూర్చోవడం అసాధారణ పరిణామం. దేశంలో అసలు ఏం జరుగుతోంది?' అని రాష్ట్ర సర్కార్‌ను ఆయన నిలదీశారు. మమత సారథ్యంలో మహాకూటమి ఏర్పాటు ప్రయత్నాలపైనా రవిశంకర్ ప్రసాద్ విమర్శలు గుప్పించారు. అదొక అవకాశవాదుల కూటమి అని అభివర్ణించారు.

సీబీఐ కొత్త డైరెక్టర్‌గా రిషికుమార్ శుక్లా బాధ్యతల స్వీకరణ



న్యూఢిల్లీ : సీబీఐ కొత్త డైరెక్టర్‌గా రిషి కుమార్ శుక్లా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీ సీబీఐ కేంద్ర కార్యాలయంలో తాత్కాలిక డైరెక్ట ర్ నాగేశ్వరరావు నుంచి సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆయనను అభినందించారు. ఆదివారం నుంచి రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో ఆయన కొనసాగనున్నారు. కాగా, గ్వాలియర్‌లో రిషికుమార్ శుక్లా జన్మించారు. 1983 బ్యాచ్ మధ్య ప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి ఆయన. ఎంఏ ఫిలాసఫీ చదివారు. 1985 లో తొలిసారిగా రాయిపూర్ ఏఎస్పీగా నియమితులయ్యారు. రాయిపూర్, భిలాయ్, దామోహ్, శివ్‌పురి, మంద సోర్ వంటి ప్రాంతాల్లో ఎస్పీగా ఆయన పని చేశారు. 2015 నుంచి 2016 వరకు మధ్య ప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా సేవలు అందించారు. 1992 నుంచి 1996 వరకు డిప్యుటేషన్‌పై కేంద్ర సర్వీసుల్లోనూ, 2009 నుంచి 2012 వరకు ఇంటలిజెన్స్ ఏడీజీగానూ శుక్లా పని చేశారు. 1995లో క్రైసిస్ మేనేజ్‌మెంట్‌పై, 2005లో హోస్టేస్ నెగోషియేషన్స్‌పై అమెరికాలో శిక్షణ తీసుకున్నారు. సీబీఐలో పని చేయడం ఆయనకు ఇదే తొలిసారి.

ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధన జేఏసీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పార్లమెంట్ సమావేశాలను (01.02.2019 నుండి 13.02.2019 వరకు) పురస్కరించుకుని ఆందోళన కార్యక్రమాలు ప్రకటించనైనది. 6వ తేదీన అన్ని జిల్లా, తాలూకా కేంద్రాలలో మోటార్ సైకిల్ ర్యాలీలు. 8వ తేదీన అన్ని జిల్లాలలోని ముఖ్య రహదారులపై వాహనాలను శుభ్రం చేయడం (గాంధీగిరితో), (మధ్యాహ్నం 10.30 గంటల నుండి 12 గంటలలోపు). 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ గుంటూరు జిల్లా పర్యటన సందర్భంగా కుండల ప్రదర్శనతో నిరసన ప్రదర్శన జరుగుతుంది. చలసాని శ్రీనివాస్ అధ్యక్షులు, ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి, ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి ప్రెసిడెంట్, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్, బొప్పరాజు వెంకటేశ్వర్లు చైర్మన్ ఏపీ జేఏసీ అమరావతి, యు. మురళీకృష్ణ ప్రెసిడెంట్, ఏపీ సెక్రటేరియట్ అసోసియేషన్, చందూ జనార్ధన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీయుడబ్ల్యుజెలు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

అమ్మకు మాటిచ్చా లంచం ముట్టబోనని



కానీ అమ్మ నేను సీఎంగా ఉన్నప్పుడే ఎక్కువ ఆనందించారని తెలిపారు. 'గుజరాత్ సీఎంగా నా పేరు ప్రకటించడానికి ముందు నేను ఢిల్లీలో ఉన్నాను. నా పేరు ప్రకటించిన తరువాత అమ్మను కలిసేందుకు నేరుగా అహ్మదాబాద్ వెళ్లాను. ఆ క్షణంలో అమ్మ కళ్లలో కనిపించిన ఆనందం నాకు ఇప్పటికీ గుర్తు ఉంది. అప్పటికే ఇంటి వద్ద ఎంతో మంది గుమిగూడడంతో ఆ వాతావరణం సందడిగా ఉంది. అంత మందిలో అమ్మ నన్ను కౌగిలించుకుని మురిసిపోయింది. ఇకపై నువ్వు నాకు దగ్గరగా ఉంటావన్న సంతోషం నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది' అంటూ పొంగిపోయింది అని మోడీ తెలిపారు. 'ఆ సందర్భంలో అమ్మ నాకో మాట కూడా చెప్పారు. నువ్వు ఏమి చేస్తావో తెలియదు గాని, జీవితంలో ఎప్పుడూ లంచం తీసుకోనని నాకు మాట ఇవ్వు అని కోరారు. 'ఆ మాటలు నాపై ఎంతో ప్రభావం చూపాయి. అమ్మకు అప్పట్లో ఇచ్చిన మాటను జవదాటకుండా ప్రధాని అయిన తరువాత కూడా ఇప్పటికీ అవే విలువలు పాటిస్తున్నాను' అని మోడీ వివరించారు. 'నేను ప్రధానినా? ముఖ్యమంత్రినా? అన్నది కాదు అమ్మకు కావాల్సింది, నిజాయతీగా దేశమాతకు సేవలు అందించాలని ఆమె కోరుకుంటారు. ఆమె ఆకాంక్షను నెరవేర్చేందుకు అనుక్షణం పని చేస్తున్నాను' అని మోడీ తెలిపారు.

'ఆ పార్టీలో గడ్కరీ ఒక్కడే సరైనోడు'

• అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా రైతు రుణ మాఫీ: రాహుల్ హామీ
• బీహార్‌లో కాంగ్రెస్ మెగా ర్యాలీ
• దేశంలోని రైతులను బీజేపీ అవమానించిందన్న కాంగ్రెస్ చీఫ్
• గుణపాఠం చెప్పేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్య


న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఒక్కరే కాస్త ధైర్యమున్న నేత అని కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ అన్నారు. రఫేల్ కుంభకోణంతో పాటు, రైతుల దుస్థితి, వ్యవస్థల నిర్వీర్యంపై తమ ప్రశ్నలకు ఆయన బదులు ఇవ్వాలని రాహుల్ కోరారు. 'గడ్కరీజీ ! బీజేపీలో కాస్త ధైర్యం ఉన్న నాయకుడు మీరే అయినందుకు ధన్యవాదాలు. మోడీ సర్కార్‌లో ముందుకు వచ్చిన రఫేల్ స్కామ్, రైతుల దుస్థితి, వ్యవస్థలను నిర్వీర్యం చేయడంపైనా మీరు వ్యాఖ్యలు చేయాలి' అని సోమవారం రాహుల్ ట్వీట్ చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ముందు ఇంట గెలిచి తరువాత రచ్చ గెలవాలని చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ ఈ ట్వీట్ చేయడం గమనార్హం. కాగా, శనివారం నాగపూర్‌లో జరిగిన ఏబీవీపీ విద్యార్థుల సదస్సులో గడ్కరీ మాట్లాడుతూ, ముందు మీరు మీ ఇంటిని చక్కదిద్దుకోవాలని, ఇంటిని సవ్యంగా నిర్వహించుకోలేని వారు దేశానికి ఏమీ చేయలేరని హితవు పలికారు.



అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా రైతు రుణ మాఫీ : కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జోరు పెంచారు. దేశంలోని పేదలందరికీ కనీస వేతన పథకాన్ని తీసుకువస్తామని ఇటీవల హామీ ఇచ్చిన రాహుల్ తాజాగా దేశవ్యాప్తంగా రైతులు అందరికీ రుణ మాఫీ చేస్తామని ప్రకటించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో రుణ మాఫీ అమలు చేస్తున్నామని, కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే దీనిని దేశవ్యాప్తం చేస్తామని పేర్కొన్నారు. బీహార్ రాజధాని పాట్నాలో కాంగ్రెస్ నిర్వహించిన మెగా ర్యాలీలో రాహుల్ ఈ ప్రకటన చేశారు. కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని రైతులు కోరుకుంటున్నారని, రైతులను అవమానించిన మోడీ ప్రభుత్వానికి వారే సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రుణ మాఫీని రైతు సమస్యకు పరిష్కారంగా కేంద్రం భావించడం లేదన్నారు. తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలను చూసిన తరువాతే కేంద్రం నగదు బదలీని ప్రకటించిందని ఎద్దేవా చేశారు. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఇప్పుడు రూ. 6 వేలు ఇస్తామని అంటున్నారని రాహుల్ విమర్శించారు. కాగా, ఈ ర్యాలీలో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, జేడీయూ మాజీ నేత శరద్ యాదవ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఎలక్షన్ కమిషన్ ముందు పంచాయతీ



ఈవీఎంలపై అనేక అనుమానాలున్నాయని తెలిపారు. దేశంలో 69 శాతం ఓట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘాన్ని కలిసి పేపర్ బ్యాలెట్లు పెట్టాలని కోరినట్లు తెలిపారు. ప్రజల పట్ల జవాబుదారీతనంతో పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. గంటకు పైగా సాగిన సమావేశంలో ఈవీఎం అవకతవకలపై ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. అభివృఎద్ధి చెందిన దేశాల్లో కూడా పేపర్ బ్యాలెట్లు వాడుతున్న సంగతి ఈ సందర్భంగా ఎన్నికల సంఘం దృఎష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. వీవీ ప్యాట్ల స్లిప్పులు కూడా కనీసం 50 శాతం లెక్కించాలని తాము డిమాండ్ చేసినట్లు చంద్రబాబు చెప్పారు. ఈసీ పారదర్శకంగా వ్యవహరించాలని అది దాని విధి అని తెలిపారు. తాము చెప్పిన వాటిని ఎన్నికల సంఘం అర్థం చేసుకుందని, పేపర్ బ్యాలెట్లకు అనుమతులు ఇస్తుందనే నమ్మకం ఉన్నామన్నారు. పేపర్ బ్యాలెట్లు కావాలనే డిమాండ్ ఎప్పటి నుంచే ఉందని ఈ విషయాన్ని ఈసీ గుర్తించాలన్నారు.

ఈవీఎంల హ్యాకింగ్...

లండన్ నుంచి తాజాగా సయ్యద్ సుజా అనే హ్యాకర్ తాము బిజెపి అనుకూలంగా గత ఎన్నికల్లో ఈవీఎంలన్వ్యాక్ చేసామని ఒక ఆన్ లైన మీడియా సంస్థకు చెప్పడం ఇండియాలో సంచలనం సృఎష్టించింది. ఈ నేపథ్యంలోనే వచ్చే ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్లు వాడాలనే డిమాండ్ అన్ని రాష్ట్రాల నుంచి ఊపందుకుంది. బిజెపియేతర పార్టీలన్నీ పేపర్ బ్యాలెట్ కోసమే పట్టుబడుతున్నాయి. సోమవారం ఎన్నికల సంఘాన్ని కలిసిన ప్రతిపక్ష పార్టీ నేతలు కూడా ఈవీఎంలలో ఏ పార్టీకి ఓటేసినా బిజెపి వెళ్తున్నాయని ఈ సందర్భంగా ఈసీకి ఫిర్యాదు చేశారు. సుమారు గంటకుపైగా జరిగిన సమావేశంలో గులాంనబీ ఆజాద్, ఏకె ఆంటోనీ, మల్లిఖార్జున ఖర్గే, డి రాజా, ఆనందశర్మ, సంజయ్ సింగ్, రాంగోపాల్ యాదవ్ తో పాటు రాష్ట్రానికి చెందిన ఎంపీలు సుజనా చౌదరి, కనకమేడల రవీంద్రకుమార్, మాల్యాద్రి, కంభంపాటితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

ఏపీలో లక్షల్లో నకిలీ ఓట్లు : ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిశారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక రీతిలో అధికార తెలుగుదేశం పార్టీ ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతుండడం, అధికార యంత్రాంగాన్ని, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్న తీరుపై వైఎస్ జగన్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. పార్టీ ఫిరాయింపుల అంశాలను కూడా ప్రస్తావించారు. సర్వేల పేరుతో టీడీపీ వ్యతిరేక ఓటర్లను జాబితా నుంచి తొలిగిస్తుండాన్ని కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈసీ) సునీల్ అరోరా దృష్టికి ఆధారాలతో సహా తీసుకెళ్లారు. వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఆయన వెంట వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రత్యేక హోదా కోసం ఎంపీ పదవికి రాజీనామా చేసిన మేకపాటి రాజమోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, వరప్రసాద్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో లక్షల్లో నకిలీ ఓట్లను సృష్టించారని, ప్రస్తుతం 59.18 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని తెలిపారు. మరోవైపు రకరకాల సర్వేల పేరుతో వైసీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని, ఎన్నికలు సజావుగా జరగాలంటే డీజీపీ ఠాకూర్, ఇంటెలిజెన్స్ ఐజీ వెంకటేశ్వర రావు, డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ రావులను వెంటనే బదిలీ చేయాలని ఆయన కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. "రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఎంత దారుణంగా ధిక్కరిస్తుందో ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. అని వైఎస్ జగన్ తెలిపారు.

అన్నారు. ఏపీకి బీజేపీ ప్రభుత్వం ఏమీ చేయలేదంటూ చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఏపీకి ఇప్పటివరకూ రూ. 5.56 లక్షల కోట్ల పనులు చేశామని, దీనిపై చర్చకు చంద్రబాబు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఏపీకి 20 జాతీయ సంస్థలు, పది లక్షల పక్కా ఇళ్లు మంజూరు చేశామని, బాబు సహకరించకపోయినా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, కీలకమైన 14 అంశాల్లో పది అంశాలను పూర్తి చేశామని వివరించి చెప్పారు.

అమిత్ షా పర్యటన తీవ్ర ఉద్రిక్తత : బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా సోమవారం పలాస పర్యటన తీవ్ర ఉద్రిక్తత, నిరసనల మధ్య కొనసాగింది. అమిత్ షా పర్యటనను అడ్డుకోవడమే లక్ష్యంగా పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు రోడ్లపై బైఠాయించి నిరసనలు తెలిపారు. దీంతో ఎమ్మెల్యేతో పాటు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీంతో తమ నేతల అరెస్టులకు నిరసనగా టీడీపీ నాయకులు ఆందోళనలు చేపట్టారు. గో బ్యాక్ అమిత్ షా అంటూ నినాదాలు చేశారు. షా పర్యటనను అడ్డుకోవాలనుకోవడం ప్రజాస్వామ్మ విరుద్ధమని,

కొడుకు కోసమే అవినీతి

అధికారం ఉంది కదా అని టీడీపీ నాయకులు దౌర్జన్యానికి దిగటంపై ఏపీ బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీ బస్సు యాత్ర : కేంద్రం అమలు చేస్తున్న 126 సంక్షేమ పథకాలపై దేశవ్యాప్త ప్రచారంతో పాటు అన్ని రాష్ట్రాల్లోనూ బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆ పార్టీ అగ్రనాయకత్వం పావులు కదువుతోంది. ఇందులో భాగంగా బస్సు యాత్ర పేరుతో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. దీనిలో భాగంగా నిర్వహించే బస్సు యాత్ర ఫిబ్రవరి 4 (సోమవారం)న శ్రీకాకుళం జిల్లా పలాస నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రను బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రారంభిస్తారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అందజేస్తోన్న సాయంతోపాటు టీడీపీ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో బస్సు యాత్రను చేపట్టినట్టు బీజేపీ పేర్కొంది.



కొండపల్లికి పూర్వవైభవం



శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. యువత, పిల్లలను ఆకట్టుకునేందుకు మంచి కార్యక్రమాలు చేపట్టారు. ప్రపంచంలో ఎక్కడా దొరకని ఆహారం విజయవాడ, అమరావతి సొంతం. లేజర్ 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్‌ను అద్భుతంగా చేశారు. కొండపల్లి కోట అభివ ద్ధి అథారిటీని ఏర్పాటు చేస్తాము. రాబోయే ఐదేళ్లలో రూ.100 కోట్లు ఖర్చు చేసి అభివ ద్ధి చేస్తాము." అని పేర్కొన్నారు. కోటద్వారం వద్ద ఏర్పాటు చేసిన చిత్రమాలికను చంద్రబాబు తిలకించారు. అనంతరం దర్బారు హాలు, గ్యాలరీని సందర్శించారు. 3డీ ప్రొజెక్షన్ మాపింగ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పర్యాటకశాఖ కమిషనర్ హిమాన్షు శుక్లా పాల్గొన్నారు. కొండపల్లికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కషి చేస్తామని, కొండపల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇచ్చామని సీఎం చంద్రబాబు చెప్పారు. కొండపల్లి ఖిల్లా ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కొండపల్లి అంటే పేరొందిన కొండపల్లి బొమ్మలు గుర్తొస్తాయన్నారు. ఏకాగ్రతతో చేస్తే తప్ప ఇలాంటి బొమ్మలను తయారుచేయలేయమని చెప్పారు. రాబోయే భవిష్యత్తులో కొండపల్లిని పూర్తిస్థాయిలో అభివ ద్ధి చేస్తామని, అమరావతికి వచ్చే పర్యాటకులు ఇక్కడికి వస్తారని చంద్రబాబు పేర్కొన్నారు.



గాంధీ విగ్రహాన్ని అవమానిస్తే చర్యలు నిల్

ఏఐసీసీ కార్యదర్శి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: జనవరి 30న హిందూమహా సభ కార్యకర్తలు గాంధీ విగ్రహాన్ని అవమానించిన ఇంత వరకు కేంద్రంలోని మోడీ సర్కార్ చర్యలు తీసుకోలేదని ఏఐసీసీ కార్యదర్శి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చి, యావత్ దేశం గాంధేయమార్గాన్ని అనుసరించాల్సిందిగా చెబుతున్న మోడీ గాంధీ విగ్రహాన్ని అవమానించిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో తాత్సారం చేయడం భారతజాతికి అవమానమన్నారు. దీంతోనే బీజేపీ కి హిందూ మహాసభ అనుబంధ సంగమని తేలిపోయిందన్నారు. వెంటనే హిందు మహాసభ ప్రధాన కార్యదర్శి పూజ షకులు పాండే ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు ఇందుకు బాధ్యులైన నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సీబీఐ చర్య ధారుణం వీహెచ్ : పశ్చిమ బెంగాల్ లో సీఎం మమతా బెనర్జీ, అక్కడి పోలీసులను అభినందిస్తున్నట్లు కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హన్మంతరావు తెలిపారు. నే డు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ సీబీఐ పోలీసులు వస్తున్నట్లు ఆ రాష్ట్ర సి ఎస్ కు గాని, సీఎం కు గాని సమాచారం ఇవ్వకుండా సీబీఐ ఒక ఐపీఎస్‌ఆఫీసర్‌ను ఆరెస్టు చేయాలని ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ప్రజల ఓట్లతో రాజ్యాంగ బద్దంగా ఏర్పాటు అయిన మమత ప్రభుత్వం పై మోడీ, షా దాడి చేయబోయారని ఆరోపించారు. మమత ఓ శక్తిలాగ అడ్డుకుని రాజ్యాంగాన్ని కాపాడిందని కితాబిచ్చారు. ఈ విషయంలో ఇంత వరకు తెలంగాణ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని వీహెచ్ ప్రశ్నించారు.

అటవీ సంరక్షణ, పచ్చదనం పెంపులో

దేశానికే తెలంగాణ దిక్సూచి

- అడవులు, మొక్కల పెంపకంపై స్వయంగా ముఖ్యమంత్రే నడుం కట్టడం ఆదర్శనీయం
- హరితహారంపై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ ఆసక్తి, • అధ్యయనం కోసం పది మంది అధికారుల బృందం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కొత్తగా ఏర్పాటై, నాలుగు కోట్ల జనాభా మాత్రమే కలిగిన తెలంగాణ రాష్ట్రం, దేశంలోనే పెద్దదైన 22 కోట్ల జనాభా కలిగిన ఉత్తర ప్రదేశ్ కు ఓ పథకం అమలులో ఆదర్శంగా నిలిచింది. స్వయంగా ఆ పథకం గురించి, తెలుసుకునేందుకు, అధ్యయనం చేసేందుకు మూడు రోజుల పర్యటన కోసం హైదరాబాద్‌కు ఉత్తర ప్రదేశ్ కు చెందిన పది మంది ఉన్నతాధికారులు విచ్చేశారు. ఆ పథకమే పచ్చదనం పెంచటమే లక్ష్యంగా అమలుచేస్తున్న తెలంగాణకు హరితహారం. అడవుల రక్షణ, పచ్చదనం పెంపు కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారం పథకం దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శం అని అధికారులు తెలిపారు. యూపీ గ్రీన్ ప్రాజెక్ట్ మిషన్ డైరెక్టర్ , ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం గోరఖ్‌పూర్ చీఫ్ కన్జర్వేటర్ గా ఉన్న బివాస్ రంజన్ నేతృత్వంలో అధికారుల బృందం అరణ్య భవన్ లో తెలంగాణ అటవీ అధికారులతో భేటీ అయ్యింది. గత ఐదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వం పచ్చదనం పెంపు కోసం చేపట్టిన హరితహారం ప్రాజెక్టుపై సుదీర్ఘంగా ఐదున్నర గంటల పాటు యూపీ అధికారులు అధ్యయనం చేశారు. కోట్లాది మొక్కలు నాటాలనే ముఖ్యమంత్రి కేసీయార్ సంకల్పమే అత్యంత ధైర్యమైన నిర్ణయమని అధికారులు ప్రశంసించారు. హరితహారం అమలుతీరు అధ్యయనం చేసి తమ రాష్ట్రంలో కూడా గ్రీన్ ప్రాజెక్టును సమర్థవంతంగా అమలు చేస్తామని యూపీ మిషన్ డైరెక్టర్ బివాస్ రంజన్ తెలిపారు. ఈ యేడాది వర్షాకాలంలో యూపీ జనాభా అయిన 22 కోట్లకు సమానంగా, ఒక్కొక్కరు ఒక్కో మొక్క చొప్పున 22 కోట్ల మొక్కలు నాటాలనే నిర్ణయాన్ని తమ ముఖ్యమంత్రి ఆదిత్య నాథ్ తీసుకున్నారని



తెలిపారు. ఇందుకోసం ఎలా సంసిద్ధత కావాలన్న ప్రణాళికలో భాగంగానే తాము తెలంగాణ పర్యటనకు వచ్చినట్లు చెప్పారు. హరితహారాన్ని చూసేందుకు ఏదో ఒక సందర్భంలో తమ ముఖ్యమంత్రి యోగి అదిత్య నాథ్ ను తెలంగాణలో పర్యటించాల్సిగా కోరతామని యూపీ అధికారులు తెలిపారు. పచ్చదనం గ్రామ అభివృద్దిలో తప్పని సరి అంశంగా చేరుస్తూ కొత్తగా తెచ్చిన పంచాయితీ రాజ్ చట్టాన్ని కూడా యూపీ అధికారులు ప్రశంసించారు. తమ రాష్ట్రంలో కూడా ఈ ప్రతిపాదనపై అధ్యయనం చేస్తామన్నారు. భారీ సంఖ్యలో నర్సరీల ఏర్పాటు, ఉపాధి హామీ నిధుల అనుసంధానం, మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యంపై తెలంగాణ అదనపు అటవీ సంరక్షణ అధికారి ఆర్.ఎం. డోబ్రియల్ యూపీ అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. ఉన్న అడవులు కాపాడుకోవాలి, కొత్తగా పచ్చదనం పెంచాలన్న స్ఫూ ఎహను స్వయంగా ముఖ్యమంత్రే ఒక ఉద్యమ స్ఫూర్తిలా అందరిలో నాట కలిగారని, అందుకే తెలంగాణలో పచ్చదనం పెంపు పథకం విజయం సాధిస్తోందని పీసీసీఎఫ్ పీ.కే.ఝా తెలిపారు. అలాగే అటవీ రక్షణ, వేట, స్మగ్లింగ్ నిరోధ చర్యలు, అటవీ పునరుజ్జీవన పనులు, కొత్తగా అర్బన్ ఫారెస్ట్ పార్కుల ఏర్పాటు, ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అటవీ అనుమతుల సాధన, వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మొక్కల పెంపకం చేపట్టడం, అటవీ భూములను రెవెన్యూ రికార్డుల్లో చేర్చటం, సరిహద్దుల గుర్తింపు, భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా కంచె, లేదా కందకాల ఏర్పాటుపై పీసీసీఎఫ్ రఘువీర్, అదనపు పీసీసీఎఫ్ లోకేష్ జైస్వాల్, స్వర్గం శ్రీనివాస్ లు వివరించారు. అటవీ సంరక్షణ, హరితహారం అమలుపై ప్రతీ విషయాన్ని అత్యంత ఆసక్తిగా అధ్యయనం చేసిన ఉత్తర ప్రదేశ్ అధికారులు, మంగళవారం గజ్వేల్, సిద్దిపేట, మెదక్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తారు. ఉత్తర ప్రదేశ్ అధికారుల బృందంలో మిషన్ డైరెక్టర్ బివాస్ రంజన్ తో పాటు, లక్నో సీసీఎఫ్ విష్ణు సింగ్, నోడల్ ఆఫీసర్ పంకజ్ మిశ్రా, మీరట్ సీసీఎఫ్ లలిత్ వర్మ, ఝాన్సీ సీసీఎఫ్ జీ.ఎన్. మూర్తి, కాన్పూర్ సీసీఎఫ్ ఓ.పీ. సింగ్, గోరఖ్‌పూర్ మండల్ సీసీఎఫ్ హేమంత్ కుమార్, బరైలీ సీసీఎఫ్ అరవింద్ గుప్తా, మీర్జాపూర్ అదనపు పీసీసీఎఫ్ ప్రభాకర్ దూబే, కాన్పూర్ వైల్డ్ లైఫ్ సీసీఎఫ్ సునీల్ చౌదరి, లక్నో మండల్ సీసీఎఫ్ ప్రవీణ్ రావు ఉన్నారు.

ఎన్డీఏ బీటీమ్ కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ : వీహెచ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, అక్కడి పోలీసులను అభినందిస్తున్నానని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ అన్నారు. సీఎస్‌కు గానీ, సీఎంకు గానీ సమాచారం ఇవ్వకుండా సీబీఐ అధికారులు ఒక ఐపీఎస్ అధికారి అరెస్ట్‌కు ప్రయత్నం చేయటం దారుణమని మండిపడ్డారు. ప్రజల ఓట్లతో రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటైన మమత ప్రభుత్వంపై నరేంద్ర మోదీ, అమిత్ షా దాడి చేయబోయారని ధ్వజమె త్తారు. మమత ఓ శక్తిలా అడ్డుకుని రాజ్యాంగాన్నీ కాపాడిందని కొనియాడారు. ఈ విషయంలో తెలంగాణ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని నిప్పులు చెరిగారు. ఎన్డీఏ బీటీమ్ కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ అని వీహెచ్ ఆరోపించారు.

బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారు



రాజంపేట, మేజర్‌న్యూస్: వైసీపీలో ఎలాంటి గ్రూపులు లేవని రాజంపేట మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. రాజంపేటలో కొంతమంది బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇక్కడి ప్రజలు రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని ఒప్పుకోరని, మంచిని ప్రోత్సహిస్తారని అభిప్రాయపడ్డారు. వైసీపీ సీనియర్ నేత, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు ఆకెపాటి అమర్‌నాథ్ రెడ్డితో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మేడా వెల్లడించారు. టీడీపీ నేతలకు రాజంపేటలో నేతలు లేక బయటి నుంచి దిగుమతి చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

పోస్ట్ డేటెడ్ చెక్కులు.. ఔట్ డేటెడ్ సీఎం



హైదరాబాద్,క మేజర్‌న్యూస్: రుణమాఫీ పేరుతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మహిళలను మోసం చేస్తున్నారని వైసీపీ ఎమ్మెల్యే ఆర్‌కే రోజా విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్నందున పసుపు–కుంకుమ పేరుతో మరోసారి మోసానికి దిగారని మండిపడ్డారు. మహిళల తాళిబొట్టులు తెంపే విధంగా చంద్ర బాబు పాలన సాగిస్తున్నారని, మహిళల ద్రోహి చంద్రబాబు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం రోజా మీడియాతో మాట్లాడుతూ ద్వాక్రా రుణాలు మాఫీ చేసి ఉంటే రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల ఆత్మహత్యలు ఉండేవికావని అన్నారు. పోస్ట్ డేటెడ్ చెక్కులతో ఔట్ డేటెడ్ సీఎం కొత్త నాటకాలకు తెరలేపారని రోజా ఆరోపించారు. టీడీపీ అరాచకాలను తట్టుకోలేని మహిళలు మంత్రి పరిటాల సునీతపై చెప్పులు, చీపుర్లతో తిరుగుబాటు చేశారని గుర్తుచేశారు. మహిళలకు న్యాయం చేయలేని సునీత వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను విమర్శించడం తగదని హితవుపలికారు. ద్వాక్రా రుణాలను మాఫీ చేయగల సత్తా మీకు ఉందా ఉందా సవాలు చేశారు. తనకు మరోసారి ఓటు వెయ్యాలని చంద్రబాబు అడుగుతున్నారనీ, ప్రజలకు ఏం చేశారని ఓటు వెయ్యాలని ఆమె ప్రశ్నించారు. నరకాసుర పాలన చేస్తున్న చంద్రబాబు పాలనకు చరమగీతం పాడాలని రోజా పిలుపునిచ్చారు. వైసీపీ అధికారంలోకి రాగానే నవరత్నాలు అమలుచేసి తీరుతామని ఆమె హామీ ఇచ్చారు. చిత్తూరు లో వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై టీడీపీ నేతల దాడిని రోజా ఖండించారు.

కేసీఆర్‌తో నాకు ఎలాంటి వైరం లేదు

- హరీశ్‌రావు బ్లాక్ మెయిలర్ • కేటీఆర్ ఫెయిర్ • కాంగ్రెస్‌లో లాబీయిస్టులకే పదవులు • సంగారెడ్డి అభివృద్ధికి కేసీఆర్, కేటీఆర్‌ను కలుస్తా • కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కేసీఆర్‌పై తానెప్పుడూ వ్యక్తిగత విమర్శలు చేయలేదని, సంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం కేసీఆర్, టీఆర్ఎస్ నేత కేటీఆర్‌లను కలుస్తానని తెలిపారు. తెలంగాణా సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ నాయకుడు, సంగారెడ్డి ఎమ్మెల్యే సోమవారం ప్రశంసల జల్లు కురిపించారు. ఒకప్పుడు కేసీఆర్ ను తీవ్ర విమర్శలు చేసిన జగ్గారెడ్డి ఈ రోజు పొగడ్తల్లో ముంచెత్తారు. బీజేపీలో రాజకీయంగా అణగ దొక్కబడిన తర్వాత 2001 లో కేసీఆర్ పిలిచి సంగారెడ్డి టికెట్ ఇచ్చారని ఆయన చెప్పారు. 2004లో టిఆర్ఎస్ టికెట్ పై పోటీచేసి గెలిచి కేసీఆర్ వల్ల రాజకీయ పునరుజ్జీవం పొందానని జగ్గారెడ్డి అన్నారు. నేడిక్కడ మీడియా ప్రతినిధులతో చిట్‌ఛాట్‌లో మాట్లాడుతూ టీఆర్ఎస్ నేత హరీష్‌రావు తన ఉనికి కోసమే తనను జైల్లో పెట్టించారని, హరీష్‌రావు ఒక బ్లాక్ మెయిలర్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావును తాను నమ్మనన్నారు. 2008లో హరీష్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నించారని, కాంగ్రెస్ నేత కేవీపీ రామచంద్రరావు ద్వారా హరీష్‌రావు మంతనాలు జరిపిన మాట వాస్తవమేనని పేర్కొన్నారు. హరీష్‌రావు పార్టీ మారితే ఆయన రాజకీయం జీవితం ముగిసినట్లేనని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. నన్ను జైల్లో పెట్టడంవల్లే మళ్ళీ ఎమ్మెల్యే అయ్యానని, ఆయన చెబుతూ కేసీఆర్ కుటుంబంతో ఎటువంటి వైరంలేదని, కేసీఆర్ పై రాజకీయ విమర్శలు చేశాను తప్ప వ్యక్తిగతంగా ఎప్పుడూ విమర్శలు చేయలేదని చెప్పారు. హరీష్ కన్నా కేటీఆర్ చాలా ఫెయిర్ అని, హరీష్ రావు బ్లాక్ మెయిలర్ అని జగ్గారెడ్డి ఆరోపించారు. హరీష్ రావు ఉనికి కోసమే నన్ను పాస్ పోర్టు కేసులో ఇరికించి జైల్లో పెట్టించాడని తెలిపారు. జైల్లో పెట్టడంవల్లే మళ్ళీ ఎమ్మెల్యే అయ్యానని, జైలుకు వెళ్లడం వల్లే నాకూతురు జయారెడ్డి రాజకీయ వారసురాలిగా తెరపైకి వచ్చిందని ఆయన తెలిపారు. ఒకవైపు కేసీఆర్ ను పొగుడుతూనే మరోవైపు కాంగ్రెస్ పార్టీపై తనదైనశైలిలో విమర్శనాస్త్రాలు సంధించారు. నాకు కష్టం వస్తే పార్టీ ఆదుకుంటుందన్న విశ్వాసం పోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని పార్టీ మారే ఆలోచన లేదని ఆయన చేశారు. రాహుల్ అంటే నాకు పిచ్చిఅని, రాహుల్ ముఖంలో చరిష్మా ఉందని, ప్రజలకోసమే గాంధీ కుటుంబం బతుకుతోందని జగ్గారెడ్డి చెప్పారు.

ఆ విషయంలో చాలా హర్ట్ అయ్యా : తాను జైలులో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న హేమా హేమీ నాయకులు చూడడానికి కూడా రాలేదని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి తనకు అండగా నిలిచారని తెలిపారు. వీహెచ్ తప్ప మరెవరు తనను వచ్చి పరామర్శించలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో తాను చాలా హర్ట్ అయ్యానన్నారు.

లాబీయిస్టులకే పదవులు : కాంగ్రెస్ పార్టీలో లాబీయిస్టులదే నడుస్తోందని జగ్గారెడ్డి తెలిపారు. ఇప్పుడు పదవులు వచ్చిన వారికి అలాగే వచ్చాయన్నారు.



ఇప్పటికైనా లాబీయింగ్‌లకు అధిష్టానం ఫుల్ స్టాప్ పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 7 నుండి 8ఎంపీ సీట్లు గెలిచే అవకాశం ఉందని తెలిపారు. సీనియర్ నాయకులు ఎంపీ బరిలో ఉంటే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నేను పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయమే నానిర్ణయమని తెలిపారు. జగ్గారెడ్డి వ్యాఖ్యలతో త్వరలోనే జగ్గారెడ్డి టీఆర్ఎస్‌లో చేరబోతున్నారంటూ షోషల్‌మీడియాలో విస్తృత ప్రచారం కొనసాగుతున్నది.

జగన్‌తోనే కార్మికులకు ఉద్యోగ భద్రత



కడప, మేజర్‌న్యూస్: గత ఎన్నికల్లో కార్మికులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా ఇప్పటి వరకు నెరవేర్చలేదని వైఎస్సార్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని మండిపడ్డారు. 2014 ఎన్నికల్లో కార్మికులు ఇచ్చిన 42 వాగ్దానాల్లో కనీసం ఒక్కటైనా నెరవేర్చలేదని విమర్శించారు. చంద్రబాబు కేవలం గ్రాఫిక్స్‌కు మాత్రమే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ తీరు కార్మికుల పొట్ట కొట్టేలా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే ప్రభుత్వం కావాలని, అది వైఎస్ జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు. అన్ని రంగాల కార్మికులకు అన్యాయం చేసిన చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 7న కడపలో జరగబోయే బూత్‌స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి కోరారు.

ఎంపీ కవితకు అరుదైన గౌరవం

- కేరళ అసెంబ్లీ ఆహ్వానం • 23న దేశంలోని వర్సిటీ విద్యార్థులచే అసెంబ్లీ సదస్సు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నిజామాబాద్ ఎంపీ కవితకు అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 23న దేశంలోని వర్సిటీల విద్యార్థులతో నిర్వహించే కేరళ అసెంబ్లీ సదస్సుకు రావాలని కేరళ స్పీకర్ పి శ్రీరామకృష్ణన్ ఎంపీ కవితను ఆహ్వానించారు. ఈ సదస్సులో ప్రసంగించాల్సిందిగా ఎంపీ కవితను కేరళ స్పీకర్ కోరారు. ఈ మేరకు స్పీకర్ శ్రీరామకృష్ణన్ ఎంపీ కవితకు ఓ లేఖ రాశారు. అదే రోజు మధ్యాహ్నం జరిగే సదస్సులో క్యాస్ట్ అండ్ ఇట్స్ డిస్ కంటెంట్స్ అనే అంశంపై ప్రసగించాలని ఎంపీ కవితను కేరళ స్పీకర్ కోరారు.

కేరళ సీఎంతో పాటు దేశం నలుమూలల నుంచి వివిధ రాష్ట్రాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా సదస్సుకు హాజరవుతారని, దేశవ్యాప్తంగా 2 వేల మంది సామాజికంగా, రాజకీయంగా క్రియాశీలకంగా ఉన్న జాతీయ విద్యార్థులు సదస్సులో పాల్గొంటారని శ్రీరామకృష్ణన్ లేఖలో పేర్కొన్నారు. కేరళ అసెంబ్లీ డైమండ్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 23 నుంచి 25 వరకు సదస్సు జరుగనుంది. ఈ నెల 23న

ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారా


బాబుపై కాకాణి విమర్శ



నెల్లూరు, మేజర్‌న్యూస్: ఎన్నికలు వస్తేనే సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రజలు గుర్తుకొస్తారా అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను రూ.2 వేలకు పెంచుతానని హామీ ఇచ్చేంతవరకు చంద్రబాబుకు పెన్షన్ పెంచాలనే ఆలోచనే రాలేదని ఎద్దేవా చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే వైసీపీ పథకాలను కాపీ కొడుతున్నారని ఆరోపించారు. ద్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేశారని గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన మాటలను నమ్మి రుణాలు కట్టని మహిళలకు బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయని పేర్కొన్నారు. దీంతో మహిళలను మరోసారి మోసం చేసే ప్రయత్నంలో భాగంగా.. మూడు విడతలుగా పదివేలు ఇస్తామని చెబుతున్నారని మండిపడ్డారు. రైతులకు కూడా రుణ మాఫీ చేయకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు. మూడు నెలలు కూడా పనిచేయని సెల్‌ఫోన్లను ఇస్తూ వాటి కొనుగోలులో కూడా దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శలు గుప్పించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు వైసీపి అండ

- అగ్రిగోల్డ్ ఆస్తులపై ఆ ఇద్దరు కన్నేశారు : పార్థసారథి • ప్రభుత్వ పెద్దలు ఆస్తులు కాజేసే కుట్ర : పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




విజయవాడ, మేజర్‌న్యూస్: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలంటూ విజయవాడలో వైసీపీ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహాధర్నా చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పదమూడు జిల్లాల నుంచి అగ్రిగోల్డ్ బాధితులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, జోగి రమేష్, అడపా శేషు, అప్పిరెడ్డి, డీఎన్ఆర్, తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్‌ఆస్తులపై ఆ ఇద్దరు కన్నేశారు–పార్థసారథి: అగ్రి గోల్డ్ ఆస్తులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు కన్నేశారని వైసీపీ నేత కే.పార్థసారథి వ్యాఖ్యానించారు. అందుకే అగ్రిగోల్డ్ బాధితు లకు న్యాయం జరగటం లేదన్నారు. అర్ధరాత్రి ఎస్సెల్ సంస్థ ప్రతినిధులతో చంద్రబాబు భేటీ అయ్యారని, ఆ తరువాత సదరు సంస్థ వెనక్కి వెళ్ళిపోయిందని తెలిపారు. వెంటనే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పెద్దలు ఆస్తులు కాజేసే కుట్ర–పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి :అగ్రిగోల్డ్‌కు చెందిన వేల కోట్ల రూపాయల ఆస్తులను ప్రభుత్వ పెద్దలు కాజేసే కుట్ర జరుగుతోందని వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి ఆరోపించారు. అగ్రిగోల్డ్ బాధితులు ధైర్యం కోల్పోయి, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 11 వందల కోట్ల రూపాయలు కేటాయిస్తే 70శాతం ఉన్న చిన్న డిపాజిట్ దారులకు న్యాయం జరుగుతుందన్నారు. ఇటీవలి అసెంబ్లీ సమావేశాలలో గవర్నర్ ప్రసంగంలోనూ అగ్రిగోల్డ్‌బాధితుల గురించి ప్రస్తావన లేదని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల బీఏసీలో కూడా ఈ అంశాన్ని చేర్చలేదన్నారు. 7.93వేల మందికి కేవలం 363కోట్ల రూపాయలు ఇస్తే ఉపశమనం కలుగుతుందన్నారు. అగ్రిగోల్డ్ విషయంపై ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. అగ్రిగోల్డ్ ఆస్తులను చాలా వరకు గోప్యంగా ఉంచారని, కోర్టుల దృష్టికి తీసుకెళ్లటం లేదని తెలిపారు. వైసీపీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారంపై ఉన్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో వారికి న్యాయం చేస్తామని చెప్పారు.

పవన్ మద్దతు ఇస్తే సీఎం అయ్యేది నేనే

ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్



అమరావతి,సూర్యబ్యూరో: సీఎం చంద్ర బాబు, ప్రతిపక్ష నేత జగన్‌పై విమర్శలు సంధిస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వార్తల్లో నిలుస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆయన ఏం మాట్లాడినా సంచలనంగా మారుతోంది. గతంలో వంగవీటి రాధాకు భారీ ఆఫర్ ప్రకటించిన పాల్ ఇప్పుడు.. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు ఆఫరిచ్చారు. పవన్ ఒంటరిగా పోటీచేస్తే 5శాతం ఓట్లు వస్తాయని, ఆయన ఎన్ని సీట్లు కావాలంటే అన్ని ఇస్తానని ఆఫరిచ్చారు. తనకు పవన్ మద్దతు ఇస్తే సీఎం అయ్యేది తానేనని పాల్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరితే విజయవాడ టికెట్ ఇస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి వస్తే రాధాకు మంత్రి పదవి కూడా ఇస్తానని ప్రకటించారు. తన హామీ నిలబెట్టుకోకపోతే వంగవీటి రంగా పేరు మీద నడుస్తున్న ట్రస్ట్‌కు రూ.100 కోట్లు విరాళం ఇస్తానని భారీ ఆఫర్ ప్రకటించారు.

వచ్చే ఏడాదికి యాక్షన్ ప్లాన్

- ధాన్యం కొనుగోళ్లపై ఇప్పటి నుంచే నజర్
- పౌర సరఫరాల శాఖ అధికారులకు శిక్షణ తరగతులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: పౌరసరఫరాల శాఖకు సంబంధించి రాబోయే ఏడాదికి, ముఖ్యంగా ధాన్యం కొనుగోలుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించుకునేలా ఆ శాఖ ఉద్యోగులకు శిక్షణా తరగతులను నిర్వహించింది. కేంద్ర కార్యాలయంలో పనిచేసే అధికారులతో పాటు జిల్లా స్థాయిలో పనిచేసే డీసీఎస్ఓ, ఏసీఎస్ఓ, జిల్లా మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లకు సోమవారం నాడు ఎంసీఆర్ఐఎచ్ఆర్డీలో ఒక రోజు శిక్షణా తరగతులను నిర్వహించింది. ఈ తరగతులను పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్ సబర్వాల్ ప్రారంభించారు. నిర్ణీత కాలంలో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలంటే పౌరసరఫరాల శాఖను పునరుత్తేజితం చేయాల్సిన అవసరం ఉందని, దానికి అనుగుణంగా అధికారులకు పునశ్చరణ, శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని అకున్ సబర్వాల్ అన్నారు.

ప్రభుత్వ చర్యలతో పెరుగుతున్న దిగుబడి : తెలంగాణ ప్రభుత్వం కొత్తగా చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టులతో పాటు రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు వంటి రైతు సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగి ఏటేటా ధాన్యం దిగుబడి పెరుగుతోంది. వచ్చే ఏడాది కాలంలో రానున్న రబీ,



ఖరీఫ్ సీజన్‌లో పౌరసరఫరాల శాఖ రైతుల నుండి భారీగా ధాన్యం కొనుగోలు చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన చర్యలపై అధికారులు ఇప్పటి నుంచే దృష్టి సారించి ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లలో రికార్డ్ బ్రేక్ : గత ఏడాది ఖరీఫ్, రబీ రెండూ సీజన్‌లో కలిపి 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేయగా, ఈ ఏడాది ఒక ఖరీఫ్‌లోనే ఏకంగా 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రికార్డు సృష్టించింది.

సినీనటి భానుప్రియపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్



రాజమహేంద్రవరం, సూర్యబ్యూరో: పనిమ నిషి వివాదం సద్దుమణ గకముందే మరో సమస్యలో చిక్కుకున్నారు సినీ నటి భాను ప్రియ. ఆమె మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయ్యాలంటూ డిమాండ్ చేస్తున్నారు దళిత, ప్రజా సంఘాల నేతలు. ఈ మేరకు సోమవారం పెద్దాపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యా దు కూడా చేశారు. వివరాలు వడ్లమూరుకు చెందిన ఇద్దరు దళిత మైనర్ బాలికలతో భానుప్రియ వెట్టి చాకిరి చేయించుకున్నారంటూ భానుప్రియతో పాటు ఆమె తల్లి, సోదరుని మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌తో పాటు చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కూడా కేసులు నమోదు చేయాలంటూ దళిత, ప్రజా సంఘాలు నేతలు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పోలీసులు విచారణ చేపట్టారు.


సీఎం చంద్రబాబును ఆశీర్వదించండి : మంత్రి సోమిరెడ్డి

గూడూరు, సూర్య ప్రతినిధి : తోటపల్లి గూడూరు మండలం ఈదూరు, వరకవిపూడిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటించారు. ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పింఛన్లు, ఆడపడుచులకు పసుపు-కుంకుమ కానుక చెక్కులు మంత్రి సోమిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ తోటపల్లి గూడూరు మండలంలో ఈ మూడు రోజుల్లో 6,220 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లుగా రూ.1.90 కోట్లు, 9 వేల మంది ఆడపడుచులకు పసుపు-కుంకుమ కానుకగా రూ.9 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న ప్రధాని మోదీ ఎరువుల ధరలు రెట్టింపు చేశారన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో రైతులకు రూ.లక్ష రుణం మాఫీ చేస్తే లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ మన రాష్ట్రంలో రూ.1.5 లక్షలు మాఫీ చేశామన్నారు. 2.70 కోట్ల మంది పేదల జీవితాలకు బీమా చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశంలో అగ్రగామిగా నిలిపామన్నారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానానికి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో సాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం కాబో తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో నన్ను, చంద్రబాబు నాయుడిని, తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని కోరుకుంటున్నారు.



అడుగడుగునా అడ్డంకులు

● రాజీ పడకుండా ముందడుగు ● 9వ తేదీన 4లక్షల గృహప్రవేశాలు ● తడిసిన ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేయాలి ● పసుపు-కుంకుమ 2కు అపూర్వ ప్రజాదరణ రెండు రోజుల్లో 24 లక్షల మందికి పెన్షన్ల పంపిణీ చేయాలి ●చెక్కుల మార్పిడీలో బ్యాంకర్లు సహకరించాలి ● టెలికాన్ఫరెన్స్‌లో సీఎం



(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి):అభివద్ధి, సంక్షేమంలో రాజీపడరాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. సోమవారం నీరు-ప్రగతిపై సీఎం, సీఎస్ పునేఠా టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నాలుగున్నరేళ్లుగా అద్భుతమైన ఫలితాలు సాధించామని, ప్రజాదరణ పథకాలపై సానుకూలత పెంచాలని అధికారులకు సూచించారు. చిన్న పొరపాటు జరిగినా చేసిన మంచి పోతుందని చెప్పారు. కేంద్రం వైఫల్యాలతో రాష్ట్రానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, నరేగా, పోలవరానికి నిధుల విడుదలలో తీవ్రజాప్యం నెలకొందని వ్యాఖ్యానించారు. అభివ ద్ధి, సంక్షేమానికి అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయని, అయినా రాజీపడకుండా ముందుకు పోతున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. 9వ తేదీన 4లక్షల గహప్రవేశాలు విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. పెన్షన్ల పెంపు, పసువు-కుంకుమ 2కు అపూర్వ ప్రజాదరణ లభించిందని చెప్పారు. రెండురోజుల్లో 24 లక్షల మందికి పెన్షన్ల పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారు. 8వ తేదీ వరకు పెన్షన్ల పంపిణి జరుగుతుందన్నారు. పెన్షన్ల పండుగ విజయవంతం చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. చెక్కుల మార్పిడీలో బ్యాంకర్లు సహకరించాలని సీఎం కోరారు. ఆర్థిక శాఖ రూ.4,100 కోట్లు విడుదల చేసిందని, బ్యాంకుల్లో రూ.2350 కోట్లు డిపాజిట్ చేశామని చెప్పారు. నగదు చెల్లింపులో మహిళలను ఇబ్బందులు పెట్టకూడదని బాబు అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. జొన్న, మొక్కజొన్న రైతులకు చెల్లింపులు జరపాలన్నారు. ధాన్యం సేకరణ ముమ్మరం చేయాలని తెలిపారు. రైతులను మోసగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హెచ్చరించారు. మిక్సింగ్ ప్లాంట్లపై నిఘా ముమ్మరం చేయాలన్నారు. గత ఏడాదికన్నా రిజర్వాయర్లలో నీటి మట్టం 6 శాతం తక్కువగా ఉందని, సమర్థ నీటి నిర్వహణ జరపాలని అధికారులను సీఎం చంద్రాబు ఆదేశించారు. రబీ సీజన్‌లో 87 శాతం మ్రామే సాగు జరిగిందని, దిగుబడి తగ్గకుండా శ్రద్ధపెట్టాలని సూచించారు. కరవు మండలాల్లో ఉపాధి పనులు ముమ్మరం చేయాలన్నారు. 'రాబోయే ఎన్నికలు మనందరికి ఫైనల్ పరీక్షలు, ఐదేళ్ల మన క షికి ఈ పరీక్షా ఫలితాలే గీటురాయి' అని చెప్పుకొచ్చారు. సుప్రీం న్యాయమూర్తుల ప్రశంసలు తాము చేసిన క షికి గుర్తింపు అని, ఇదే స్ఫూర్తితో రాబోయే 6 నెలలు పనిచేయాలని అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

పోలవరం పనులు 65.04 శాతం పూర్తి : సీఎం



(వెలగవూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :పోలవరం ప్రాజెక్టు పనులు 65.04 శాతం పూర్తి అయ్యాయని ముఖ్యమంత్రి చంద్ర బాబు తెలిపారు. సోమవారం పోలవరం పనుల ప్రగతిపై సీఎం సమీక్ష నిర్వహించారు. పోలవరం పనులు అనుకున్న వేగాన్ని అందుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టు పూర్తికా వొచ్చిన నేపథ్యంలో మరింత వేగంగా పనులు ముమ్మరం కావాలన్నారు. ఏప్రిల్ నెలాఖరు లోవు డ్యామ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. రోజువారీ పనుల లక్ష్యాన్ని నిర్ణయించాలని, లక్ష్యాన్ని అందుకోవాల న్నారు. ఎర్త్ వర్క్, కాంక్రీట్ పనులు ముమ్మరం చేయాలని సూచించారు. ఎడమ, కుడి కాలువ పనులు వేగం పుంజుకోవాలని అధికారులకు చంద్రబాబు తెలియజేశారు.

వైసీపీ సైకో పార్టీసీఎం:బీజేపీయేతర పక్షాలు ఈవీఎంలపై ఇవాళ ఈసీకి ఫిర్యాదు చేయాలని ముందుగా నిర్ణయించాయని, ఇది తెలిసి వైసీపీ అధినేత జగన్ హడావుడిగా దిల్లీ వెళ్ళారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. మోదీ కనుసన్నల్లో జగన్ ఈసీని కలిసి ఏదో ఫిర్యాదు అని నాటకమాడుతున్నారని దుయ్యబట్టారు. వైసీపీ సైకో పార్టీగా మారిందని మండిపడ్డారు. వచ్చే పరిశ్రమలను అడ్డుకుంటూ, పెట్టుబడులు రాకుండా కుట్రలు చేస్తున్నారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలు కష్టాల్లో ఉండాలన్నదే సైకో వైసీపీ ధోరణి అని విమర్శించారు.

అభివృద్ధి కార్యక్రమాలే నా పనితీరుకు నిదర్శనం

● వివిధ డివిజన్లలో పసుపు కుంకుమ కానుకలు, పింఛన్ల పంపిణీ కార్యక్రమం ● డ్వాక్రా మహిళలకు 9,400 కోట్ల రూపాయలు, పెన్షనర్లకు 13,000 కోట్లు ఖర్చు ● రాష్ట్రం 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్న సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం : మంత్రి నారాయణ



నెల్లూరు, సూర్య ప్రతినిధి : నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో పసువు కుంకుమ కానుకలు, పింఛన్ల పంపిణి కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. మంత్రి నారాయణ సమక్షంలో చంద్రబాబు చిత్రపటానికి మహిళలు పాలతో అభిషేకం చేశారు. అడగకుండానే వరాలు ఇచ్చే దేవుడు చంద్రబాబు అంటూ మహిళల ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలో అన్ని పండుగలు ఒకేసారి జరుగుతున్నట్టు ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 94 లక్షల మంది డ్వాక్రా మహిళలకు పదివేల రూపాయలు పసువు కుంకుమ కింద అందచేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ డ్వాక్రామహిళలకు 9,400 కోట్ల రూపాయలు, పెన్షనర్లకు 13,000 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో లేకున్నా పేదలు, నిరుపేదలను ఆర్థికంగా అభివద్ధి పరచడం కోసమే ఈ నిర్ణయమన్నారు. రాష్ట్రం 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్న సంక్షేమం, అభివద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. 71 సంవత్సరాలలో ఎన్నడూ జరగనంత అభివద్ధి ఈ నాలుగున్నరేళ్లలో జరిగిందన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు అభివద్ధిని అడ్డుకోవడానికి అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుల పసలేని విమర్శలు నేను పట్టించుకోనన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా విమర్శల్లో వాస్తవాలు లేనవ్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. నగరంలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలే నా పనితీరుకు నిదర్శనమన్నారు. ఎవరెన్ని కవ్వింపు చర్యలకు పాల్పడ్డా, అడ్డంకులు సష్టించినా అభివృద్ధి కార్యక్రమాలు ఆగవన్నారు. నాయనా పులి వచ్చే కథ లాగా ప్రతిపక్షాల మాటల్ని ప్రజలు విశ్వసించడం మానేశారన్నారు.

మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకమైన దృష్టి

నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా స్వర్ణాల చెరువు కట్ట అభివృద్ధి, నెల్లూరు నెక్లస్ రోడ్డు పనులను మంత్రి పరిశీలించారు. నెల్లూరు పట్టణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డు పనులు జరుగు తున్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకమైన దష్టి పెట్టామన్నారు. పట్టణాభివృద్ధి సంస్థలు, స్వచ్ఛ ఆంధ్ర, గ్రీన్ కార్పొరేషన్ల ద్వారా విస్తతంగా పనులు పూర్తి చేశామని తెలిపారు. నెల్లూరు నగరవాసుల ఆటవిడువు కోసం 80 పార్కులతో పాటు నెక్లస్ రోడ్డునూ అభివద్ధి చేస్తున్నామని, ట్యాంక్ బండ్ విస్తరణ, బలోపేతం పనులు పూర్తి అయినట్లు చెప్పారు. కాంక్రీటు, గ్రీనరీ పనులు మొదలవుతున్నాయన్నారు. ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద 200 మీటర్ల ఘాట్ పనులు దాదావు పూర్తి అయ్యాయన్నారు. నెక్లెస్ రోడ్డుపై ధ్యాన మందిరం, ఫుడ్ కోర్ట్, వాకింగ్ ట్రాక్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నెల్లూరు ట్యాంక్ బండ్ నెల్లూరు జిల్లా వాసులందరికీ గొప్ప విహారస్థలంగా మారుతుందని మంత్రి నారాయణ తెలిపారు.

సీఎంకు కళింగల కృతజ్ఞతలు



కాకినాడ, సూర్య ప్రతినిధి : కళింగలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు 7తేదీన విజయవాడవెళ్లి కృతజ్ఞతలు తెలియజేస్తామని జిల్లా కళింగల సంఘ అధ్యక్షుడు దక్షిణామూర్తి తెలిపారు. కాకినాడలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో కళింగ సంఘ పెద్దలు ఆంజనేయులు, సనపల ధనరాజు పాల్గొన్నారు. బీసీ సంక్షేమశాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ సనపల ధనరాజు మాట్లాడుతూ ఇటీవల రాజ మహేంద్రవరంలో నిర్వహించిన బీసీలగర్జనలో కళింగలకు ప్రత్యేకంగా శాఖ కావాలని కోరామని దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి స్పష్టమైన హామీ ఇవ్వడమేకాక జీవో కూడా విడుదల చేశారన్నారు.

మోడీ ప్రభుత్వ వైఫల్యానికి ఇది పరాకాష్ట :

కేంద్రంలో మోదీ పాలనపై ఆర్థిక మంత్రి యనమల రామకష్ణుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీబీఐతో రాష్ట్ర ప్రభు త్వంపై దాడులు గర్హనీయమన్నారు. సీఎం రాజ్యాంగ పరిరక్షణ దీక్ష చేసే దుస్థితి తెచ్చారని మండిపడ్డారు. ప్రధాని మోడీ ప్రభుత్వ వైఫల్యానికి ఇది పరా కాష్టన్నారు. బీజేపీయేతర రాష్ట్రాలపై మోడీ కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారని విమర్శించారు. మోడీకి ఓటమి భ యం పట్టు కుందన్నారు. రాష్ట్రాలపై కేంద్రం పెత్తనాన్ని సహించేదిలేదని స్పష్టం చేశారు.

చంద్రన్నకు మళ్లీ పట్టం కడుదాం

● చంద్రబాబుతోనే నవ్యాంధ్ర అభివృద్ధి ● దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ● పార్టీలకు అతీతంగా అర్హులైనవారందరికి సంక్షేమ ఫలాలు ● లబ్ధిదారులకు పెన్షన్లు, చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు



దొనకొండ, కురిచేడు మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలో మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ శిద్ధా రాఘవరావు అన్నారు. సోమవారం దర్శి నియోజకవర్గ పరిధిలోని, పీ్వవ్విగోూవి, వెంకటాచలం పల్లి, బొధనముపాడు గ్రామాల్లో పసువు కుంకుమ క్రింద 10 వేల పంపిణీ, వద్దులకు పెంచిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర అటవీశాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలను ఆదుకోవాలని పేదరికంపై గెలువు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 95 లక్షల మంది మహిళలకు పసువు కుంకమ పథకాన్ని, 54 లక్షల మందికి పెంచిన పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు పసువు కుంకుమ క్రింద ఇచ్చిన 10 వేల రూపాయలు పూర్తిగా ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఏవ్వరు తిరిగి చెల్లిచవలసిన ఆవసరము లేదన్నారు. దర్శి నియోజకవర్గ పరిధిలో 3 వేల కోట్ల రూపాయలతో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. దర్శిలో 18 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూలును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దర్శిలో 3 కోట్ల రూపాయలతో పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అభివద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు ప్రభత్వానికి మద్దతు ఇవ్వాలని ఆయన చెప్పారు. రాష్ట్రం అభివద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించాలని ఆయన కోరారు. దర్శిలో తనను తిరిగి ఎమ్మెల్యేగా



అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వెంకటాచలం పల్లి గ్రామంలో 4 చెరువులు ఉన్నాయి వాటిమీద ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కురిచేడు నుండి దర్శి వరకు 17 కోట్ల రూపాయల తో ఆర్.బి రోడ్డును డబల్ రోడ్డు గా నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. బొధనము పాడు లో ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి త్రాగు, సాగునీరు కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. భోధనముపాడులో ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి వరకు మీ పిల్లలు చదువుకొనే విధంగా 35 లక్షల రూపాయల తో ఏర్పాట్లు చేశామన్నారు.

కురిచేడు మండల సమాఖ్యకు, 715 సంఘాల కు6కోట్ల 84 లక్షల 600రూపాయల చెక్కును మంత్రి పంపిణీ చేశారు. 42 మందికిఎస్.సి పిల్లలకు 40 వేలరూపాయల వంతున 16 లక్షల రూపాయలు పెళ్ళికానుకలను మంత్రి పంపిణీ చేశ్ధాఒవి. ఈ సందర్భంగా మహిళలు కు పసువు కుంకుమ క్రింద చెక్కులను పంపిణీ చేశారు. వ ద్ధులకు పెంచిన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారవుశెట్టి పాపారావు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సూరే చిన్న సుబ్బారావు, ఎ. కష్ణయ్య ఎంపీటీసీ, గడ్డం బాలయ్య,కిలారీ కొండయ్య, తురుపతియ్య, కోటిలింయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వరికుటి వెంకటేశ్వర్లు,శిద్దా బాలాజీ,సోసైటి అధ్యక్షుడు కె..నాగిరెడ్డి, ఎస్.సి సెల్ అధ్యక్షుడు ఇజ్రాయెల్, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, దర్శి నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి.రవి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ వెంకటేశ్వర రావు,డ్వాక్రా మహిళలకు తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్న వైసీపీ

మంత్రి యనమల



అమరావతి, సూర్య ప్రతినిధి : ఓటమి భయంతోనే వైసీపీ ఘర్షణ వాతావరణం సష్టిస్తోందని మంత్రి యనమల రామకష్ణుడు దుయ్యబట్టారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ పసువు-కుంకుమ చెక్కులు చెల్లవని దుష్ప్రచారం చేస్తున్నారని మండపడ్డారు. చెల్లకపోవడానికి ఇది జగన్ దొంగ సొమ్ము కాదని మంత్రి యనమల వ్యాఖ్యానించారు. పేదలకు ప్రభుత్వం ఇచ్చే కానుకలని తెలిపారు. బ్యాంకుల్లో రూ. 2,350కోట్లు డిపాజిట్ చేశామని, ఇప్పటికే ఆర్థిక శాఖ రూ.4,100కోట్లు విడుదల చేసిందని చెప్పారు. నిర్దేశిత తేదీల్లో ప్రతి మహిళకు నగదు అందుతుందని ఆయన స్పష్టం చేశారు. జగన్ మోసగాళ్లకే మోసగాడని, వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు.

ఏ హామీనీ కేంద్రం నెరవేర్చలేదు



ఎంపీ రామ్మోహన్


న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : హామీల సాధనకు తమ పోరాటం కొనసాగిస్తామని ఎంపీ రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో సభలు పెట్టి ప్రజలను మోసం చేయాలని అమిత్‌షా చూస్తున్నారని మండిపడ్డారు. విభజన చట్టంలోని ఏ హామీని కేంద్రం నెరవేర్చలేదని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు రావాల్సిన రైల్వేజోన్ ఇవ్వలేదని, యూనివర్సిటీల కోసం భూములు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. ఒకే కులానికి చెందిన డీఎస్పీలను ఎక్కడ నియమించారో జగన్ చెప్పాలని మరో ఎంపీ మురళీమోహన్ ప్రశ్నించారు. చంద్రబాబు నిజాయితీగా సంక్షేమ పథకాలు చేపట్టారని ఆయన అన్నారు.

విద్యుత్ పొదుపుకై సెన్సార్లు ఏర్పాటు

● గృహ, వాణిజ్య తదితర భవనాలన్నిటిలోను విద్యుత్ పొదుపునకు అవసరమైన చర్యలు ● ఇకపై నిర్మించే అన్ని భవనాలను గ్రీన్ భవనాలుగా నిర్మించేందుకు చర్యలు ● కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ



ట్రాక్టర్ టాక్స్ రద్దు చేసినందుకు ఉండవల్లి ప్రజావేదిక వద్ద మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి కృతజ్ఞతలు తెలిపిన తుళ్లూరు, తాడేపల్లి ట్రాక్టర్ డ్రైవర్లు. ఈ సందర్భంగా డ్రైవర్ల సాధికార సంస్థ ఏర్పాటుచేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తామన్న ముఖ్యమంత్రి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ విధానాల మార్పులను పరిశీలిస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు
వెలగపూడి సచివాలయప్రతినిధి :



ఉండవల్లి ప్రజావేదికలో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి పత్రం సమర్పించిన క్షత్రియ కార్పొరేషన్ సాధన సమితి సభ్యులు
వెలగపూడి సచివాలయప్రతినిధి :

అమరావతి, సూర్యప్రధానప్రతినిధి :రాష్ట్రంలోని సచివాలయం మొదలు గ్రామ పంచాయితీ స్థాయి వరకు గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సహా ఇతర గృహ,వాణిజ్య తదితర భవనాలన్నిటిలోను విద్యుత్ పొదుపునకు అవసమరైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర వునేఠ అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం అమరావతి సచివాలయం లో జరిగిన ఎపి ఎనర్జీ కన్సర్వేషన్ మిషన్ 8వ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మరియు 5వ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవసరమైనవుడు మాత్రమే విద్యుత్తును వినియోగించేలా సచివాలయం మొదలు గ్రామ స్థాయి కార్యాలయాలు,ఇతర వాణిజ్య ప్రాంతాలు,గృాఎహాలు తదితర అన్ని భవనాల్లోను దశల వారిగా సెన్సార్లు ఏర్పాటు విద్యుత్ ను పొదువు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇకపై నిర్మించే అన్ని భవనాలును గ్రీన్ భవనాలుగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

నేడు విద్యుత్ దీపాలు లేదా ఎసిలు వంటివి అవసరం ఉన్నా లేకున్నా వాడడం వల్ల విద్యుత్ దుర్వినియోగం అవుతోందని అలాంటి పరిస్థితులను అధికమించేందుక ప్రతి కార్యాలయంలో అవసమైనవుడు మాత్రమే వాటిని వినియోగించుకునేందుకు వీలుగా సెన్సార్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందుకు గాను వెంటనే తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని దశల వారీగా ఆప్రణాళికను అమలుచేయడం ద్వారా పెద్దఎత్తున విద్యుత్ ను పొదువు చేసేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

ప్రతి కార్యాలయంలోను విద్యుత్ పొదువు తప్పనిసరని అన్ని కార్యాలయాలకు ఉత్తర్వులు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ అనిల్ చంద్ర వునేఠ ఆదేశించారు. ఇప్పటికే ఉన్న భవనాల్లో చిన్న చిన్న చర్యలు తీసుకోవడం ద్వారా విద్యుత్ పొదువునకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించి ఆమేరకు విద్యుత్ పొదువు చేసేలా చూడాలని చెప్పారు.




ఈవిధమైన చర్యలను ప్రారంభిస్తే నాలుగైదు మాసాల్లో ఆశించిన ఫలితాలు వచ్చి పెద్దఎత్తున విద్యుత్ పొదువు అయ్యేందుకు వీలుంటుందని తెలిపారు. విద్యుత్ పొదువులో ఎనర్జీ కన్సర్వేషణ్ బిల్డింగ్ కోడ్(ఇసిబిసి)దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు.

ఈసమావేశంలో ఇంధన మరియు ఐఅండ్ఐ శాఖల ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక,గృాఎహ,వ్యవసాయ రంగాలతో పాటు వీధీ దీపాల ద్వారా 7వేల 857కోట్ల రూ.లు విలువైన 13వేల 408 మిలియన్ యూనిట్లు ఎనర్జీ పొదువు చేసేందుకు అవకాశాలున్నాయని తెలిపారు. ఈచర్యల్లో భాగంగానే రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీల్లో 6లక్షల 21వేలు,7వేల 911 గ్రామ పంచాయితీల్లో 17లక్షల 25వేల ఎల్ఇడి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మున్సిపాలిటీలు,గ్రామ పంచాయితీల్లో ఎల్ఇడి దీపాలను ఏర్పాటు చేయడం వల్ల 133 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను పొదువు చేసేందుకు అవకాశం కలిగిందన్నారు.

ఈసమావేశంలో విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్,ఎపి ఎస్పిడిసిఎల్ సిఎండి యంయం నాయక్,ఎపిఇపిడిసిఎల్ సిఎండి హెచ్ వై దొర,నెడ్ క్యాప్ విసి అండ్ ఎండి కమలాకర్ బాబు,ఎపి ఎనర్జీకన్సర్వేషన్ మిషన్ సిఇఓ ఎ.చంద్రశేఖర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా ప్రతినిధి రాజ్ కిరణ్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

13న ఒంగోలుకు జగన్



ఒంగోలు, సూర్య ప్రతినిధి : ప్రతిపక్ష నాయకుడు, వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి ఈ నెల 13న ఒంగోలు రానున్నారు. ఈ సందర్భంగా వైసీపీ బూత్ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం కానున్నారు. అనంతరం కొందరు తటస్థ వాదులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈమేరకు సమాచారం అందడంతో ఏర్పాట్లపై ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, మాజీ మంత్రి బాలినేని దష్టి సారించారు. సమర శంఖారావం పేరుతో రాష్ట్రంలో పర్యటనకు జగన్ ఈనెల 6న చిత్తూరు జిల్లా నుంచి శ్రీకారం పలకనున్నారు. ఆ తర్వాత మరో 3 జిల్లాల పర్యటన అనంతరం 13న ఒంగోలులో జరిగే శంఖారావం కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. అందిన సమాచారం మేరకు ఆయన ఇక్కడ రెండు కార్యక్రమాలలో పాల్గొంటారు. పార్టీపరంగా జిల్లా మొత్తంగా ఉన్న బూత్ కమిటీ కన్వీనర్లు ఇతర కమిటీ సభ్యులనుద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. ాటస్థవాదులతో భేటీ అవుతారు. ఈ భేటీ 13వ తేదీ ఉదయం ఉంటుందని సమాచారం. ఆయా వర్గాల ప్రజలపై ప్రభావితం చూపే తటస్థ వాదులను గుర్తించి ఆ సమావేశానికి ఆహ్వానించే అవకాశం ఉన్నట్లు తెలి సింది. అందులోనూ వైసీపీకి సన్నిహితంగా ఉండే వారిని పిలవాలని భావిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి పార్టీకి చెందిన బూత్ కమిటీలు ఇతర కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడతారు. ఈ సమావేశం ఏర్పాట్ల గురించి ఆదివారం రాత్రి ఆపార్టీ ఒంగోలు లోక్‌సభ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి స్థానిక నాయకులతో సమావేశమై చర్చించారు. సుమారు 25 వేల మంది బూత్ కమిటీ సభ్యులున్నందుకు సమావేశాన్ని మినీ స్టేడియంలో ఏర్పాటు చేయాలని ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది. లేకుంటే నగరానికి సమీపంలో బహిరంగ ప్రదేశంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది.




శత వసంతాల సంగీత లోగిలి

నేడు మహారాజ సంగీత, నృత్య కళాశాల శతాబ్ది ఉత్సవాలు

రాజులు, రాజరికాలు పోయినా నేటికి వారందించిన వారసత్వ సంపదలు అందుబాటులో ఉన్నాయి. విద్యలనగరంగా భాసిల్లిన విజయనగరం సామ్రాజ్యాన్ని పరిపాలించినగజపతులు స్వాతంత్ర్యానంతరం తమ సంపదలు, వేలాది ఎకరాల భూములు ప్రజలకు ప్రభుత్వానికి అందజేసారు. ఆ క్రమంలోనే తమ ఆవాసాలైన కోటలను విద్యాసంస్థలకు అంకితమిచ్చారు. దాదాపు వందేళ్ల క్రితం రాజుల కాలంలో విజయ నగరంలో ఏర్పాటు చేసిన సంగీత, నృత్య కళాశాల ఆంధ్రావని పేరు నలుదిశలా చాటేలా ఎందరో గాయకులను, సంగీత విద్వాంసులను అందించింది. నేడు శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గత మూడు రోజులుగా ప్రభుత్వం ప్రత్యేక శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోంది. మూడు రోజులపాటు కళాశాల పూర్వ విద్యార్థులతో కీర్తనలు, వయోలిన్, గాత్ర కచేరీలు, సంగీత సమ్మేళనాలతో కళాశాల ప్రాంగణం వీనుల విందు కావటంతో పాటు ప్రముఖులకు సన్మానాలు, సత్కారాలు, పురస్కారాలను అందిస్తోంది. నేడు ఈ వేడుకలకు చివరి రోజు కావటంతో వేలాదిగా అతిథులతో కళాశాల ప్రాంగణం కళకళ లాడనుంది.


పి.సుశీల






నూకల చినసత్యనారాయణ


నేదునూరి కృష్ణమూర్తి


శ్రీమతి ద్వారం మంగతాయారు

వందేళ్ల సంగీత, సాహిత్య సౌరభానికి చిహ్నం... ఎందరో మహా మహులనుతీర్చిదిద్దిన సరస్వతీ నిలయం... విజయనగరానికే తలమానికం.మహారాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల. ఏర్పడి వందేళ్లు అయ్యింది ఈ సందర్భంగా కళాశాలలో ప్రభుత్వం శతాబ్ది ఉత్సవాలను నిర్వహించేందుకు ఏకంగా రెండు కోట్ల రూపాయల నిధులు అందజేయటంతో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించడంతో రూ.1.38 కోట్లతో కళాశాల భవనాన్ని ఆధునీకరించారు. రూ.50 లక్షలతో చేపట్టిన ఓపెన్ ఆడిటోరియం మరింత కళోపేతంగా తీర్చి దిద్దారు.కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళాశాల స్థాపకులు, 4వ విజయరామగజపతిరాజు విగ్రహాన్ని, కచేరీ మందిరాన్ని ఆయన వారసులు, స్థానిక ఎంపి పూసపాటి అశోక్‌గజపతిరాజు ఆవిష్కరించి ఈ ఉత్సవాలను ఆరంభించారు.

కళాశాల చరిత్ర

విజయరామ గజపతిరాజు చేతులమీదుగా నెలకొల్పిన విజయరామ గాన పాఠశాల అంచెలంచెలుగా ఎదిగి అలక్ నారాయణ గజపతిరాజు హయాంలో కళాశాలగా మార్పు చెందింది. దక్షిణ భారతదేశంలోనే తొలి సంగీత, నృత్య కళాశాలగా పేరుగాంచిన ఈ పాఠశాలను కేవలం ఒక అంధ విద్యార్థి కోసం నెల కొల్పారంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఆనాడు పూసపాటి విజయరామ గజపతిరాజు తన స్నేహితుడు చాగంటి గంగ రాజు కుమారుడు చాగంటి జోగరావు కోసం ఈ పాఠశాలను నెలకొల్పారు. జోగారావు పుట్టుకతో అంధుడు కావడంతో ఆయనకు సంగీతం పట్ల మక్కువ ఉండటాన్ని తండ్రి గంగ రాజు గుర్తించి తన స్నేహితుడైన మహారాజు విజయరామరాజును వేడుకోగా అప్పట్లో విజయనగరం కోట వెనుక ప్రాంతంలోని టౌన్‌హాలుగా ఉన్న భవనంలో దీనిని గాన పాఠశాలగా ఆరంభించాలని నిర్ణయించారు. సంగీత పరిజ్ఞానం ఉన్నవారిని చేరదీసి శిక్షణ ఇచ్చేందుకు వీలుగా 1919 ఫిబ్రవరి 5న ఆరంభమైన ఈ సంగీత పాఠశాల కు హరికథా పితామహుడు అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు అధ్యక్షులుగా నియమించారు. అనంతరం వయోలిన్ వాద్యంలో మేటి అయిన పద్మశ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుఈ కళాశాలలో విద్యార్థిగా చేరటానికి రాగా ఆతని ప్రతిభని గమనించిన రాజులు ఆయననే అధ్యక్షులుగా నియమించారు. ఇది ఆయనలోని కళానైపుణ్యానికి నిదర్శనం. అనంతరం ద్వారం నరసింగరావునాయుడు కళాశాల అధ్యక్షులుగా పనిచేశారు. నాటి నుంచి ఈ సంగీత పాఠశాల దినదిన ప్రవర్ధమానం చెందిం విజయరామ గాన పాఠశాల గా పిలవ బడేది. తదుపరి అలక్ నారాయణ గజపతిరాజు హయాంలో ఈ పాఠశాలను కళాశాల స్థాయికి మార్పు చేసారు.

సంగీత ఉద్దండులే ప్రధానాచార్యులు

కళాశాలకు ప్రధానాచార్యులుగా పనిచేసిన ఉద్దండులెందరో ఉన్నారు. హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు ఈ గాన పాఠశాలకు మొట్టమొదటి ప్రిన్సిపల్‌గా1919లో బాధ్యతలు చేపట్టిన ఆయన 1936 వరకు కొనసాగారు. ఆ తరువాత ప్రముఖ వయోలిన్ విద్వాంసులు ప్రొఫెసర్ ద్వారం వెంకటస్వామినాయుడు 1936–1953 వరకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. ఆయన 26 ఏళ్ల ప్రాయంలోనే ఈ కళాశాలకు ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన హయాంలోనే ఈ గాన పాఠశాలను శ్రీ విజయరామ సంగీత – నృత్య కళాశాలగా మార్పు చేశారు. ఆయన 1941లో మద్రాసు మ్యూజిక్ అకాడమీ నుంచి పనిచేసారు.



ఆ తరువాత ద్వారం నరసింగరావు 1953–60 వరకు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. ఆ తరువాత ఆయన కుమారుడు ద్వారం భావనారాయణరావు 1962–73 వరకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి 1977–79 వరకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. ఈయన 1940లో ఇదే కళాశాలలో ద్వారం నరసింగరావు నాయుడు వద్ద వయోలిన్, గాత్రం నేర్చుకున్నారు. ఈయన 54 సంస్థల నుంచి అవార్డులను కైవశం చేసుకున్నారు. ఈయన విజయ నగరంతోపాటు తిరుపతి ఎస్వీ సంగీత కళాశాల, సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల, విజయవాడలోని జి.వి.ఆర్. ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. టి.టి.డి. రూపొందించిన అన్నమాచార్య కీర్తనలకు ఈయన సంగీతాన్ని అందించారు. ఈయన టి.టి.డి. ఆస్థాన్ విద్వాన్‌గాను, కంచికామకోటి పీఠం ఆస్థాన్ విద్వాన్‌గా పనిచేశారు. శ్రీరంగం గోపాలరత్నం 1979–80 వరకు పనిచేశారు. ఈమె కూచిపూడి, యక్షగానం, జవేలి, ఎంకిపాటలులో ప్రసిద్ధి చెందారు. 1992లో రాష్టపత్రి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. ఆ తరువాత ద్వారం దుర్గాప్రసాదరావు 1982–2000 వరకు, పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రీ 2000–2006 వరకు పని చేశారు. ఆ తరువాత బురిడి అనురాధ పరశురాం 2007 నుంచి ఇప్పటి వరకు ప్రిన్సిపల్‌గా కొనసాగుతున్నారు.

అందిస్తున్న కోర్సులు

1953లో ఈ గాన పాఠశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆధీనంలోకి వెళ్ళింది. ఇది ప్రస్తుతం ఎ.పి ప్రభుత్వ సాంస్కృాఎతిక శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖలతో విస్తరిస్తోంది. నేడు ఇక్కడ భరతనాట్యంలో కూడా అనేక మంది శిక్షణ పొందుతున్నారు. ఈ కళాశాలలో వారసత్వంలా ఒకే వంశం నుండి విద్యనేర్చిన వయోలిన్ కళాకారులు ప్రొఫెసర్లుగా పనిచేశారు.

దక్షిణాదిన కర్ణాటక శాస్త్రీయ సంప్రదాయాలను పరిరక్షించే ఈ పాఠశాలలో వీణ, గాత్రం, వయోలిన్, మృదంగం, సన్నాయి, డోలు వాద్యాలలో శిక్షణ ఇచ్చేవారు. అయితే హరికథ కోర్సును నాటినుంచి నేటి వరకూ అవకాశం కల్పించలేదు. హరికథ, ఫ్లూట్ కోర్సులను కళాశాలలో ప్రవేశపెట్టాలని ప్రతి ఏటా వినతులు పంపుతున్నారు. 100 వసంతాలు గడిచినా నాటి సంప్రదాయరీతిలో విద్యార్థులు శిక్షణ పొందిన కళాశాల రాష్ట్రంలో మరెక్కడాలేదు. ఇక్కడి సంగీత, నృత్యవిద్యార్థులకు ఎన్నోఏళ్ళుగా సింహాచలం శ్రీ వరాహ నృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్రంలో ఉచిత భోజన సౌకర్యం నేటికీ కొనసాగుతోంది. దూర ప్రాంతాలనుంచి వచ్చిన విద్యార్థులకు మేలు కలిగిస్తూ ప్రతీ ఏటా వినాయక చవితి సందర్భంగా సంగీతోత్సవాలను అధ్యాపక, విద్యార్థి బృందాలు నిర్వహిస్తున్నాయి. సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ప్రతీఏటా కళాపరిచయం ద్వారా వందలాదిమంది శిక్షణ పొందినవారికి ఈ సంగీత, నృత్యకళాశాలలో ప్రవేశం కల్పిస్తున్నారు. 10 ఏళ్ళు నిండిన వారు ఎవరైనా సంగీత, నృాఎత్యాల్లో విద్యార్థులుగా చేరే అవకాశం ఉంది. ప్రతీ అంశానికి ఒక్కొక్క తరగతి గది ఉంది. తరగతి గదుల్లోనేగాక బయట ప్రాంగణంలో విశాలమైన వృాఎక్షాల నీడన విద్యార్థులు చేసే సాధన వినటానికి ఎందరో ఆసక్తి చూపుతారు. ఈ కళాశాలలో చేరాలనే ఆసక్తి చూపే వారిసంఖ్య ఎక్కువగా వుంటోంది. వారికి వీలైన సమయంలో ఉదయం గాని, సాయంత్రం గాని నేర్చుకునే అవకాశం కల్పించారు.ఒడిషా రాష్ట్రంలోని వారికి, ఇటు ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం వారికి అందుబాటులో వున్న సంగీత కళాశాల ఇదే. దీనిని సంగీత విశ్వ విద్యాలయంగా మార్చాలన్న డిమాండు కూడా ఉంది.

–సత్యగోపాల్, విజయనగరం


ఘంటసాల వెంకటేశ్వరరావు


శ్రీరంగం గోపాలరత్నం


భువనేశ్వర్ మిశ్రో


ఇవటూరు విజయేశ్వరరావు

ఎందరో ప్రముఖులు ఇక్కడి విద్యార్థులే

విజయనగరం మహారాజ ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాలలో ఓనమాలు దిద్దిన ఎందరో మహానుభావులు సంగీత ప్రపంచంలో దేశ, విదేశాల్లో కీర్తి శిఖరాలను అందుకున్నారు. ఈ కళాశాలలో సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి, నూకల చినసత్యనారాయణ, ప్రముఖ గాయకులు ఘంటసాల వేంకటేశ్వరరావు, ప్రముఖ గాయని పి. సుశీల, ప్రముఖ దర్శకులు సాలూరు రాజేశ్వరరావు, బి.ఎ. నారాయణ, పవన్, సంతోష్, సాయికుమార్ వంటి వారెందరో ఈ కళాశాలలో విద్య నేర్చుకుని దేశ విదేశాల్లో విజయనగరం ఖ్యాతిని ఇనుమడింపచేసారు. ఈ కళాశాల ఎందరో సినీ సంగీత దర్శకులను, గాయకులకు బతుకునిచ్చింది. సినీ సంగీత సామ్రాజ్యాన్ని ఏలిన ఘంటసాల వెంకటేశ్వరరావు, గాన సరస్వతి పులపాక సుశీల (పి. సుశీల)వంటి ఉద్ధండులు ఈ కళాశాలలో సంగీత విద్య అభ్యసించిన వారే. ద్వారం వెంకటస్వామినాయుడు వద్ద శిష్యరికం చేసిన సుశీల 1950 నుంచి 1990 వరకు ఆరు దశాబ్దాలపాటు తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాలం, బెంగాలీ, ఒడిషా, సంస్కృతం, తులు, బడగ, సింహళీ భాషలలో 50వేలకు పైగా గీతాలను ఆలపించారు. 2004లో కన్నడ ప్రభుత్వంచే గాన సరస్వతి అవార్డు, 2008లో భారత్ ప్రభుత్వంచే పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. ప్రముఖ కర్ణాటక విద్వాంసులు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నూకల చిన సత్య నారాయణ వంటి వారెందరో ఇక్కడ విద్యాభ్యాసం చేసిన వారే. శ్రీరంగం గోపాలరత్నం అలాగే ఒడిషా రాష్ట్రంలో పలు చలన చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించిన భువనేశ్వర్ మిశ్రో ఇక్కడి నుంచి వచ్చినవారే.













రాజశేఖరా నీపై మోజు తీరలేదురా





డా.రాజశేఖర్ హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో శివానీ శివాత్మిక సమర్పణలో హ్యాపీ మూవీస్ బ్యానర్‌లో సి.కల్యాణ్ నిర్మిస్తోన్న చిత్రం కల్కి. ఈ సినిమా టీజర్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు.

నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ.. గరుడవేగ హిట్ తర్వాత మరో డిఫరెంట్ కథాంశంతో రాజశేఖర్ చేస్తోన్న చిత్రమిది. 70 శాతం చిత్రీకరణ పూర్తయ్యింది. మార్చి, ఏప్రిల్‌లో మిగిలిన షూటింగ్ పూర్తి చేస్తాం. 1980 బ్యాక్‌డ్రాప్‌లో సాగే చిత్రం ఇది. శేషూ తర్వాత రాజశేఖర్‌తో నేను చేస్తోన్న సినిమా ఇది. కర్ణాటక, తమిళనాడులో ఓ షెడ్యూల్, హైదరాబాద్‌లో ఓ షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నాం. దాంతో షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. అన్నారు.

డా.రాజశేఖర్ మాట్లాడుతూ.. గరుడవేగ తర్వాత ఆరు నెలలు పాటు మంచి కథ కోసం వెయిట్ చేశాం. ఆ సమయంలో ప్రశాంత్ వర్మ చెప్పిన కథే ఇది. గరుడవేగ తర్వాత సి.కల్యాణ్ బ్యానర్‌లో సినిమా చేయడం హ్యాపీ. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ నుండి కొత్త విషయాలు నేర్చుకుంటున్నాను. గరుడవేగ సమయంలో ఎంత కొత్తగా ఫీలయ్యానో.. ఈ సినిమా విషయంలో కూడా అంతే కొత్తగా ఫీలవుతున్నాను. సినిమా గురించి ఇప్పుడేం మాట్లాడను. సినిమా విడుదలైన తర్వాత మాట్లాడుతాను.. అన్నారు.

ప్రశాంత్‌వర్మ మాట్లాడుతూ.. అ! కంటే ముందే ఈ సినిమా చేయాల్సింది. కొంచెం ఆలస్యమైంది. కల్కి అనేది పెద్ద టైటిల్. ఓ బాధ్యతగా, గౌరవంగా భావించి చేస్తున్న సినిమా. రాజశేఖర్‌గారితో మళ్లీ సినిమా చేయాలనుంది. కమర్షియల్ ఫార్మట్‌లో ఇదొక డిఫరెంట్ సినిమాగా ఉంటుంది. దీనికి ఫ్రాంచైజీ కూడా చేయాలనుకుంటున్నాం. ఆ కోవలో కల్కి2 చేస్తున్నాం. నెక్ట్స్ రాజశేఖర్‌గారి పుట్టినరోజుకి కల్కి2 కూడా చేస్తాం. ఇందులో రాజశేఖర్‌గారు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా కూడా కనపడతారు. ఆయన ఓన్ బాడీలాంగ్వేజ్ కూడా ఈ సినిమాలో చూపిస్తాం. సీరియస్‌నెస్‌తో పాటు కామెడీ కూడా ఉంటుంది. అన్ని వర్గాలను ఆకట్టుకునే సినిమా అవుతుంది.. అన్నారు.

జీవిత మాట్లాడుతూ.. గరుడవేగకు చాలా మంచి పేరు వచ్చింది. బాహుబలితో పాటు చాలా మంది గరుడవేగ గురించి కూడా మాట్లాడుకున్నారు. ప్రస్తుతం సినిమాలు తీయడం కష్టమైన తరుణంలో ఇంత భారీ బడ్జెట్ సినిమా ఎలా చేయాలని ఆలోచించాం. ఆ సమయంలో కల్యాణ్‌గారు ముందుకు వచ్చి సపోర్ట్ అందిస్తున్నారు. మే నెలలో సినిమాను విడుదల చేద్దామనుకుంటున్నాం.. అన్నారు!!

బ్రతకడానికి మిత్రులే కాదు
శత్రువులూ అవసరమే అని చెప్పే సీమరాజా


సాయిక్రిష్ణా పెండ్యాల

శివకార్తికేయన్ సమంత, కీర్తి సురేష్ కాంబినేషన్‌లో పొన్ను రామ్ దర్శకుడిగా తమిళంలో రూపొందిన చిత్రం సీమ రాజా. రీసెంట్‌గా తమిళంలో విడుదలైన ఈ చిత్రం సూపర్ హిట్ అయి మంచి కలెక్షన్స్‌ను రాబట్టింది. అదే చిత్రాన్ని సాయికృష్ణా ఫిలిమ్స్ పతాకంపై సాయిక్రిష్ణా పెండ్యాల తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 8న విడుదలవుతున్న సందర్భంగా నిర్మాత సాయిక్రిష్ణా పెండ్యాల చిత్ర విశేషాలను వెల్లడించారు..

'18 సంవత్సరాలుగా ఇండస్ట్రీలో వుంటూ అసిస్టెంట్ డైరెక్టర్‌గా, ప్రొడక్షన్ మేనేజర్‌గా వర్క్ చేశాను. డిస్ట్రిబ్యూటర్‌గా 300 సినిమాలను పంపిణీ చేశాను. ఇప్పుడు నిర్మాతగా దండుపాళ్యం-3, అర్జున్ కురుక్షేత్రం, మారీ-2 చిత్రాలు ప్రేక్షకులకు అందించాను. ఇప్పుడు మా బ్యానర్లో వస్తోన్న 4వ సినిమా సీమ రాజా. ఈ చిత్రం తమిళంలో పెద్ద హిట్ అయ్యింది. తెలుగులో కూడా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకముంది. రెమో చిత్రం ద్వారా హీరోగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన శివకార్తికేయన్ ఈ చిత్రంలో హీరోగా నటించాడు. అతనితో తమిళంలో మూడు బ్లాక్‌బస్టర్ సినిమాలను రూపొందించిన డైరెక్టర్ పొన్నురామ్ సీమ రాజా చిత్రానికి దర్శకత్వం వహించారు. మనిషి బ్రతకాలంటే మిత్రుడు ఎంత ముఖ్యమో.. శత్రువు కూడా అంతే ముఖ్యమని చెప్పే డైలాగ్ నన్ను బాగా ఇంప్రెస్ చేసింది. అలాగే అల్లరి చిల్లరగా తిరిగే ఓ రాజు కొడుకు చివరకు అసలు సిసలైన రాజులు ఎలా వుంటారు? వారి గాంభీర్యం, ఔన్నత్యం ఎలా ఉంటుందో తెలుసుకొని చివరికి రాజులా పరిపాలన ఎలా సాగించాడు అనేది చిత్ర కథ. ఇందులో శివకార్తికేయన్ రాజుగా, సమంత టీచర్‌గా, కీర్తి సురేష్ యువరాణిగా నటించారు. సిమ్రాన్ విలన్‌గా నట విశ్వరూపం చూపించింది. చంద్రబోస్, వెన్నెలకంటి పాటలు రాశారు. ఆడియోకి వన్ మిలియన్ వ్యూస్ వచ్చాయి... అన్నారు!!

ఆద్యంతం ఆకట్టుకుంటున్నాడు



అక్కడొకడుంటాడు చిత్రానికి చక్కటి ప్రేక్షకాదరణ లభిస్తోందని ఆ చిత్ర బృందం వెల్లడించింది. శివ కంఠంనేని టైటిల్ పాత్రలో రామ్ కార్తీక్, శివహరీష్, అలేఖ్య, రసజ్ఞదీపిక హీరోహీరోయిన్లుగా శ్రీపాద విశ్వక్ దర్శకత్వంలో లైట్ హౌస్ సినీమ్యాజిక్ పతాకంపై కె.శివశంకరరావు, రావుల వెంకటేశ్వరరావు నిర్మించిన ఈ చిత్రం ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిలిం చాంబర్‌లో జరిగిన సక్సెస్ మీట్లో టైటిల్ పాత్రదారి శివ కంఠంనేని మాట్లాడుతూ.. ఈ చిత్రానికి రివ్యూస్ చాలా బాగా రావడం మా అందరికీ ఆనందాన్ని కలిగిస్తోంది. చిన్న సినిమా, పెద్ద సినిమా అని కాదు బావున్న సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. చిత్రం విడుదలైన మొదటి రెండు రోజులు కలెక్షన్లు సాధారణంగా ఉన్నా మౌత్ టాక్‌తో కలెక్షన్లు బాగా పెరిగాయి.. అన్నారు!!

మరో సినిమాకి మాటిచ్చిన మహర్షి



మహేష్ బాబు 25వ చిత్రం 'మహర్షి' ఏప్రిల్ లో విడుదల కాబోతుంది. వంశీ పైడిపల్లి డైరెక్షన్లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు, అశ్వినీదత్, ప్రసాద్.వి.పొట్లూరి సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేష్ బాబు సిల్వర్ జూబ్లీ మూవీ కావడంతో ఈ చిత్రంపై అంచనాలు బానే ఉన్నాయి. మార్చి మొదటి వారంలో ఈ చిత్రం షూటింగ్ పూర్తి కానుంది. ఆ వెంటనే తన 26 వ చిత్రాన్ని సుకుమార్ డైరెక్షన్లో మొదలు పెట్టడానికి మహేష్ రెడీ అవుతున్నారు. 'మైత్రి మూవీ మేకర్స్' నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబందించిన ప్రీ ప్రొడక్షన్ పనులు చకా చకా జరిగిపోతున్నాయి.

తాజా సమాచారం మేరకు అనిల్ రావిపూడితో కూడా ఓ చిత్రాన్ని చేయడానికి మహేష్ రెడీ అవుతున్నాడట. ఇటీవల అనిల్ రావిపూడి మహేష్‌ను కలిసి కథను వినిపించడం .. దేనికి మహేష్ కూడా ఓకే చెప్పేయడం జరిగిపోయాయని టాక్ వినిపిస్తుంది. మహేష్ బాబు సొంత బ్యానర్లో ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నట్టు తెలుస్తుంది. దీనికి అనిల్ సుంకర నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించబోతున్నాడట!!

సురవరంవారి వారసుడు



నిఖిల్, లావణ్య త్రిపాఠి జంటగా నటిస్తున్న చిత్రం అర్జున్ సురవరం. ఈ చిత్రానికి ముందుగా ముద్ర టైటిల్ ఖరారు చేసినా.. ఇప్పుడు ఆ టైటిల్‌ను అర్జున్ సురవరంగా మార్చారు. ఇందులో జర్నలిస్ట్‌గా నటిస్తున్నారు నిఖిల్. టిఎన్ సంతోష్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. స్యామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు. వెన్నెల కిషోర్, పోసాని, నాగినీడు, ప్రగతి, సత్య, తరుణ్ అరోరా, రాజా రవీంద్ర సహాయ పాత్రల్లో నటిస్తున్నారు. ఔరా సినిమాస్ పివిటి, మూవీ డైనమిక్స్ ఎల్ఎల్పి బ్యానర్స్‌పై కావ్య వేణుగోపాల్, రాజు కుమార్ నిర్మిస్తున్నారు. బి మధు అర్జున్ సురవరం చిత్రాన్ని సమర్పిస్తున్నారు!!

సచిన్ జోషిని సరికొత్తగా చూపించే అమావాస్య



సచిన్ జోషి హీరోగా వైకింగ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ బేనర్‌పై '1920 ఈవిల్ రిటర్న్స్', 'రాగిని యంయంఎస్-2, 'అలోన్' లాంటి సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు భూషన్ పటేల్ దర్శకత్వంలో రైనా సచిన్‌జోషి, దీపెన్‌ఆమిన్ నిర్మాణంలో నర్గిస్ ఫక్రి హీరోయిన్‌గా నటిస్తున్న హారర్ చిత్రం 'అమావాస్య. ఈ సినిమా ఫిబ్రవరి 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ గ్రాండ్ ప్రీ రిలీజ్ ఏర్పాటు చేశారు. ప్రముఖ నిర్మాత సి కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొని బిగ్ ఆడియోసీడీని విడుదల చేశారు.హీరో సచిన్ జోషి మాట్లాడుతూ.. తెలుగులో హారర్ చిత్రాలకు మంచి ఆదరణ దొరుకుతున్న సమయంలో మంచి కాన్సెప్ట్‌తో సినిమా చేయడం ఆనందంగా ఉంది. ప్రస్తుతం ఉన్న లెటెస్ట్ టెక్నాలజీ వి.ఎఫ్.ఎక్స్ వర్క్‌ను ఉపయోగించాం. హారర్ స్పెషలిస్ట్ డైరెక్టర్ భూషణ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. హాలీవుడ్ స్థాయిలో ఈ చిత్రాన్ని చేశాం.. అన్నారు. దర్శకుడు భూషణ్ పటేల్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో కథతో పాటు వి.ఎఫ్.ఎక్స్‌కు చాలా ప్రాధాన్యముంది. ఇప్పటి వరకూ ఉపయోగించని సాంకేతికతను ఇందులో ఉపయోగించాం. బెస్ట్ వి.ఎఫ్.ఎక్స్ టెక్నీషియన్స్ ఈ సినిమాకు పనిచేశారు. దీనికి ఆసక్తికరమైన కథ కూడా తోడైంది. క్లైమాక్స్ అందరినీ ఆశ్చర్యపరిచేలా ఉంటుంది.. అన్నారు!!

చెడ్డీగ్యాంగ్ మాట పెడచెవిని పెడితే?



కనగాల రమేష్ చౌదరి దర్శకత్వంలో రాజ్ ప్రొడక్షన్స్ ఇంటర్నేషనల్ పతాకంపై విక్కీరాజ్ నిర్మిస్తున్న చిత్రం 'చెడ్డీ గ్యాంగ్'. శ్రీనివాసరెడ్డి ముఖ్యపాత్రలో నటించగా అమర్, ప్రదీప్‌వర్మ, ఉదయ్, అభి, సి.టి., ఖాదర్, లక్ష్మి, శృతి, కావ్య, దేవి, వీణ, జాస్మిన్ ఇతర పాత్రలు పోషించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా టీజర్ విడుదల కార్యక్రమం ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది.

ముఖ్య అతిథిగా శివాజీరాజా, పద్మాలయ మల్లయ్య హాజరయ్యారు.

దర్శకుడు రమేష్ చౌదరి మాట్లాడుతూ.. పదిమంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కేరళ అడవులకు టూర్‌కు వెళ్లి అక్కడి కోయవారి నిబంధనలను అతిక్రమించి ఇరుక్కుపోతారు. అక్కడి నుంచి వాళ్లు ఎలా బయటపడ్డారనేదే ఈ చిత్ర కథాంశం.. అన్నారు.

నిర్మాత విక్కీరాజ్ మాట్లాడుతూ.. కేరళలోని ఎర్నాకుళం, ఇరిట్టి అడవులు, హైదరాబాద్‌లోని సారధి స్టూడియో, రామోజీ ఫిల్మ్‌సిటీ, మలేషియాలో ఈ సినిమాను తెరకెక్కించాం. బాలీవుడ్ బ్యూటీ స్నేహా కపూర్ చేసిన ఐటమ్ సాంగ్ యువతను ఆకట్టుకుంటుంది.. అన్నారు!!

పెళ్లానికి ప్రేమలేఖ
భార్యను బుట్టలో వేసుకోవడం ఎలా?



ప్రేమకథకు పెళ్లితో శుభం కార్డు పడడం సినిమాల్లోనే కాదు. నిజ జీవితంలోనూ జరుగు తుంటుంది. కానీ రణవీర్-దీపికల ప్రేమ కథ మాత్రం పెళ్లయ్యాక కూడా కొనసాగుతూనే ఉంది. దీపికపై తనకు గల ప్రేమను రణవీర్ ఎప్పటికప్పుడు వ్యక్తం చేస్తూనే ఉన్నాడు. తాజాగా తన భార్య దీపికకు అతను ఏకంగా ఓ ప్రేమలేఖనే రాశాడు. దీపికలాంటి ఓ స్త్రీమూర్తిని తన జీవితంలో ఇప్పటివరకు చూడలేదని, ఆమె తన భార్య కావడం తన అదృష్టమని ఆ లేఖలో అతను పేర్కొన్నాడు. దయ, దాతృత్వం, తెలివి, తెగువ, సౌందర్యం, సౌజన్యం వంటి అద్భుత గుణాల మేలు కలయిక దీపిక అంటూ ఆమెను ఆకాశానికెత్తేశాడు. చూస్తుంటే పెళ్లాంను బుట్టలో వేసుకోవడంలో రణవీర్ సిద్ధహస్తుడైపోయేలా ఉన్నాడు!!

పరమపదించిన పాటలమ్మ



ప్రముఖ గాయకుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, ప్రముఖ గాయని ఎస్.పి.శైలజలకు జన్మనిచ్చిన శకుంతలమ్మ కన్ను మూశారు. ఆమె వయసు 89 సంవత్సరాలు. గత కొద్ది రోజులుగా వయసుపరమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న శకుంతలమ్మ నిన్న ఉదయం 7 గంటలకు నెల్లూరులో తుదిశ్వాస విడిచారు. లండన్ పర్యటనలో ఉన్న ఎస్పబీ హుటాహుటిన ఇండియా పయనమయ్యారు. తల్లి మరణించే సమయానికి ఆమె కుమార్తె ఎస్.పి.శైలజ ఆమె వద్దే ఉన్నారు. అంతకు రెండు రోజుల ముందే ఆమె తల్లిని చూడడానికి నెల్లూరు వెళ్లారు!!

నారీ నారీ నడుమ సన్నాఫ్ సత్యారెడ్డి



నటుడు, నిర్మాత, దర్శకుడు పి.సత్యా రెడ్డి తనయుడు మనీష్ బాబుని హీరోగా పరిచయం చేస్తూ .. రాజా వన్నెం రెడ్డి దర్శకత్వంలో జనం ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై నిర్మిస్తోన్న చిత్రం ప్రశ్నిస్తా. ఈ చిత్రం లోగో లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ లాబ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాతలు బెల్లంకొండ సురేష్, సి.కళ్యాణ్, టి.ప్రసన్నకుమార్, దాసరి కిరణ్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, అభిషేక్ అగర్వాల్, హీరో మనీష్ బాబు, హీరోయిన్స్ అక్షిత, హసీనా మస్తాన్ మీర్జా, దర్శకుడు రాజా వన్నెం రెడ్డి, మాటల రచయిత రాజేంద్ర కుమార్, సంగీత దర్శకుడు వెంగి, సతీష్ రెడ్డి, శేషూ బాబు, శివ కుమార్ పాల్గొన్నారు.

నిర్మాత పి.సత్యారెడ్డి మాట్లాడుతూ... రాజా వన్నెంరెడ్డి మా అబ్బాయిని హీరోగా చేస్తానని క్షేమంగావెళ్లి లాభంగారండి టైమ్‌లో మాట ఇచ్చారు. ఇప్పుడు మంచి కథతో అద్భుతమైన సినిమా చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయం, అక్రమాలు, ప్రభుత్వ పాలసీలు మీద ఒక స్టూడెంట్ లీడర్ ఏ విధంగా పోరాడాడు? ఎలా ప్రశ్నించాడు అనేది కథ.. అన్నారు.

దర్శకుడు రాజా వన్నెంరెడ్డి మాట్లాడుతూ... ఈ చిత్రంలో పెద్ద పెద్ద డైలాగ్స్ మనీష్ చెప్పాడు. ఒక కసితో ఎక్స్‌ట్రార్డినరీగా నటించాడు మనీష్. అసలు ఎక్స్‌పెక్ట్ చేయలేదు. ప్రెజెంట్ ట్రెండ్‌కి తగ్గట్లుగా ఈ సినిమా ఉంటుంది. సత్యారెడ్డి క్వాలిటీకి వెనకాడకుండా ఈ సినిమాని నిర్మించారు. డెఫినెట్‌గా మనీష్ మంచి హీరో అవుతాడు.. అన్నారు.

హీరో మనీష్ బాబు మాట్లాడుతూ.. సినిమాపై రోజు రోజుకి అంచనాలు పెరుగుతున్నాయి. అంచనాలకు తగ్గట్లుగానే సినిమా ఉంటుంది. నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన పెద్దలందరికీ నా థాంక్స్.. అన్నారు. అక్షిత, హసీనా మస్తాన్ మీర్జా అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు!!

సార్‌జీ ! నిప్పుతో చెలగాటం ఎందుకు?: శత్రుఘ్న సిన్హా



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి గతంలోనూ వత్తాసు పలికిన భారతీయ జనతా పార్టీ అసంతృప్త నేత శత్రుఘ్న సిన్హా మరోసారి ఆమెకు బాసటగా నిలిచారు. మమతా బెనర్జీ, కేంద్రం మధ్య చోటు చేసుకున్న తాజా పరిణామలపై శత్రుఘ్న సిన్హా పరోక్షంగా మోడీని ఉద్దేశిస్తూ ట్వీట్ చేశారు. 'సార్‌జీ ! ఏమి జరుగుతోంది? ఇప్పటికి ప్రభుత్వ సంస్థలు అప్రతిష్ఠపాలవుతూ, గౌరవం కోల్పోతున్నాయి. ఈ తరుణంలో నిప్పుతో చెలగాటం ఎందుకు? అది కూడా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో... కాలపరీక్షకు నిలిచిన మాస్ లీడర్, బెంగాల్ టైగ్రస్‌తో ఆటలు ఎందుకు?' అని ఆ ట్వీట్‌లో శత్రుఘ్న సిన్హా పేర్కొన్నారు. 'ఎల్లప్పుడూ ఆమె హవాయి చెప్పులు, కాటన్ చీరలు ధరిస్తారని గుర్తింపు పొందారు. మనం దాదాపు మన విశ్వసనీయత కోల్పోయాం. మనం ఏమి చెప్పినా జనం నమ్మే పరిస్థితిలో లేరు' అని నటుడు, రాజకీయ నేత శత్రుఘ్న సిన్హా వ్యాఖ్యానించారు. కాగా, సొంత పార్టీ నేతలను విమర్శించడంలోనే కాకుండా, ఇంధనం ధరల పెరుగుదల, పెద్ద నోట్ల చలామణీ రద్దు, రాఫెల్ డీల్, విజయ్ మాల్యా కేసు తదితర అంశాల్లో మోడీపై గతంలో శత్రుఘ్న సిన్హా విమర్శలు గుప్పించిన సందర్భాలు ఉన్నాయి. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ 'పరిపక్వత కలిగిన నేత' అని ప్రశంసించడంతో పాటు రాహుల్ గాంధీపై కూడా పలు మార్లు ఆయన ప్రశంసలు కురిపించారు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన టీఎంసీ మహా కూటమి సభలోనూ ఆయన పాల్గొన్నారు.

మమతా బెనర్జీకి సంబంధం ఏమిటి?



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో రాజకీయ, రాజ్యాంగ సంక్షోభ పరిస్థితులు ఏర్పడ్డాయి. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా కేంద్ర నేర పరిశోధన సంస్థ (సీబీఐ) అధికారులు రాష్ట్ర పోలీసు కమిషనర్ రాజీవ్ కుమార్ నివాసంపై దాడి చేసి ఆయనను అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం, పోలీసులు ఎదురు తిరిగి వారిని అదుపులోకి తీసుకోవడం, పర్యవసానంగా కేంద్రం పరిధిలోని సీఆర్‌పీఎఫ్ రంగ ప్రవేశం చేయడం రాజ్యాంగ సంక్షోభ పరిస్థితులను సూచిస్తుండగా, ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అమిత్ షా ప్రమేయంతోనే సీబీఐ అధికారులు నగర పోలీసు కమిషనర్ నివాసంపై దాడికి దిగారని ఆరోపిస్తూ బెంగాల్ దీదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధర్నాకు దిగడం, ఒక్క సీపీఎం పార్టీ మినహా అన్ని బీజేపీ ప్రతిపక్షాలు మద్దతు ఇవ్వడం రాజకీయ సంక్షోభ పరిస్థితులను తలపిస్తున్నాయి. ఏ కేసు విషయంలోనైనా ఓ రాష్ట్రంలోకి సీబీఐ నేరుగా ప్రవేశించి దర్యాప్తు జరపడానికి, దాడులు నిర్వహించేందుకు వీలు లేదు. ఆలాంటి సందర్భాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ముందస్తు అనుమతి తప్పనిసరి. కోర్టు అనుమతి లేదా ఆదేశాలతో దాడులు చేయవచ్చు. ప్రతి కేసు విషయంలో సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రాల ముందస్తు అనుమతి తలనొప్పి వ్యవహారం కనుక ఏడాదికోసారే సీబీఐ అన్ని కేసులకు సంబంధించి రాష్ట్రాల నుంచి ఒకేసారి అనుమతి తీసుకుంటుంది. అలా అనుమతి ఇవ్వడం కూడా రాష్ట్రాలకు పరిపాటే. అయితే గత నవంబర్ నెలలోనే అలా అనుమతి ఇచ్చేందుకు మమతా బెనర్జీ తిరస్కరించారు. ఈ నేపథ్యంలో ముందస్తు అనుమతి లేకుండా కోల్‌కతా పోలీసు కమిషనర్ నివాసంపై దాడులు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమే. ఈ దాడుల వెనక తమ ప్రమేయం లేదని, కోర్టు ఆదేశాల మేరకే సీబీఐ దాడులు నిర్వహించిందనీ మోడీ ప్రభుత్వం వాదిస్తోంది.

ఇంతకు స్కామ్‌ల స్కీమ్‌లు ఏమిటి? : శారదా చిట్ ఫండ్, రోజ్ వాలీ పోంజి స్కీముల కుంభకోణాల్లో మమతా బెనర్జీ, ఆమె అస్మదీయులకు సంబంధం ఉందన్నది ఆరోపణ. ఈ ఆరోపణలకు సంబంధించిన సాక్ష్యాధారాలను కనుమరుగు చేస్తున్నారన్న ఆరోపణలపై పోలీసు కమిషనర్‌పై సీబీఐ దాడులు జరిపింది. మమతా బెనర్జీపై ఆరోపణలు రావడానికి శారదా స్కీమ్‌కు చెందిన రెండు కార్యాలయాలను ఆమె స్వయంగా ప్రారంభించడం, ఆమె పార్టీకి చెందిన ఎంపీ ఒకరు శారదా చిట్ ఫండ్ కంపెనీ మీడియా డివిజన్‌కు అధిపతిగా ఉండడం కారణం. మమతా బెనర్జీ కార్యాలయాలను ప్రారంభించడం వల్లే శారదా చిట్ ఫండ్ కంపెనీని ప్రజలు ఎక్కువగా నమ్మారు. మీరు చెల్లించే ప్రతి వందరూపాయలకు యాభై శాతం అంటే, నూటికి 150 రూపాయలను ఏడాదికి చెల్లిస్తాం అంటూ శారదా కంపెనీ ప్రజల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసింది. ఏడాది తిరగ్గానే ముందుగా పెట్టుబడులు పెట్టిన వారికి, ఆ తరువాత పెట్టుబడులు పెట్టిన వారి డబ్బును చెల్లిస్తూ వచ్చింది. ఆ తరువాత పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోవడంతో ముందుగా పెట్టుబడి పెట్టిన వారికి డబ్బులు ఇవ్వలేక పోయింది. వెంటనే ఈ కంపెనీ కార్యకలాపాలను నిలిపేయాల్సిందిగా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా 2013లో ఆదేశాలు జారీ చేసింది. నాడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసు విచారణ ఇంకా కొనసాగుతూనే ఉంది. చిట్ ఫండ్ లాగే ప్రజల నుంచి పెట్టుబడులు వసూలు చేసిన రోజ్ వాలీ బెంగాలీ సినిమాల్లో భారీగా పెట్టుబడులు పెట్టింది. ఐపీఎల్ లీగ్ క్రికెట్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు స్పాన్సర్ చేసి నిండా మునిగింది. 2015లో చేతులు ఎత్తేసింది. శారదా చిట్ ఫండ్ నుంచి రుణాలు తీసుకున్న 'ఈ సమయ్' వార్తా పత్రిక ఎడిటర్ సుమన్ ఛటోపాధ్యాయ్‌ని గత డిసెంబర్ నెలలో సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక రోజ్ వాలీ స్కామ్‌కు సంబంధించి, ఆ కంపెనీ నుంచి రుణం తీసుకున్న బెంగాలీ సినిమా నిర్మాత శ్రీకాంత్ మెహతాను జనవరి 24న సీబీఐ అరెస్ట్ చేసింది. ఈ అరెస్ట్‌ల నేపథ్యంలో కోల్‌కతా పోలీసు కమిషనర్‌ను అరెస్ట్ చేయడానికి సీబీఐ అధికారులు వస్తున్నారని, అయితే, ఆయన పరారీలో ఉన్నారని 'ఇండియా టుడే' శనివారం ఓ వార్తా కథనాన్ని ప్రచురించింది. ఆ మరునాడు ఆదివారం నాడే సీబీఐ అధికారులు కమిషనర్ నివాసంపై దాడి చేశారు. అయితే, ఆయన ఎక్కడికి పారిపోకుండా తన నివాసంలోనే ఉన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో మాయావతి, అఖిలేష్ యాదవ్‌లపై పాత కేసులను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని సీబీఐ, ఈడీ సంస్థలు తిరగతోడడం, ఇప్పుడు కోల్‌కతాలో సీబీఐ దాడులు నిర్వహించడం తీవ్ర సంక్షోభ పరిస్థితులకు దారి తీయవచ్చు.

'ప్రాణాలైనా అర్పిస్తా... రాజీ పడను'



కోల్‌కతా : సీబీఐ వివాదంతో పశ్చిమ బెంగాల్, కేంద్ర ప్రభుత్వం మధ్య సాగుతున్న కోల్డ్ వార్ తీవ్ర స్థాయికి చేరింది. తాను ప్రాణాలైనా అర్పిస్తాను కానీ పరిస్థితులతో రాజీ పడబోనని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. తమ పార్టీనేతలను కేంద్రం ఇబ్బంది పెట్టినా తాను వీధుల్లోకి రాలేదని కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై ధ్వజమెత్తారు. కోల్‌కతా పోలీస్ కమిషనర్ పదవినీ అగౌరవపరిచేందుకు కేంద్రం ప్రయత్నించడంతో తాను ఆగ్రహానికి లోనయ్యానన్నారు. శారదా చిట్ ఫండ్ స్కామ్ కేసుల్లో కోల్‌కతా పోలీస్ చీఫ్‌ను ప్రశ్నించేందుకు సీబీఐ ప్రయత్నించడాన్ని మమతా బెనర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకే తాను ఆందోళన బాట పట్టానన్నారు. శారదా చిట్ ఫండ్ స్కామ్, రోజ్ వ్యాలీ స్కామ్ కేసులకు సంబంధించి కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ను ప్రశ్నించేందుకు ఆయన నివాసానికి చేరుకున్న సీబీఐ అధికారుల బృందాన్ని కోల్‌కతా పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే.

13 ఏళ్ల తరువాత మళ్లీ దీక్షకు దిగిన మమత

- అప్పట్లో 26 రోజుల ఆమరణ నిరాహార దీక్ష
- అప్పట్లో వామపక్ష ప్రభుత్వ విధానాలపై ధర్నా
- తాజాగా కేంద్రం తీరుపై మండిపడుతూ ధర్నా
- రాత్రి అంతా జాగారం... ఆహారం తీసుకునేందుకు నిరాకరణ

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ 13 ఏళ్ల తరువాత దీక్షకు దిగారు. కేంద్రం తీరును నిరసిస్తూ ఆదివారం రాత్రి సత్యాగ్రహ ధర్నా చేపట్టారు. శారదా చిట్ ఫండ్ కుంభకోణం కేసులో కోల్‌కతా కమిషనర్‌ను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు రావడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన మమత రాత్రికి రాత్రి దీక్షకు దిగారు. రాంతి అంతా మెలకువగానే ఉన్న దీదీ ఆహారాన్ని తీసుకోవడానికి నిరాకరించారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేంత వరకు తన దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతే కాదు, తాను దీక్షకు కూర్చున్న చోటే శాసనసభ కార్యకలాపాలు కూడా కొనసాగుతాయని పేర్కొన్నారు. మమతా బెనర్జీ 13 ఏళ్ల క్రితం అప్పటి వామపక్ష ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ధర్నాకు దిగారు. ఏకంగా 26 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆ తరువాత మళ్లీ ఇన్నాళ్లకు ఆమె దీక్షకు కూర్చున్నారు. మరో వైపు కేంద్రం చర్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు సిద్ధమయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవెగౌడ, ఎంకే స్టాలిన్, తేజస్వీ యాదవ్, ఒమర్ అబ్దుల్లా తదితరులు ఇప్పటికే మమతకు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ కూడా మమతతో ఫోన్‌లో మాట్లాడినట్టు తెలుస్తోంది.


అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై కేరళ ప్రభుత్వం యూ టర్న్



తిరువనంతపురం : శబరిమల ఆలయంలోకి 51 మంది మహిళలు ప్రవేశించారని సుప్రీం కోర్టుకు తెలిపిన కేరళ ప్రభుత్వం యూ టర్న్ తీసుకుంది. అయ్యప్పను అంత మంది దర్శించుకున్నట్టు తగిన ఆధారాలు లేవని, ఇద్దరు మహిళలు మాత్రం ఆలయంలోకి వెళ్లారని ప్రభుత్వం పేర్కొంది. ఆలయంలోకి అన్ని వయసుల మహిళలు వెళ్లవచ్చని గత ఏడాది సెప్టెంబర్ 28న సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్లను విచారించేందుకు సుప్రీం కోర్టు సిద్ధమవుతున్న తరుణంలో ప్రభుత్వం మాట మార్చడం గమనార్హం. అసెంబ్లీలో ప్రతిపక్షాలు లేవనెత్తిన ఓ ప్రశ్నకు సమాధానంగా దేవాదాయ శాఖ మంత్రి కడకంపల్లి సురేంద్రన్ మాట్లాడుతూ, ఆలయంలోకి ఇద్దరు మహిళలు మాత్రమే ప్రవేశించినట్టు ఆలయ అధికారులు నివేదిక ఇచ్చారని తెలియజేశారు. ఇద్దరు మహిళల్లో ఒకరు బిందు అమ్మిని కాగా, మరొకరు కనకదుర్గ అని తెలిపారు. జనవరి 2న వీరిద్దరూ పోలీసుల భద్రత మధ్య అయ్యప్ప ఆలయంలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీలంకకు చెందిన 48 ఏళ్ల మహిళ శశికళ కూడా ఆలయంలోకి ప్రవేశించినట్టు గత వారమే చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఆమె పేరును జాబితాలో చేర్చకపోవడం గమనార్హం. ఆలయంలోకి 51 మంది మహిళలు ప్రవేశించినట్టు జనవరి 18న రాష్ట్ర ప్రభుత్వం ఓ జాబితాను సుప్రీం కోర్టుకు అందించింది. ప్రభుత్వం అందించిన జాబితాలోని పేర్లపై గందరగోళం నెలకొంది. అందులో కొందరు పురుషుల పేర్లు కూడా ఉండడంతో పాటు కొందరు మహిళల వయసులు తప్పుగా ఉన్నాయి. దీంతో ప్రభుత్వం 34 మంది పేర్లను జాబితా నుంచి తొలగించింది. ప్రభుత్వం అందించిన జాబితాలోని మహిళల్లో ఏ ఒక్కరూ కేరళ వారు లేకపోవడం, 24 మందిని తమిళనాడుకు చెందిన వారుగా చూపించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. జాబితాలోని మొదటి పేరు అయిన పద్మావతి ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన వారు. ఆమె వయసు 55 కాగా, ప్రభుత్వం మాత్రం 48గా చూపించింది. సుప్రీం కోర్టుకు ప్రభుత్వం సమర్పించిన జాబితాపై విమర్శలు వెల్లువెత్తడంతో వెనక్కి తగ్గిన పినరయి విజయన్ ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చి ఇద్దరు మాత్రమే ఆలయంలోకి వెళ్లారని చెప్పడం గమనార్హం.

ప్రధాని మోడీది ఓవరాక్షన్ : మాజీ ప్రధాని దేవెగౌడ

- సీబీఐ తన అధికారాలను దుర్వినియోగం చేసింది
- ఎమర్జెన్సీ కంటే ఘోరమైన పరిస్థితులున్నాయి
- పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి దురదృష్టకరం



బెంగళూరు : పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు దురదృష్టకరమని, ప్రధాని నరేంద్ర మోడీ ఓవరాక్షన్ వల్లే ఇటువంటి దుస్థితి నెలకొందని మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా ఎమర్జెన్సీ నాటి కంటే ఘోరమైన పరిస్థితులు నెలకొంటున్నాయని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో పరిణామాలు, అక్కడి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దీక్ష నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారాలను దుర్వినియోగం చేస్తూ తీసుకుంటున్న ఇటువంటి చర్యలు భవిష్యత్తులో మోడీకి ఏ మాత్రం ఉపకరించవని మండిపడ్డారు.

'మోడీ కోసం పెళ్లి చేసుకున్నా... నరకం అనుభవించా'



అహ్మదాబాద్ : 'ప్రధాని నరేంద్ర మోడీ మీద ఉన్న అభిమానంతో జయ దవేను పెళ్లి చేసుకున్నాను. కానీ మానసికంగా, శారీరకంగా అతను నన్ను హింసిస్తున్నాడు' అని ఆవేదన వ్యక్తం చేశారు అల్పికా పాండే. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండేవారెవరైనా అల్పికను త్వరగానే గుర్తు పడతారు. ఎందుకంటే నరేంద్ర మోడీ మీద ఉన్న అభిమానంతో సోషల్ మీడియాలో పరిచయమైన ఓ వ్యక్తిని వివాహం చేసుకుంది అల్పిక. వివరాలు... గుజరాత్‌కు చెందిన జయ దవే అనే వ్యక్తి గత ఏడాది కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీని విమర్శిస్తూ ఓ ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్‌ను అల్పికా పాండే లైక్ చేసింది. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య ఫేస్‌బుక్ స్నేహం ప్రారంభమైంది. మోడీ అంటే ఇద్దరికి విపరీతమైన అభిమానం. ఆలోచనలు కలిశాయి కాబట్టి వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు ఈ జంట. ఈ క్రమంలో గత ఏడాది డిసెంబర్ 31న జయ దవే, 'మేమిద్దరం కలసి మాట్లాడుకున్నాం. మేము ఇద్దరం మోడీకి మద్దతు తెలుపుతున్నాం. మేమిద్దరం దేశం కోసం జీవించాలనుకుంటున్నాం. అందుకే కలసి జీవించాలని నిర్ణయించుకున్నాం' అని ట్వీట్ చేశాడు. అప్పట్లో ఈ ట్వీట్ తెగ వైరల్ అయింది కూడా. ఆ తరువాత గత జనవరిలో వీరిద్దరు వివాహం చేసుకున్నారని సమాచారం. కానీ పెళ్లైన నెల రోజులకే వీరిద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో తాను పడుతున్న బాధల గురించి ట్వీట్ చేశారు అల్పిక. 'నరేంద్ర మోడీ మీద ఉన్న అభిమానంతో ఫేస్‌బుక్‌లో పరిచయం అయిన జయ దవేను వివాహం చేసుకున్న అమ్మాయిని నేనే. అయితే, ఈ బంధం లోని మరో కోణం గురించి కూడా మీకు తెలియాలి. నా భర్త నన్ను శారీరకంగా, మానసికంగా చాలా హింసిస్తున్నాడు. ఈ బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను' అంటూ వాపోయింది అల్పిక. అంతే కాక 'జయ దవేకి నా మీద చాలా అనుమానం. ప్రతి క్షణం నేను ఏమి చేస్తున్నాననేది అతనికి తెలియాలి. నాకు తెలియకుండా నా ఫోన్‌ను చెక్ చేసేవాడు. నా వ్యక్తిగత అభిప్రాయాలకు విలువ ఇవ్వడు. నేను ఒంటరిగా బయటకు వెళ్లడానికి కూడా వీలు ల్లేదు. గౌరవం పేరుతో ఎవర్నో ఒకర్ని నాకు తోడుగా పంపిస్తాడు. నన్ను బాధ పెట్టే విషయంలో అతని కుటుంబ సభ్యులు కూడా అతనికే మద్దతు ఇస్తారు' అని ట్వీట్ చేసింది. ఈ టార్చర్ తట్టుకోలేక జయ దవే ఇంటి నుంచి బయటకు వచ్చేశానని, ప్రస్తుతం తల్లిదండ్రులతో కలసి ఉంటున్నానని చెప్పుకొచ్చింది అల్పిక. అంతే కాక పెళ్లి చేసుకోవాల్సిందిగా జయ దవేనే తనను బలవంతపెట్టాడని ఆరోపించింది.

మోడీ పంపిన పోలీసులు నా బెడ్రూమ్, వంట గదుల్లోకి కూడా వచ్చారు



- వారెంట్ లేకుండా పోలీస్ కమిషనర్ ఇంట్లోకి సీబీఐ ఎలా ప్రవేశిస్తుంది
- నా ఇంట్లో కూడా పోలీసులతో మోడీ సోదాలు చేయించారు
- భారత సమాఖ్య నిర్మాణాన్ని ధ్వంసం చేయాలనుకుంటున్నారు

న్యూఢిల్లీ: ఎలాంటి వారెంట్ లేకుండా ఒక పోలీస్ కమిషనర్ ఇంటిలోకి సీబీఐ ఎలా ప్రవేశిస్తుందని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రశ్నించారు. కోల్‌కతా పోలీస్ కమిషనర్ విషయంలో సీబీఐ వ్యవహరించిన తీరును ఆయన తప్పు పట్టారు. తన ఇంటిలో కూడా పోలీసులతో ప్రధాని నరేంద్ర మోడీ సోదాలు చేయించారని చెప్పారు. మోడీ పంపిన పోలీసులు ఏకంగా తన బెడ్ రూమ్, వంట గదుల్లోకి కూడా వచ్చారని తెలిపారు. భారత సమాఖ్య నిర్మాణాన్ని మోడీ ధ్వంసం చేయాలనుకుంటున్నారని కేజ్రీవాల్ మండిపడ్డారు. ప్రత్యర్థి పార్టీలపై సీబీఐ, ఐటీ, ఈడీ విభాగాలను ఉసిగొలుపుతూ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కేజ్రీవాల్ విమర్శించారు.

పద్మభూషణ్ వెనక్కి ఇచ్చేస్తానని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించిన అన్నా హజారే

- దేశాన్ని మోడీప్రభుత్వం దారుణంగా వంచించింది
- దేశ పరిస్థితి ఘోరంగా ఉన్నప్పుడు నాకు పద్మ భూషణ్ ఎందుకు?
- ఇచ్చిన హామీలను కొన్ని రోజుల వ్యవధిలో పరిష్కరించాలి



అహ్మద్‌నగర్ : ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం నెరవేర్చకుంటే తనకు ఇచ్చిన పద్మభూషణ్ పురస్కారాన్ని వెనక్కి ఇచ్చేస్తానని హెచ్చరించారు. గత బుధవారం నుంచి అన్నా హజారే నిరాహార దీక్షకు దిగారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామం రాలేగావ్ సిద్ధిలో నిరశన దీక్ష చేపట్టారు. లోక్ పాల్, లోకాయుక్తలను ఏర్పాటు చేయడంతో పాటు రైతుల సమస్యలను పరిష్కరించాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు. దేశానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కొన్ని రోజుల వ్యవధిలోనే నెరవేర్చాలని, లేకపోతే, తనకు ఇచ్చిన పద్మభూషణ్ పురస్కారాన్ని రాష్ట్రపతికి తిరిగి అందజేస్తానని చెప్పారు. దేశ ఉన్నతి కోసం, సామాజిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినందువల్లే తనకు పద్మభూషణ్ దక్కిందని ఆయన చెబుతూ, దేశ పరిస్థితి ఇంత ఘోరంగా మారిపోయినప్పుడు ఆ పురస్కారాన్ని తన వద్ద ఎందుకు ఉంచుకోవాలని ప్రశ్నించారు. దేశ ప్రజలను మోడీ ప్రభుత్వం దారుణంగా వంచించిందని మండిపడ్డారు. అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు జాతీయ స్థాయిలో లోక్ పాల్‌ను, రాష్ట్రాల స్థాయిల్లో లోకాయుక్తలను నియమించాలని 81 ఏళ్ల అన్నా హజారే డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. 1992లో ఆయనను భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. మరో వైపు, నిరాహార దీక్ష కారణంగా గత ఐదు రోజుల్లో 3.8 కిలోల బరువును అన్నా కోల్పోయారు. ఆయన బ్లడ్ ప్రెషర్, బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరిగాయని వైద్యులు తెలిపారు.

పిల్లలు అక్కడ స్నానం చేస్తే తల్లిదండ్రులపై కేసు



చెన్నై : స్థానిక మెరీనా బీచ్‌లో పిల్లలు స్నానం చేస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని నగర జాయింట్ కమిషనర్ బాలకృష్ణన్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో బీచ్‌లో స్నానం చేయడంపై ప్రభుత్వ నిషేధాజ్ఞలు విధించినా పర్యాటకులు స్నానాలు చేస్తుండడంతో పలువురు అలల ధాటికి గల్లంతవుతున్నారన్నారు. దీనిపై దృష్టి సారించిన పోలీస్ శాఖ పర్యాటకులు బీచ్‌లో స్నానాలు చేయాలని, లోతట్టు ప్రాంతాలకు వెళ్లరాదని హెచ్చరించడంతో పాటు వాహనాలు, గుర్రాలపై పోలీసులు గస్తీ చేపడుతున్నారు. ఇది ఇలా ఉండగా, రెండు రోజుల క్రితం మెరీనాలో స్నానానికి వెళ్లిన ముగ్గురు విద్యార్థులు నీట మునిగి మృతి చెందారు. దీంతో, ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ శాఖ 18 ఏళ్ల లోపు పిల్లలను బీచ్‌కు తీసుకువచ్చే తల్లిదండ్రులు వారిని పర్యవేక్షించాలని కోరారు. సముద్రంలో స్నానానికి పిల్లలను అనుమతించరాదని, అలాగే పిల్లలను ఒంటరిగా బీచ్‌కు పంపించరాదని కోరారు. కొందరు పిల్లలు పాఠశాలకు వెళుతున్నామని తల్లిదండ్రులకు చెప్పి బీచ్‌కు వెళుతున్నారని, పాఠశాలకు రాని విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలని అన్నారు. ఇకపై, బీచ్‌లో పిల్లలు స్నానం చేస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

రాజకీయాల నుంచి మోడీ తప్పుకున్న మరుక్షణం నేను కూడా తప్పుకుంటా




పుణె : ప్రధాని నరేంద్ర మోడీ రాజకీయాల నుంచి తప్పుకున్న మరుక్షణం తాను కూడా తప్పుకుంటానని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పుణెలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ, దివంగత నేత అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పని చేసే అవకాశం లభించినందుకు సంతోషంగా, గర్వంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులో ప్రధాని కావాలన్న కోరికైతే తనకు లేదని తేల్చి చెప్పారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని, ప్రధానిగా మోడీ మరోమారు ప్రమాణ స్వీకారం చేస్తారని స్మృతి జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తాను ఎక్కడి నుంచి పోటీ చేయాలనే విషయాన్ని బీజేపీ అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. గత ఎన్నికల్లో అమేథీ ప్రజలు తనను గుర్తించలేకపోయారని, కానీ ఇప్పుడు తనను గుర్తు పడుతున్నారని పేర్కొన్నారు. మంత్రి సుష్మా స్వరాజ్, స్పీకర్ సుమిత్రా మహాజన్‌లే తనకు రాజకీయాల్లో స్ఫూర్తి అని స్మృతి తెలిపారు.

21న సునందా పుష్కర్ హత్య కేసు విచారణ




న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి శశి థరూర్ భార్య సునందా పుష్కర్ హత్య కేసును ఢిల్లీలోని సెషన్స్ కోర్టు ఈ నెల 21న విచారించనున్నది. సునందా పుష్కర్ హత్య కేసులో ఆమె భర్త శశి థరూర్ ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. సునందా పుష్కర్ కేసును అంతకు ముందు అదనపు చీఫ్ మెట్రపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు సెషన్స్ కోర్టుకు బదలాయించింది. కాగా,ఈ కేసులో విజిలెన్స్ నివేదికను పదిలపరచాలని ఢిల్లీ పోలీసులను సెషన్స్ కోర్టు ఆదేశించింది. కాగా, ఈ కేసులో న్యాయస్థానానికి సహకరించేందుకు అనుమతించాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి అప్పీల్‌ను కోర్టు తోసిపుచ్చింది. కాగా, సునంద పుష్కర్ కేసును దర్యాప్తు చేసిన సిట్ శశి థరూర్‌పై హత్యారోపణలు చేయలేదు. భార్య సునందా పుష్కర్‌ను శశి థరూర్ నిత్యం వేధింపులకు గురి చేయడం ఆమె మరణానికి దారి తీసిందని చార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొంది.

నితిన్ గడ్కరీ మరోసారి సంచలన వ్యాఖ్యలు



నాగపూర్ : ప్రజా జీవితంలో ఓటమిని, వైఫల్యాలను అంగీకరించాలంటూ రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన కొన్ని రోజులకే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, మరోమారు ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. నాగపూర్ లో ఏబీవీపీ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్కరీ మాట్లాడుతూ, చాలా మంది కార్యకర్తలు ముందుగా తమ ఇంటిని, ఇల్లాలిని, పిల్లలను చూసుకోలేనివారు దేశాన్ని ఏమి కాపాడతారని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ఆసక్తికర చర్చకు దారి తీశాయి. ఈ వ్యాఖ్యలు మోడీని ఉద్దేశించే గడ్కరీ చేశారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

కాలగర్భంలో టర్కీ పట్టణం



హసాన్‌కీఫ్ : టర్కీలోని ఓ పురాతన పట్టణం మరి కొన్ని రోజుల్లో అదృశ్యం కాబోతోంది. జల విద్యుత్ ప్రాజెక్టు కోసం జలాశయం నిర్మిస్తుండడంతో హసాన్‌కీఫ్ అనే పట్టణం 90 శాతం నీట మునిగి పోనున్నది. ఆగ్నేయ టర్కీ ప్రాంతంలో వ్యవసాయ విద్యుత్ సరఫరాకు ఈ ప్రాజెక్టు నిర్మాణం తప్పనిసరి అని ప్రభుత్వం చెబుతోంది. ఈ నిర్మాణం కారణంగా 600 ఏళ్ల నాటి అల్ రిజ్క్ మసీదు మినార్లు, 12 వేల ఏళ్ల నాటి నియోలిథిక్ గుహల వంటి సాంస్కృతిక, వారసత్వ కట్టడాలు కూడా కనుమరుగవుతాయి. దీంతో హసాన్‌కీఫ్‌ను పరిరక్షించాలంటూ కొందరు ఉద్యమాలు చేస్తున్నారు. వీరు చేస్తున్న ఉద్యమం కేవలం చరిత్రను కాపాడేందుకే కాదు, పర్యావరణ పరిరక్షణకు కూడా. ఎందుకంటే ఈ ప్రాజెక్టు వల్ల నీరు, జంతువులు, వృక్షాలు... ఇలా అన్నింటికీ సమస్యలు తప్పవని అంటున్నారు. ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం ఎక్కువగా ఉండడం వల్ల ఇక్కడ నివసించే జంతువులతో పాటు, వేలాది వృక్షాలు నీటిలో మునిగిపోనున్నాయి. ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం తగ్గించి ఈ పట్టణాన్ని రక్షించాలని కోరుతున్నారు.

పార్లమెంట్‌లో తృణమూల్ ఆందోళన : సభ వాయిదా

న్యూఢిల్లీ : తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల నిరసనలతో పార్లమెంట్ ఉభయ సభలు సోమవారం దద్దరిల్లాయి. బెంగాల్‌లో కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా టీఎంసీ ఎంపీలు పార్లమెంట్‌లో ఆందోళన చేపట్టారు. దీంతో సభా సమావేశాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరికావని కేంద్రానికి వ్యతిరేకంగా టీఎంసీ ఎంపీలు నినాదాలు చేశారు. తృణమూల్‌కు మద్దతుగా ప్రతిపక్షాలు కూడా ఆందోళన బాట పట్టాయి. దీంతో పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడ్డాయి. రాజ్యసభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. కాగా. బెంగాల్‌లో సీబీఐ వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం వార్ తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే.

సూర్య స్పోర్ట్స్

వెల్లింగ్టన్ : టీమిండియా, న్యూజిలాండ్ మధ్య ఆదివారం జరిగిన ఐదో వన్డే మ్యాచ్‌లో భారత జట్టు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అనంతరం రోహిత్ సేన ఆకాశమే హద్దుగా సంబరాలు చేసుకుంది. ఇంటర్వ్యూ పేరుతో చాహల్ అందరితో మాట్లాడించడం, మైదానంలో భారత్ ఆర్మీ పాటలు... ఇలా ఒక్కొక్కరూ ఒక్కోలా టీమిండియా విజయాన్ని ఆస్వాదించారు. ఇందులో భాగంగా శిఖర్ ధావన్ కూడా అందరి మధ్యలో నిలబడి భాంగ్రా డ్యాన్సు చేశాడు. మ్యాచ్ పూర్తయిన అనంతరం టీమిండియా ఆటగాళ్లందరూ వచ్చి భారత ఆర్మీతో మాటలు కలిపారు. ఈ క్రమంలో అక్కడకు వచ్చిన గబ్బర్ తన స్టైల్‌లో భాంగ్రా డ్యాన్సు వేశాడు. దీనిని భారత్ ఆర్మీ ట్విటర్‌లో షేర్ చేసింది. ఇప్పుడు ఈ వీడియో వైరల్ అవుతోంది. నాలుగు, ఐదో వన్డేల్లో

ధావన్ భాంగ్రా డ్యాన్సు చూశారా?

ధావన్ విఫలమయినప్పటికీ ఆతిథ్య జట్టుపై పర్యాటక జట్టు సీరీస్ గెలవడంలో ధావన్ కీలక పాత్ర పోషించాడు. ఈ సీరీస్‌లో అంబటి రాయుడు తరువాత ఎక్కువ స్కోర్ చేసింది గబ్బరే. ఐదు వన్డేల్లోనూ కలిపి 47 సగటుతో ధావన్ 188 పరుగులు చేశాడు. రాయుడు 63.33 సగటుతో 190 పరుగులు చేశాడు.



టాప్‌లోనే కోహ్లి, బూమ్రా



దుబాయి : ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు విరాట్ కోహ్లి, జస్ప్రిత్ బూమ్రా తమ టాప్ ర్యాంకులను నిలబెట్టుకున్నారు. తాజాగా ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో భాగంగా బ్యాటింగ్ విభాగంలో కోహ్లి 887 రేటింగ్ పాయింట్లతో అగ్ర స్థానాన్ని పదిలం చేసుకోగా, బౌలింగ్ విభాగంలో బూమ్రా 808 రేటింగ్ పాయింట్లతో టాప్‌ను నిలబెట్టుకున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సీరీస్‌లో మూడు వరుస హాఫ్ సెంచరీలతో అదరగొట్టిన ఎంఎస్ ధోని మూడు స్థానాలను మెరుగుపరచుకుని 17వ స్థానానికి చేరాడు. ఇక జట్టు ర్యాంకింగ్స్ విషయంలో టీమిండియా రెండో స్థానంలో నిలిచింది. కివీస్‌తో వన్డే సీరీస్ తరువాత 122 పాయింట్లతో టీమిండియా రెండవ స్థానంలో కొనసాగుతోంది. తొలి స్థానంలో ఇంగ్లండ్ (126 పాయింట్లు) ఉండగా, ఆ తరువాత స్థానంలో టీమిండియా ఉంది. భారత్‌తో సీరీస్‌లో ఘోర ఓటమి పాలైన న్యూజిలాండ్ నాలుగవ స్థానానికి పడిపోయింది.

మనమే వరల్డ్ కప్ ఫేవరైట్స్



న్యూఢిల్లీ : ఈ ఏడాది మేలో ఇంగ్లండ్ వేదికగా ఆరంభం కానున్న వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో టీమిండియానే ఫేవరైట్ అనడంలో తనకు ఎలాంటి సందేహమూ లేదని క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ అన్నాడు. ఆ మెగా టోర్నీలో కఠినమైన ప్రత్యర్థి ఎవరైనా ఉన్నారంటే అది భారత క్రికెట్ జట్టేనని పేర్కొన్నాడు. ఈ క్రమంలోనే న్యూజిలాండ్‌పై వారి దేశంలో ద్వైపాక్షిక వన్డే సీరీస్ గెలిచిన భారత జట్టుపై ప్రశంలస వర్షం కురిపించాడు. పస్త్రుతం ఏ దేశంలోనైనా, ఏ పిచ్‌పై అయినా టీమిండియా సత్తా చాటుతుందన్నాడు. 'టీమిండియా వరుస విజయాల రికార్డు పరిగణనలోకి తీసుకుని నేను చెప్పడం లేదు. ప్రస్తుతం టీమిండియా జట్టు కూర్పు అద్భుతంగా ఉంది. ఈ కూర్పు ఈ జట్టు ప్రపంచంలోని ఏ దేశంలోనైనా ఎక్కడైనా పోటీ పడగలదు. ప్రస్తుతం టీమిండియా ప్రదర్శనలు చూస్తుంటే ఇంగ్లండ్‌లో జరగనున్న ప్రపంచ కప్ టోర్నీలో టీమిండియానే హాట్ ఫేవరైట్ అని చెబుతున్నా' అని సచిన్ అన్నాడు.

కివీస్‌కు ఎదురుదెబ్బ



వెల్లింగ్టన్ : ఇప్పటికే టీమిండియాతో వన్డే సీరీస్‌ను కోల్పోయిన న్యూజిలాండ్‌కు మరో ఎదురుదెబ్బ తగలింది. భారత్‌తో జరగబోయే మూడు మ్యాచ్‌ల టీ20 సీరీస్‌కు స్టార్ ఆటగాడు మార్టిన్ గప్టిల్ దూరమయ్యాడు. వెన్నునొప్పితో బాధ పడుతున్న గప్టిల్ టీ20 సీరీస్ మొత్తానికి దూరమవుతున్నాడని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. అతని స్థానంలో జేమ్స్ నీషమ్‌ను జట్టులోకి తీసుకున్నారు. తొలుత ప్రకటించిన టీ20 జాబితాలో నీషమ్ లేకపోయినప్పటికీ, గప్టిల్ గాయం కారణంగా అతన్ని ఉన్నపళంగా జట్టులోకి తీసుకున్నారు. భారత్‌తో చివరిదైన ఐదో వన్డే మ్యాచ్‌కు గప్టిల్ దూరమైన సంగతి తెలిసిందే. గప్టిల్ కోలుకోవడానికి మరి కొంత సమయం పట్టే అవకాశం ఉండడంతో టీ20 సీరీస్‌కు సైతం దూరం కావాల్సి వస్తుందని కివీస్ కోచ్ గ్యారీ స్టీడ్ తెలిపాడు. 'టీ20 సీరీస్‌కు గప్టిల్‌కు అందుబాటులో లేకపోవడం దురదృష్టకరం. ఈ మూడు మ్యాచ్‌ల సీరీస్ ఐదు రోజుల వ్యవధిలోనే ముగియనుంది. ఈ వ్యవధిలో గప్టిల్ కోలుకోవడం కష్టం. దాంతో అతనికి సీరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చాం. ఈ నెల 13 నుంచి బంగ్లాదేశ్‌తో ఆరంభమయ్యే వన్డే సీరీస్ నాటికి గప్టిల్ జట్టుతో కలిసే అవకాశం ఉంది' అని గ్యారీ స్టీడ్ పేర్కొన్నాడు. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య బుధవారం నుంచి టీ20 మ్యాచ్‌ల సీరీస్ ఆరంభం కానున్నది. తొలి టీ20 బుధవారం (6న) వెల్లింగ్టన్ వేదికగా జరుగుతుండగా, 8న ఆక్లాండ్ వేదికగా రెండో టీ20, 10న హామిల్టన్ వేదికగా మూడో టీ20 జరగనున్నాయి.

చాహల్‌ను చూసి పారిపోయిన ఎంఎస్ ధోనీ



వెల్లింగ్టన్ : భారత స్పిన్ సంచలనం యుజ వేంద్ర చాహల్.. చాహల్ టీవీ పేరుతో భారత ఆటగాళ్లను ఇంటర్వ్యూ చేస్తున్న విషయం తెలి సిందే. మ్యాచ్‌లో అద్భు తంగా రాణించిన ఆట గాళ్లతో చాహల్ ఈ ఇంటర్వ్యూలు నిర్వహి స్తున్నాడు. అయితే, వెస్ట్ ప్యాక్ స్టేడియం వేదికగా కివీస్‌తో జరిగిన ఐదో వన్డే మ్యాచ్‌లో విజయం తరువాత ఓ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ అనంతరం చాహల్ టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో ఇంటర్వ్యూ చేసే ప్రయత్నం చేశాడు. కానీ ధోనీ మాత్రం చాహల్‌కు దొరకకుండా పారిపోయాడు. ధోనీని చాహల్ అందుకొనే ప్రయత్నం చేసినా అతనికి దొరకలేదు. ఇందుకు సంబంధించిన వీడియోను ధోనీ అభిమాని షేర్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 49.5 ఓవర్లలో 252 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అనంతరం 253 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 44.1 ఓవర్లలో 217 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఫలితంగా భారత్ ఈ మ్యాచ్‌లో 35 పరుగుల తేడాతో విజయం సాధించి సీరీస్‌ను 4-1 తేడాతో కైవసం చేసుకుంది.

ధోని వెనుక ఉండగా క్రీజ్ వీడడమా?

వెల్లింగ్టన్ : టీమిండియా వికెట్‌కీపర్ మహేంద్ర సింగ్ ధోని స్టంప్స్ వెనుక ఉంటే క్రీజ్ వీడవద్దని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బ్యాట్స్‌మెన్‌కు సలహా ఇస్తోంది. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో ధోని.. నీషమ్‌ను తెలివిగా రనౌట్ చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఐసీసీ బ్యాట్స్‌మెన్‌ను హెచ్చరించింది. కేదార్ జాదవ్ వేసిన 37వ ఓవర్‌లో బంతి నీషమ్ ప్యాడ్స్ తగలగా భారత ఆటగాళ్లంతా ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అందరూ అంపైర్ నిర్ణయం కోసం ఎదురు చూస్తూ బిజీగా ఉండగా బంతిని అందుకున్న ధోని అప్పీల్ చేస్తూనే నీషమ్‌ను రనౌట్ చేశాడు. ఆటగాళ్ల అప్పీల్‌తో క్రీజ్‌ను వదలి ధోనిని మరచిన జేమ్స్ నీషమ్ భారీ మూల్యం చెల్లించుకున్నాడు. ఆ సమయంలో నీషమ్ 45 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. కివీస్ విజయానికి 83 బంతుల్లో 77 పరుగులు అవసరం. దాటిగా ఆడుతూ క్రీజులో నిలదొక్కుకున్న నీషమ్ ధోని దెబ్బకు పెవిలియన్ చేరాడు. ఇది ఆతిథ్య జట్టు విజయవకాశాలను దెబ్బ తీసింది. ఇలా వికెట్ల వెనుక చాకచక్యంగా వ్యవహరించిన ధోనిపై ప్రస్తుతం సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు కురుస్తోంది. ధోని వెనుక ఉంటే బ్యాట్స్‌మెన్ క్రీజ్ వీడడమా? అని కామెంట్ చేస్తున్నారు. ఇప్పటికే ధోని తన కెరీర్‌లో ఇలాంటి కళ్లు చెదిరే కీపింగ్ స్టంట్స్‌తో మైమరపించిన సంగతి తెలిసిందే. తాజా ఐదు వన్డే మ్యాచ్‌ల సీరీస్‌లో కూడా తన కీపింగ్ పదునుతో కివీస్ బ్యాట్స్‌మెన్‌ను బోల్తా కొట్టించాడు. ఈ నేపథ్యంలో ఓ అభిమాని ధోని విషయంలో బ్యాట్స్‌మెన్‌కు సలహా ఇవ్వండని ఐసీసీని కోరాడు. దీనికి ఐసీసీ స్పందిస్తూ, స్టంప్స్ వెనుక ధోని ఉన్నాడంటే ఎప్పుడూ క్రీజ్‌ను వీడవద్దు అని సమాధానం ఇచ్చింది. ఇక నీషమ్ రనౌట్‌పై అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో కొందరు నీషమ్‌ను నిందిస్తూ కామెంట్స్ చేశారు. అభిమానులకు నీషమ్ వివరణ ఇచ్చుకున్నాడు. 'సలహాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. నేను బంతినే చూశాను. కెమెరాలు నా ఐబాల్‌ను కూడా క్యాచ్ చేశాయి'. అని చెప్పుకొచ్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో భారత్ 35 పరుగులతో తేడాతో గెలిచి సీరీస్‌ను 4-1తో సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.



రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ద్వి శతకాలు చేసిన క్రికెటర్

కొలంబో : శ్రీలంక క్రికెటర్ ఏంజెలో పెరీరా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒకే మ్యాచ్‌లో రెండు డబుల్ సెంచరీలు సాధించిన రెండో క్రికెటర్‌గా నిలిచాడు. శ్రీలంక దేశవాళీ క్రికెట్‌లో భాగంగా నాండేస్క్రిప్ట్స్‌కు సారథిగా వ్యవహరిస్తున్న పెరీరా అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులు చేసిన పెరీరా రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగుల వ్యక్తిగత స్కోరు సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 203 బంతులను ఎదుర్కొని 20 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో డబుల్ సెంచరీ సాధించాడు. ఇక్కడ అతని స్ట్రైక్‌రేట్ దాదావు వంద ఉండటం విశేషం. ఆపై రెండో ఇన్నింగ్స్‌లో 268 బంతుల్లో 20 ఫోర్లు, 3 సిక్సర్లతో 231 పరుగులు నమోదు చేశాడు. ఫలితంగా ఒకే మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ద్వి శతకాలు సాధించిన రెండో క్రికెటర్‌గా పెరీరా గుర్తింపు సాధించాడు. అంతకు ముందు 1938లో ఇంగ్లిష్ క్రికెటర్ ఆర్థర్ ఫాగ్ ఒకే మ్యాచ్‌లో రెండు ద్వి శతకాలు సాధించాడు. ఆ తరువాత ఇంత కాలానికి ఆ ఫీట్‌ను పెరీరా అందుకున్నాడు. 2013లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ ద్వారా వన్డేల్లో అరంగేట్రం చేసిన పెరీరా ఇప్పటి వరకు కేవలం నాలుగు వన్డేలు, రెండు టీ20లు ఆడాడు. అతను చివరగా ఆస్ట్రేలియాతో 2016లో జరిగిన సీరీస్‌లో లంక తరఫున కనిపించాడు. ఇక ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 97 మ్యాచ్‌లు ఆడిన పెరీరా 18 సెంచరీలు, 33 హాఫ్ సెంచరీలతో 6941 పరుగులు చేశాడు.



ఐసీసీకి కామన్‌సెన్స్ ఉందా?: వార్న్



నార్త్‌సౌండ్ : ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా వెస్టిండీస్ కెప్టెన్ జాసన్ హోల్డర్‌పై ఐసీసీ ఒక మ్యాచ్ నిషేధం విధించడాన్ని ఆసీస్ స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ తీవ్రంగా తప్పు పట్టాడు. అసలు హోల్డర్‌పై నిషేధం విధించే ముందు ఐసీసీ కనీసం కామన్‌సెన్స్ లేకుండా వ్యవహరించిందని మండిపడ్డాడు. ఈ విషయంలో ఐసీసీ నిర్ణయాన్ని సవాల్ చేయాల్సిందిగా హోల్డర్‌కు సూచించాడు. 'ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్ల మధ్య జరిగిన రెండో టెస్టు మూడు రోజులు మించి జరగలేదు. అటువంటప్పుడు స్లో ఓవర్‌రేట్ అంటూ హోల్డర్‌పై మ్యాచ్ నిషేధం విధించడం నిజంగానే చెత్త నిర్ణయం. ఇక్కడ ఐసీసీ కనీసం ఇంగితం కూడా లేకుండా వ్యవహరించింది. హోల్డర్ ! ఐసీసీ నిర్ణయంపై అప్పీల్‌కు వెళ్లు' అని వార్న్ పేర్కొన్నాడు. అదే సమయంలో ఇంగ్లండ్‌పై 10 వికెట్లతో రెండో టెస్టులో విజయం సాధించి సీరీస్‌ను ఇంకో మ్యాచ్ ఉండగానే కైవసం చేసుకున్న విండీస్‌ను వార్న్ అభినందించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో వెస్టిండీస్ ఎంత బలమైనదో మరోసారి నిరూపించిందన్న వార్న్ ఇదే విజయ పరంపరను భవిష్యత్తులో కూడా కొనసాగించాలన్నాడు.

ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్

కాన్‌బెర్రా : శ్రీలంకతో జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల సీరీస్‌ను ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేసింది. రెండో టెస్టులో ఆస్ట్రేలియా 366 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. ఫలితంగా సీరీస్‌ను 2-0తో వైట్‌వాష్ చేసింది. ఆసీస్ నిర్దేశించిన 516 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రీలంక 149 పరుగుల స్కోర్‌కే కుప్పకూలింది. 17/0 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక ఆసీస్ బౌలర్ మిచెల్ స్టార్క్ దెబ్బకు చేతులెత్తేసింది. స్టార్క్ ఐదు వికెట్లతో చెలరేగి లంకేయులు పతనాన్ని శాసించాడు. అతనికి జతగా ప్యాట్ కమిన్స్ మూడు వికెట్లతో మెరిశాడు. కుశాల్ మెండిస్ (42), లహిరు తిరుమన్నే (30) మాత్రమే మోస్తరుగా రాణించడంతో శ్రీలంకకు ఘోర ఓటమి తప్ప లేదు. తొలి ఇన్నింగ్స్‌లో సైతం స్టార్క్ ఐదు వికెట్లతో రాణించాడు. దాంతో ఈ మ్యాచ్‌లో మొత్తం 10 వికెట్లను స్టార్క్ ఖాతాలో వేసుకున్నాడు.

ఆసీస్ తొలి ఇన్నింగ్స్ 534/5 డిక్లేర్డ్, రెండో ఇన్నింగ్స్ 196/3 డిక్లేర్డ్

శ్రీలంక తొలి ఇన్నింగ్స్ 215 ఆలౌట్, రెండో ఇన్నింగ్స్ 149 ఆలౌట్



కోహ్లి నం. 1... టీమిండియా నం. 2

దుబాయి : ఐసీసీ ప్రకటించిన తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా రెండో స్థానం లో నిలిచింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనల్లో టీమిండియా వన్డే సీరీస్‌లను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో టీమిండియా 122 రేటింగ్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఈ జాబి తాలో ఇంగ్లాండ్ 126 రేటింగ్‌తో తొలి స్థానంలో ఉండగా దక్షిణాఫ్రికా మూడో స్థానంలో ఉంది. బ్యాట్స్‌మెన్ జాబితాలో టీమిండియా సారథి విరాట్ 887 రేటిం గ్‌తో తొలి స్థానంలో, తాత్కాలిక సారథి రోహిత్ శర్మ 854 రేటింగ్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నారు. వీరిద్దరి తరువాత న్యూజిలాండ్ ఆటగాడు రాస్ టేలర్ మూడో స్థానంలో ఉన్నాడు. పదో స్థానంలో శిఖర్ ధావన్ నిలిచాడు. ఎంఎస్ ధోనీ 17వ స్థానంలో, కేదార్ జాదవ్ ఎనిమిది స్థానాలు మెరుగు పరచుకుని 35వ స్థానంలో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో టీమిండియా బౌలర్ జస్ప్రీత్ బుమ్రా మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. నాలుగో స్థానంలో కుల్‌దీప్ ఉండగా, చాహల్ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. భువనేశ్వర్ కుమార్ 17వ స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్ సీరీస్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపి మ్యాన్ ఆఫ్ ది సీరీస్ దక్కించుకున్న మహమ్మద్ షమీ తన స్థానాలను మెరుగు పరచుకుని 30 స్థానంలో నిలిచాడు.



మ్యాజిక్ నంబర్‌పై వైసీపీ గురి?

• వచ్చే ఎన్నికల్లో అధికార పీఠమే లక్ష్యంగా పావులు • బీసీ ఓట్లపై ప్రధానంగా దృష్టి... • జనసేన వైపు మళ్లుతున్న కాపు ఓటు బ్యాంకు? • ఈ నేపథ్యంలోనే బీసీలపైనే వైసీపీ ప్రధాన దృష్టి • వచ్చే ఎన్నికల్లో ఏపీలో తప్పని చతుర్ముఖ పోటీ? • ఈ పరిస్థితుల్లో నంబర్ గేమ్‌కు సిద్ధమవుతున్న పార్టీలు • అ మ్యాజిక్ ఫిగర్‌పై వైసీపీ దృష్టి?

(ఏపీ-పొలిటికల్ బ్యూరో) అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో సమీకరణలు అనూహ్యంగా మారుతున్నాయి. ఒకప్పుడు టీడీపీ, వైసీపీ మధ్యే పోటీ అన్న పరిస్థితి నుంచి నేడు ఏపీలో చతుర్ముఖ పోటీ తప్పని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలకు నెంబర్ గేమ్ ప్రధానంగా మారుతోంది. వచ్చే సాధారణ ఎన్నికల్లో ఏపీలో టీడీపీ, వైసీపీ మధ్యే ప్రధాన పోటీ కొనసాగినా ఇతర పార్టీల ప్రభావం కూడా ఉండొచ్చన్నది రాజకీయవర్గాలు పేర్కొంటున్నాయి. బీజేపీ మినహా ఎన్నికల బరిలో దిగుతున్న వామపక్ష-జనసేన కూటమి, కాంగ్రెస్ పార్టీ కూడా కొంత ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదని విశ్లేషిస్తున్నాయి. ఈ విషయాన్ని ఆయా పార్టీలలోని సీనియర్ నేతలు సైతం ధృవీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో స్వతహాగా సంపూర్ణ మెజార్టీ వస్తుందన్న ధీమాతోనున్న వైసీపీ నాయకత్వం వాటి సాధన దిశగా పావులు కదుపుతోంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని చెబుతోంది. సీపీఎం, సీపీఐలతో జనసేన కూటమి ఏర్పాటు అవుతుందని పలుమార్లు వామపక్ష నేతలు స్పష్టంచేశారు. అంతేకాకుండా సీపీఐ, సీపీఎంలు జనసేన పార్టీతో కలసి తమ పార్టీ భవిష్యత్ ఉధ్యమ కార్యచరణను రూపొందిస్తున్నాయని, ఆ కార్యచరణ ప్రకారం తామంతా కలసి ప్రజా ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు పేర్కొన్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో తాము ఒక కూటమిగా ఏర్పడి పోటీచేస్తామని ఆయన మరోమారు స్పష్టంచేశారు. ఇదిలావుంటే తొలుత జనసేన పార్టీతో పొత్తుకు వైసీపీ కూడా ప్రయత్నాలు చేసినట్లు ప్రచారముంది. జనసేన పార్టీ డిప్యూటీ సీఎం పదవితో పాటు మెజార్టీ సీట్లు డిమాండ్ చేయగా వైసీపీ నుంచి ఉప ముఖ్యమంత్రి పదవి కోసం సముఖత వ్యక్తమైనా అధిక సీట్లు కేటాయింపుపైనే అభ్యంతరాలు వ్యక్తమయిందని కూడా ఇరు పార్టీలలోని కొందరు నేతలు అంతర్గతంగా అంగీకరిస్తున్న విషయం. ఈ కారణం చేతనే దగ్గరకావాల్సిన వైసీపీ, జనసేన పార్టీల మధ్య దూరం అమాంతంగా పెరిగిపోయిందని ఇరు పార్టీలలోని సీనియర్ నేతలు ధృవీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగానే బరిలోకి దిగుతున్నామని పలుమార్లు వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఇదిలావుంటే ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వని కారణంగా ఏపీలో బీజేపీకి ఒంటరి పయనం తప్పని పరిస్థితి అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

చతుర్ముఖ పోటీ...మ్యాజిక్ ఫిగర్ కీలకం...?

వచ్చే ఎన్నికల నాటికి ఏ పార్టీ ఎవరికి దగ్గరవుతుంది అన్నది నాటి పరిస్థితులను బట్టి ఉంటుందని చెప్పినా ప్రస్తుతం ఏపీలోని వివిధ పార్టీల మధ్య నెలకొన్న పరిస్థితులు మాత్రం చతుర్ముఖ పోటీకి ఆస్కారమిస్తున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రధాన పార్టీల ముఖ్య నేతలు సైతం అంగీకరిస్తున్నారు. అయితే ఏపీలో ఒంటరిగా పోటీచేసే బీజేపీ వచ్చే ఎన్నికల్లో ప్రభావం పెద్దగా చూపకపోయినా కాంగ్రెస్‌తోపాటు వామపక్ష, జనసేన కూటమి ప్రభావం కూడా ఉంటుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. కాపులు క్రమంగా జనసేన వైపు మళ్లడంతో ఇక ఎర్రజెండాలు తోడవడం వల్ల టీడీపీ, వైసీపీలకు వచ్చే సీట్లలో కొంత మేర ఈ కూటమి ప్రభావం చూపే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఏపీలో ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ సీట్ల సంఖ్య 175. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లు మెజార్టీ 294 ఉండటం వల్ల చిన్న, చితక పార్టీలు పోటీ చేసినా, స్వతంత్ర్య అభ్యర్థులు బరిలోకి దిగినా ప్రధాన పార్టీలు సంపూర్ణ మెజార్టీ సాధించి అధికారంలోకి వచ్చేవి. కానీ రాష్ట్రవిభజన నేపథ్యంలో రెండుగా ఏర్పడ్డ తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్లు సహజంగానే తగ్గాయి. అయితే అసెంబ్లీ సీట్ల పెంపు కోసం రెండు తెలుగు రాష్ట్రాలలోని సర్కార్లు కేంద్రంపై ఒత్తిడి చేసినా ఫలితం దక్కలేదు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఏపీలో 175 సీట్లు, తెలంగాణలో 119 సీట్లే ఉండటం వల్లే పరిమిత సంఖ్యలో ఉన్న స్థానాల్లో అనేక పార్టీలు పోటీచేయడం వల్ల సహజంగానే సంకీర్ణ ప్రభుత్వాలకు కొంతమేర ఆస్కారముంటుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఇదే ఆందోళన కూడా వైసీపీ నాయకత్వంలో ఉన్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో తానే ప్రధాన ప్రత్యర్థిగా మారి మెజార్టీ సీట్లను సాధించుకోవాలని వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి యంత్రాంగం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రధానంగా బీసీ ఓట్లతోపాటు కాపు ఓట్లు కారణమని, ఈ కారణం చేతనే కేవలం ఐదున్నర లక్షల ఓట్ల తేడాతో టీడీపీ గెలిచిందని వైసీపీ పేర్కొంటోంది. వచ్చే ఎన్నికల్లో బీసీ ఓట్లపై ప్రధానంగా దృష్టిసారించడం వల్ల అన్ని పార్టీల కంటే పైచెయ్యి సాధించి సంపూర్ణ మెజార్టీ సాధించాలని వై.ఎస్.జగన్ యంత్రాంగం వ్యూహరచన చేస్తోంది. అందుకే ప్రజా సంకల్పయాత్రలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బీసీలపైనా ఈ జాబితాలోకి వచ్చే వివిధ కుల వృత్తులకు వరాలు ప్రకటిస్తూ ముందుకెళ్లారు. రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీ ఓటర్లను ఆకర్షించడం ఇప్పటికే తోడుగా ఉన్న రెడ్డి, ఎస్సీ, మైనార్టీ ఓట్లను నిలుపుకోవడం వంటి వ్యూహాన్ని వైసీపీ రచిస్తోంది. అందుకు తగ్గట్లుగానే ముందుకెళ్లాలని ఆ పార్టీ భావిస్తోంది. ఇలా చేయడం ద్వార ఒకవేళ వచ్చే ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ జరిగినా ఇతర పార్టీల ప్రభావాన్ని తగ్గించి మెజార్టీ సీట్లు సాధించుకొని మ్యాజిక్ ఫిగర్ అవలీలగా సాధించుకోవాలని వైసీపీ సన్నాహాలు చేస్తోంది. ఏ పార్టీపై ఆధారపడకుండా వచ్చే ఎన్నికల్లో అధికారానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్‌ను సునాయాసంగా దాటే క్రమంలో అనుసరించాల్సిన వ్యూహాలపై వైసీపీలోని సీనియర్లతో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అంతర్గతంగా చర్చిస్తున్నట్లు సమాచారం.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·